ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

27-6-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 146 పేజీలు: 16 వెల: 6.50


**షాంఘై ఉమ్మడి తీర్మానంపై సంతకం చేయని రాజ్‌నాథ్**

**ఇరాన్ అణు కేంద్రాలు పూర్తిగా ధ్వంసమే: ట్రంప్**

5లో

### మాదక ద్రవ్యాలు విక్రయిస్తే ఆస్తులు జప్తు

### ప్రజా పోలీసింగ్‌తో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఎపి

### ప్రపంచ స్థాయి ప్రమాణాలతో డిఅడిక్షన్ సెంటర్లు

### అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవంలో సిఎం చంద్రబాబు



గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుంటూరులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# డ్రగ్స్, గంజాయిపై 'వార్'

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 26:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ నినదించింది. డ్రగ్స్, గంజాయిపై యుద్ధం ప్రకటిస్తున్నట్టు సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ యుద్ధానికి ఎవరైనా అడ్డువస్తే తొక్కుకుంటూ వెళ్తామని హెచ్చరించారు. గురువారం గుంటూరులో ఫీవర్ ఆస్పత్రి జంక్షన్ నుంచి మిర్చి దాబా వరకు గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి 'డ్రగ్స్ వద్దు బ్రో' బ్యానర్ పట్టుకుని సీఎం నడిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలంటూ ప్రతిజ్ఞ చేశారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిస చేసి... సమాజాన్ని పీడిస్తున్న మాఫియాను తరిమేద్దామని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే ఆస్తుల జప్తే. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడుతున్నాం. ప్రపంచంతో పోటీ పడాల్సి ఉంది. ఈ తరహా సమస్యలు పెరిగితే ఇబ్బందులు వస్తాయన్నారు. గంజాయి రవాణా, సాగు చేసే వారికి అల్టిమేటం జారీ చేస్తున్నా. సాగుచేసినా, బయట నుంచి తీసుకువచ్చి విక్రయించినా సహించేది లేదన్నారు. ఏజెన్సీ ఏరియాలో గంజాయి సాగుచేసే వారికి ప్రత్యామ్నాయాలు చూపామని, ఇంకా అదే పని చేస్తామంటే >>2

### సైబర్ నేరాలపై వేటుకు బలమైన

# చట్టాలవసరం

**దానిపై వచ్చే సమావేశాల్లో చర్చ: డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు**

**సచివాలయం, జూన్ 26,ప్రభాతవార్త :** బెట్టింగ్ యాప్స్,లోన్‌యాప్స్ వల్ల ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారని,అటువంటి సైబర్‌క్రైమ్స్ నుండి ఆమాయకులను కాపాడేందుకు బలమైన చట్టాలు,వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటిషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్,ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ సీ ్పకర్ కె.రఘురామకృష్ణం రాజు తెలిపారు.ఈ అంశంపై ప్రజలను,ప్రభుత్వాని ్న,ప్రభుత ్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసేందుకు వచ్చే శాసనసభ సమావేశాల్లో చర్చ జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.గురువారం రాష్ట్ర శాసనసభ భవనంలోని తమ ఛాంబర్‌లో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ పట్టణం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుతో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌కి సంబంధించి భీమవరం నుండి తమ పిటీషన్స్ కమిటీకి ఒక ముఖ్యమైన పిటిషన్ వచ్చిందన్నారు.ఆ పిటీషన్‌పైనేడు జరిగిన శాసనసభ పిటిషన్ల కమిటీ సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు.బెట్టింగ్ యాప్స్,లోన్ యాప్స్ ద్వారా జరిగే సైబర్‌క్రైమ్స్ రోజు రోజుకి పెరిగిపోతూ ప్రజల జీవితాలు తారు మారు అవుతున్నా టయని,ఒక్క తెలంగాణా రాష్ట్రంలోనే గత ఏడాది 950మోసపోయినట్లు అధికార నివేదిక తెలుపుతుందన్నారు.అయితే రాష్ట్రంలో ఎంతమంది మోసపోయారనే విషయం ఖచ్చితంగా తెలియదని, కాని కొన్ని వేల మందికి పైనే మోసపోయి ఉండవచ్చని, దేశ స్థాయిలో ఎంతమంది మోసపోయారనే విషయం ఊహించడమే కష్టమన్నారు.

ఇంత తీవ్రంగా జరిగే సైబర్ క్రైమ్స్ నియంత్రణకు ఉన్న చట్టాలు, వాటిలో తీసుకురావాల్సిన మార్పులు, పోలీసుశాఖ చేస్తున్న కృషి తదితర అంశాలపై కూలంకుషంగా చర్చించడం జరిగిందన్నారు. గతంలో గేమింగ్ చట్టం 2020 ప్రకారం స్కిల్ గేమ్‌ను బ్యాన్ చేయడం సరికాదని కొందరు హైకోర్టుకు వెళ్ళినప్పుడు, ఏది >>2


గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తున్న వైఎస్‌ఆర్‌సీ ప్రతినిధిబృందం

# జగన్‌పై తప్పుడు కేసులు పెడుతున్న ప్రభుత్వం

### రాజ్‌భవన్‌లో గవర్నర్‌నుకలిసి ఫిర్యాదు చేసిన వైఎస్సార్సీ బృందం

**జడ్‌ప్లస్ ఉన్నా కనీస భద్రత కల్పించడం లేదని ఆరోపణ**

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విజయవాడ రాజ్ భవన్‌లో వైయస్‌ఆర్‌సీ ప్రతినిధి బృందం గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను కలిసి విజ్ఞప్తి చేసింది. ఆయనకు పలు అంశాలపై వినతి పత్రం సమర్పించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాగిస్తున్న అరాచక పాలన, అప్రజాస్వామిక విధానాలు, కక్షసాధింపులో భాగంగా అక్రమ కేసుల బనాయింపు, ప్రతిపక్ష నేత వైయస్ జగన్‌కు భద్రత కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనంపై విజయవాడ రాజ్‌భవన్‌లో వైయస్‌ఆర్‌సీ ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ, మాజీమంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వరరావు, మేరుగు నాగార్జున, పేర్ని వెంకట్రామయ్య, ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యేలు తాటిపర్తి చంద్రశేఖర్, బూసినె విరూపాక్షి, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, కల్పలతారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, వైయస్‌ఆర్‌సీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్ తదితరులు గవర్నర్‌ను కలిసి, రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలపై, ప్రభుత్వం చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆయనకు వివరించారు. రాష్ట్రంలో >>2

### జగన్ క్వాష్ పిటిషన్‌పై విచారణ నేటికి

# వాయిదా

**సింగయ్య మృతికేసులో జగన్-ఎ2**

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** సింగయ్య మృతి కేసులో తమపై నమోదైన కేసును క్వాష్ చేయాలని జగన్ సహా పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్లపై నేడు న్యాయస్థానం విచారణ జరిపింది. డాక్యుమెంట్స్ సమర్పించేందుకు అడ్వకేట్ జనరల్ సమయం కోరారు. అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం పిటిషన్లపై తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. గుంటూరుజిల్లా రెంటపాళ్ల గ్రామ పర్యటన సందర్భంగా వాహనం ఢీకొని చీలి సింగయ్య మృతి చెందిన కేసులో మాజీ సిఎం రెండో నిందితుడిగా ఉన్నారు. దుర్గారావు అనే >>2

### సింగయ్య మృతి కేసు ప్రత్యక్ష సాక్షులను ప్రశ్నించిన పోలీసులు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ సిఎం జగన్ కారు కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన కేసులో పోలీసులు దర్యాప్తులో భాగంగా పోలీసులు పలువురిని విచారిస్తున్నారు. నెల 16న ఏటుకూరు బైపాస్ సమీపంలో ఘటన జరగ్గా ప్రత్యక్షంగా చూసిన వారిని ఇప్పటికే కొందరిని పిలిచి ప్రశ్నించారు. ఆ సమయంలో ఏం జరిగింది.జగన్ ప్రయాణిస్తున్న కారు కింద సింగయ్య ఎలా పడిపోయాడు, >>2

# 'స్పేస్'లో ఎపి అగ్రగామి

**రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంతో 'స్పేస్ పాలసీ'**

**ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి**

**తిరుపతి, లేపాక్షిలో స్పేస్ సిటీల ఏర్పాటు**

**'పాలసీ 4.0'పై సమీక్షించిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ.25 వేలకోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరు పతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి...2025-2035 కాలానికి సంబం ధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థా నంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

**భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే**

సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తు న్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో అనుక్షణం నూతన ఆవిష్కరణలు చోటు చేసుకుం టాయని వివరించారు స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేం దుకు ముందుకు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు >>2



## ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన శుక్లా, మరో ముగ్గురు

**విజయవంతంగా సాగిన డాకింగ్ ప్రక్రియ**

**పరిశోధనలకోసం 14 రోజులు అంతరిక్ష కేంద్రంలోనే**

**మానవసహిత అంతరిక్ష యాత్రలకు ఇది మరో ముందడుగు: శుక్లా**


2లో


గురువారం రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టును ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి షెకావత్. చిత్రంలో ఎంపీ పురందేశ్వరి, డి.సిఎం పవన్ తదితరులు

# పర్యాటకానికి పెద్దపీట

**రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టు, బొమ్మూరులో సైన్స్ కేంద్రం ప్రారంభించిన కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 26(ప్రభాతవార్త):** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంయుక్త అభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు సాధ్యం అని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. రాజమహేంద్రవరం పుష్కర ఘాట్ లో రూ.94.44 కోట్లతో నిర్మించనున్న అఖండ గోదావరి ప్రాజెక్టు, బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మించిన సైన్స్ కేంద్రాన్ని కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ గురువారం ప్రారంభించారు.దివాన్ చెరువు లో రూ. 30 కోట్లతో నిర్మించినున్న అటవీ అకాడమీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంఖుస్థాపన చేశారు. ముందుగా మంత్రులు గోదావరి ఫోటో ఎగ్జిబిషన్, అటవీ శాఖ ఫోటో ఎగ్జిబిషన్ను వీక్షి ంచారు. అనంతరం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తి చేసి ఎనిమిది వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి ఉంటుందన్నారు. 2035 నాటికి 35 లక్షల పర్యాటకులు రావడం లక్ష ్యం అన్నారు. స్వదేశీ దర్శన్, ప్రసాద్, శాస్కి, ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్‌మెంట్ (సిబిడిడి) తదితర స్కీమ్ వలన పర్యాటక రంగ అభివృద్ధికి కేంద్రం ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ప్రపంచ ఆర్థిక టూరిజం అండ్ ట్రావెల్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో 54వస్థానంలో ఉన్న ఇండియా 39వ స్థానానికి చేరుకుందన్నారు. మన దేశం టాప్ 10 దేశాల్లో >>2

27-6pg2exHMNWJQE.qxd:27-6pg2exHMNWJQE.qxd 1/1/02 7:04 AM Page 1





గురువారం సిఎం చంద్రబాబుతో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ భేటీ అయిన దృశ్యం, ఫోటోలో మంత్రి లోకేష్ ఉన్నారు.

# డబులింజన్ సర్కార్‌తో అద్భుత ఫలితాలు

## ప్రజాస్వామ్య వ్యవస్థను ఎమర్జెన్సీ నిర్వీర్యం చేసింది: కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎమర్జెన్సీ నిర్వీర్యం చేసిందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ చీకటి రోజులు గుర్తువస్తుంటేనే ఎంతటి నియంత్రత్వాన్ని దేశం చవిచేసిందో అర్థమవుతుందన్నారు. 1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. గజేంద్రసింగ్ షెకావత్ గురువారం ఎపిలో పర్యటించారు.రాజమండ్రిలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం విజయవాడ బిజెపి ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితులపై జరిగిన నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుందన్నారు. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపంలేకుండా ఉండటం చాలా దురదృష్ట కరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం అని షెకావత్ పేర్కొన్నారు. అనంతరం ఆయన ఉండవల్లి చేరుకున్నారు.మంత్రి నారా లోకేష్‌కు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన చంద్రబాబు నివాసంలో వెళ్లారు. షెకావత్, చంద్రబాబు ఒకరినొకరు ప్రేమ పూర్వకం ఆలింగనం చేస్తున్నారు.తరువాత సిఎం చంద్రబాబు,కేంద్రమంత్రి షెకావత్‌లతో పాటు మంత్రి నారా లోకేష్ బేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఎపికి చాలా ప్రాజెక్టులువస్తున్నాయి. వాటిలో ఒకటి రాజమండ్రిలో ఈరోజు ప్రారంభించాం. సిఎం చంద్రబాబు నాయుడుని కలిసి పలు ప్రాజెక్టులపైకూడా చర్చించనున్నాం.ఇరిగేషన్, టూరిజంఅభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రణాళిక బద్ధంగా ప్రాధా న్యత క్రమంలో పనులు పూర్తి చేస్తాం అనిఅన్నారు. మరోవైపు, పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఇప్పుడు పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించ వచ్చు అన్నారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని కేంద్రమంత్రి వెల్లడిం చారు. ఎపికి పర్యాటక రంగాభివృద్ధికి రూ.450కోట్లు కేటాయించామన్నారు.కేంద్రంలో ప్రధానిమోడీ, ఏపీ చంద్రబాబు దూరదృష్టితో అభివృద్ధి కోసం ఆలోచన చేస్తారన్నారు.డబుల్ ఇంజిన్‌ప్రభుత్వం మంచి ఫలితాలు సాధిస్తుందన్నారు.

# ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన శుక్లా, మరో ముగ్గురు

**న్యూఢిల్లీ,జూన్ 26:** భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ పైలట్, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్షయానం సరికొత్త రికార్డు సాధించాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా రికార్డుకెక్కారు. యాక్సియం4 మిషన్‌లో భాగంగా నింగిలోకి దూసుకెళ్లిన ఆయన ప్రస్తుతం భూకక్ష్యలో పరిభ్రమిస్తున్నారు. గురువారం సాయంత్రానికి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అంతరిక్షం నుంచి ఆయన లైవ్‌కాల్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం అద్భుతంగా ఉందని, భారరహిత స్థితిలో నడవడం వంటివి చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నానని ఆయన తెలిపారు. భారత కాలమానం ప్రకారం నిన్న మధ్యాహ్నం 12:01 గంటలకు అమెరికాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా మొత్తం నలుగురు వ్యోమగాముల బృందం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి బయలుదేరిన విషయం తెలిసిందే. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఐఎస్ఎస్‌తో అను సంధానం అయింది. ఈ బృందం అక్కడ 14 రోజుల పాటు ఉండి పలు కీలక పరిశోధనలు చేపడుతుంది. దాదాపు 41 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఒక భారతీయుడు అంతరిక్షంలోకి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. అంతరిక్షం నుంచి లైవ్‌కాల్‌లో శుభాంశు శుక్లా మాట్లాడుతూ అంతరిక్షం నుంచి అందరికీ నా నమస్కారాలు. తోటి వ్యోమగాములతో కలిసి ఇక్కడ ఉండటం ఎంతో ఆనందంగా ఉంది. ఇది ఒక గొప్ప ప్రయాణం. 30 రోజుల క్వారంటైన్ అనంతరం ఇప్పుడు ఐఎస్ఎస్‌కు చేరుకోబోతున్నాం. ఈ ప్రయాణంలో నాకు అన్ని విధాలా సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలని పేర్కొన్నారు. తమతో పాటు జాయ్ అనే ఒక బేబీ హంస బొమ్మను కూడా తీసుకెళ్తున్నామని, భారతీయ సంప్రదాయంలో హంస విజ్ఞానానికి ప్రతీక అని ఆయన వివరించారు. దాదాపు 15 నిమిషాల పాటు సాగిన ఈ లైవ్‌కాల్‌లో శుభాంశు తన అనుభూతులను వివరిస్తూ భారరహిత స్థితికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నాను. అంతరిక్షంలో ఎలానడవాలి? ఎలా ఆహారం తీసుకో వాలి? వంటి విషయాలను ఒక చిన్నపిల్లాడిలా నేర్చుకుంటున్నాను. ఇక్కడ గడిపే ప్రతీ క్షణాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నాను. నా భుజంపై మన మువ్వన్నెల పతాకం ఉంది. అది చూసినప్పుడల్లా ఈ ప్రయాణంలో నేను ఒంటరిని కానని, కోట్లాది మంది భారతీయులు నాకు తోడుగా ఉన్నారనే ధైర్యం కలుగుతుం దన్నారు. రోదసీయానంలో నాది ఒక చిన్నఅడుగే కావచ్చు, కానీ భారత మానవ సహిత అంతరిక్ష యాత్రలకు ఇది ఒక ఘనమైన ముందడుగు.

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వీలైనంత ఎక్కువ సమయం గడపాలని, నా అనుభవాలను మీ అందరితో పంచుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని శుభాంశు శుక్లా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శుభాంశుతో ఉన్న బృందం ఐఎస్ఎస్‌లో 14 రోజులపాటు గడిపి సుమారు 60కిపైగా ప్రయోగాలుచేస్తారు. హ్యూమన్ ఫిజియాలజీ, న్యూట్రిషన్, సీడ్ జెర్మినేషన్‌లలో మైక్రో గ్రావిటీ పరిశోధనలున్నాయి. అలాగే ప్రధానిమోడీతో సంభాషించడంసహా అంతరిక్షం నుంచే శుక్లా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యోమగాములు 14రోజులు స్థానికంగా లభించే ఆహారాన్నే స్వీకరిస్తారు.

# అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయం, హెచ్‌ఒడి టవర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారు

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో ఇంటిగ్రేటెడ్ రాష్ట్ర సచివాలయం, హెచ్‌వోడీ టవర్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు ఖరారు చేసింది. టెండర్లలో లి1 గా నిలిచిన సంస్థల బిడ్లను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన కేబినెట్‌లో బిడ్లను ఖరారు చేసి మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.ంటిగ్రేటెడ్ సచివాలయం నిర్మాణ పనులను ఎన్‌సీసీ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. హెచ్‌వోడీ, జీఏడీ టవర్ నిర్మాణ పనులను ఈ సంస్థ పూర్తి చేయనుంది. రూ.882.47 కోట్లతో సచివాలయంలోని జీఏడీ టవర్ నిర్మాణం జరగనుంది. సచివాలయంలోని 1, 2 హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ పనులను షాపూర్జీ పల్లోంజీ అండ్ కంపెనీ లిమిటెడ్ దక్కించుకుంది. 1487కోట్ల రూపాయలతో 1,2 హెచ్‌వోడీ టవర్లు నిర్మించనున్నారు. 3, 4 హెచ్‌వోడీ టవర్ల నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ సంస్థ దక్కించుకుంది. 1,303 కోట్లతో 3,4 హెచ్‌వోడీ టవర్ల నిర్మించను న్నారు. ఎల్1 బిడ్డర్లకు ప్రతిపాదిత పనులు అప్పగించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సీఆర్డీఏ కమిషనర్‌కు ఉత్తర్వులు జారీ చేసింది. ఇ3 రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసారు.వీటితో పాటు అమరావతిలో ని3 రోడ్డు (ఫేజ్ 3) విస్తరణకు సైతం నిధులు మంజూరు చేసింది. రూ.682.99 కోట్ల నిధులకు పరిపాలనా అనుమతిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. వంతెనలు, అండర్‌పాస్‌లు, 6లేన్లఎలివేటెడ్ కారిడార్ నిర్మాణా నికి, ఎన్‌హెచ్16కి ఈ3 రోడ్డు అనుసంధానించే పనులు పూర్తి చేయాలని ఆదేశించింది. తగినచర్యలు తీసుకోవాలని అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్, ఎండీకి ఆదేశిస్తూ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. అదే విధంగా ప్రభుత్వ సముదాయ ప్రాంతం లేఅవుట్‌లలో మౌలిక సదుపాయల కల్పనకు నిధులు కేటాయించారు. రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ కల్పనకు, యుటిలిటీ డక్ట్‌లు, పునర్వినియోగ నీటి లైన్, అవెన్యూ ప్లాంటేషన్ నిర్మాణం కోసం నిధులు విడుదలకు లైన్ క్లియర్ అయింది.

## జూలై 9న వైద్యారోగ్య శాఖ ఉద్యోగుల సమ్మె

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యారోగ్యశాఖలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ దేశవ్యాప్తంగా జులై 9న సార్వత్రిక సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూని యన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగన్మోహనరావు తాళ్లూరివెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శికి సమ్మె నోటీసు ఇచ్చినట్లు వెల్లడించారు. ఉద్యోగులకు నష్టం చేసే కార్మిక చట్టాలను రద్దుచేయాలని అందర్నీ రెగ్యులర్ చేయాలని,ఈలోగా ఎంటీఎస్ అమలుచేయాలనే డిమాండ్లతో దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

# బలమైన చట్టాలవసరం

>> స్కిల్ గేమ్,ఏది లక్ గేమ్ అనేదాన్ని నిర్ణయించేందుకు ఒక కమిటీని వేయమని కోర్టు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు.ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించడంతో ప్రభుత్వం ఒక కమిటి వేయగా, 2023 ఆగస్టులో ఆ కమిటీ నిర్ణయాన్ని వెలిబుచ్చడం జరిగిందన్నారు.గత ఏడాది ఆగస్టులో హైకోర్టులో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయగా నేటి వరకు ఆ కేసు విచారణకు రాలేదన్నారు.కేసు త్వరగా విచారణకు వచ్చే విధంగా అడ్వకేట్ జనరల్ ద్వారా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలు మోసపోకుండా, ఆత్మహత్యలు చేసుకోకుండా చూసేందుకై శాసనసభ ద్వారా సైబర్ చట్టాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.సైబర్ నేరాలకు ప్రజలు గురికాకుండా ఉండేందుకు సైబర్ నేరాలపై సినీ నటులు,ప్రముఖుల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన తెలిపారు.ఈ విషయాలపై మరింత లోతుగా చర్చ జరిపి తగు చర్యలు తీసుకునే విధంగా వచ్చేనెల 18వ తేదిన జరగనున్న పిటీషన్ల కమిటీ సమావేశానికి ఐటి,హోంశాఖ ఉన్నతాధికారులు కూడా హాజరు కావాలని కోరండం జరిగిందన్నారు.అంతకు ముందు శాసనసభ కమిటీ హాల్లో చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణ రాజు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ పిటీషన్ల కమిటీ సమావేశంలో శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్,సూర్యదేవర,కమిటీ సభ్యులు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,గంటా శ్రీనివాసరావు, పి.విష్ణు కుమార్ రాజు,పల్లా శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు కేసులు పెడుతున్న ప్రభుత్వం

>> ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజ్‌భవన్ బయట శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ...చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని చేస్తున్న అఘాయిత్యాలు, మాజీ సిఎం వైయస్ జగన్‌కు కల్పించాల్సిన భద్రతను విస్మరించడం, ఆయన పర్యటనల సంద ర్భంగా అక్రమ కేసులను బనాయిస్తున్న విధానాలపై గవర్నర్ దృష్టికి తీసుకువెళ్ళాం. ఇవి అప్రజాస్వామికం, గతంలో ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పడలేదు, కూటమి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్న వైనంపై గవర్నర్‌కు వివరించాం. ఇటీవల సత్తెనపల్లిలో జరిగిన వైయస్ జగన్ పర్యటన సందర్భంగా ఒక వాహనం ఢీ కొని సింగయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ దుర్ఘటనపై సాక్షాత్తు పల్నాడు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ ప్రమాదానికి వైయస్ జగన్‌కు చెందిన కాన్వాయి వాహనాలు కారణం కాదు, వేరే ప్రైవేటు వాహనం ఢీ కొట్టడంవల్లే ఈప్రమాదం జరిగిందని చాలా స్పష్టంగా ప్రకటిం చారు. ఈ ప్రమాదంలో సింగయ్య గాయపడటంతో పోలీసులే అతడిని ఆసుపత్రిలో చేర్పించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన జరిగిన మూడు రోజుల తరువాత హటాత్తుగా పోలీసుల తీరు మారింది. ఈ సంఘటన వైయస్ జగన్ ప్రయాణించిన కారు ఢీకొనడం వల్లే జరిగిందటూ, ఎప్పుడూ చరిత్రలో జరగని విధంగా కారులో ప్రయాణిస్తున్న వారిపైన కూడా కేసులు నమోదు చేశారు. ఆ కారునుకూడా సీజ్‌చేసి తీసుకువెళ్లారు. ఈ ప్రభుత్వంఎటువంటి అరాచకంకు పాల్పడుతుందో దీని ద్వారా రాష్ట్రప్రజలందరికీ అర్థమవుతోంది. ఏదో ఒక విధంగా వైయస్‌ఆర్‌సీ నేతలను భయపెట్టాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఉంది. అరచేతిని అడ్డం పెట్టి సూర్యుడిని అడ్డుకోవాలని చూడటం వారి అవివేకం. వైయస్ జగన్ దేశంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడు, ఆయన పర్యటనకు భద్రతకల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వా నికి లేదా? ఆయన ఎక్కడకు వెళ్లినా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారనే సమాచారం, ఇంటెలిజెన్స్ రిపోర్ట్‌లు ప్రభుత్వం వద్ద లేవా? ఎందుకు దానికి తగిన విధంగా ఏర్పాట్లు చేయడం లేదని ప్రశ్నిస్తున్నాం.వైయస్ జగన్ పర్యటన సందర్భంగా ఆయన కాన్వాయిచుట్టూ వందలమంది ప్రజలు ఉన్నారు. ఆయనకు పోలీస్‌భద్రత ఇచ్చామని చెబుతుంటే, అంత మంది ఆయన ప్రయా ణిస్తున్న కారుకు అత్యంత సమీపంలోకి ఎలా వస్తున్నారు? సింగయ్య నిజంగానే వైయస్ జగన్ వాహనం కింద పడితే ఆ కారుకు ముందు ఉండాల్సిన పోలీస్ ఎస్కార్ట్ వాహనాలు, దానిలోని పోలీసులు, రోప్ పార్టీ ఎందుకు చూడలేదు? ఈ ఘటనపై జిల్లా ఎస్పీ ఏసమాచారం ప్రకారం మొదట వివరాలను వెల్లడిం చారు? ఈ కుట్రనే గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని బొత్స అన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి త్వరలో మంత్రుల కమిటీ

## ఎపిఎన్జీఓ సంఘం నాయకులు

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రులతో కమిటీ ఏర్పాటు చేసే యోచనలో ప్రభుత్వం ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్లు ఎపి ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్ డివి రమణ తెలిపారు. సచివాలయంలో బుధవారం ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌ను ఎపిఎన్జీఓసంఘం ప్రతినిధుల బృందం కలిసింది. ప్రభుత్వ ఉద్యోగులకు వెంటనే పిఆర్సీ వేయాలి. జులై 2023 నుంచి పిఆర్సీ ఇవ్వాలి. ఉద్యోగుల ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి. గ్రామ వార్డు సచివాలయాల మిగులు ఉద్యోగులను వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలి. పదోన్నతులు కల్పించాలి అని సంఘ నేతలు కోరారు.

# పర్యాటకానికి పెద్దపీట

>> ఒకటిగా ఉండాలన్నది లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ లో స్వదేశీ దర్శన్ స్కీమ్ ద్వారా 2015-17లో కాకినాడ హోప్ ఐల్యాండ్,కోరింగ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, పులికాట్ సరస్సు, మైపాడు బీచ్, ఇసుకపల్లిలో సర్క్యూట్, బుద్ధిస్ట్ సర్క్యూట్‌లో భాగంగా శాలిహుండం, బావికొండ, అమరావతికి సహకారం అందించామని తెలిపారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రానికి సుమారు రూ.450 కోట్లతో ఏడు టూరిజం ప్రాజెక్టులు మంజూరయ్యా యన్నారు . విశాఖ స్టీల్ ప్లాంట్ స్టీల్ ప్రైవేటీకరణ జరగకుండా కాపాడడం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రానికి 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం, గోదావరి, కృష్ణా, వంశధార, నాగావళి, ఇంకా ఎన్నో చిన్న నదులు ఉన్నాయని తెలుపుతూ నదీ పరివాహక ప్రాంతాల్లో రివర్ ఫ్రంట్ ఏరియా ఉంటుందని, విదేశాల్లో ఈ ప్రాంతాన్ని టూరిజం స్పాట్ లుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఇన్ చార్జి మంత్రి , నీటి పారుదల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వైకాపా పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ వికసిత్ రాజమహేంద్రవరంలో భాగంగా అఖండ గోదావరి ప్రాజెక్టు అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసి రాజమహేంద్రవరం నగరం రానున్న పుష్కరాలకు అభివృద్ధి చేసి హోటల్స్, రెస్టారెంట్లు, రవాణా తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ స్వదేశీ దర్శన్ 2.0 ద్వారా అరకు, బొర్రా గుహలు, లంబసింగి, సూర్యలంక బీచ్ లను అభివృద్ధి గురించి వివరించారు. ప్రసాద్ స్కీమ్ ద్వారా ఆధ్యాత్మిక టూరిజం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నవరం దేవాలయంలో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, పనులు ప్రారంభమైనా యని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 27-06-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
విదియ ఉ.11.24
పునర్వసు ఉ.7.23
వర్జ్యం మ.3.06-సా.4.40
దు.ఉ.8.15-9.07, 2) మ.12.38-1.29
శుభసమయం : ఉ.5.30-6.00, 2) సా.6.30-7.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** గృహనిర్మాణ ఆలోచనలు నెమ్మదిగా కార్యరూపం దాలుస్తాయి. మిత్రుల కలయిక.

**వృషభం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో అప్రమత్తంగావుండటం అన్నివిధాలా మంచిది.

**మిథునం:** భూ వివాదాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో పరిచయాలు.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. సమస్యలు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** అన్ని వ్యవహారాలలో ఊహించని విధంగా విజయం సాధిస్తారు. ధన, వస్తులాభాలు.

**కన్య :** మానసిక ఉల్లాసంతో ముందుకుసాగి కొత్తపనులు సైతం ప్రారంభిస్తారు.

**తుల :** కుటుంబ సభ్యుల సలహాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు. ధనలాభం.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**ధనుస్సు:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరుగుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. చేపట్టిన పనులలో జాప్యం తప్పదు.

**కుంభం:** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత సంతోషం కలుగుతుంది. వాహన సౌఖ్యం.

**మీనం :** మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వస్తుకొనుగోలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గుంటూరులో గురువారం గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా జరిపిన ర్యాలీలో సిఎం చంద్రబాబు

# డ్రగ్స్, గంజాయిపై 'వార్'

>> చూస్తూ ఊరుకోమని తెలిపారు. టెక్నాలజీతో డ్రోన్లు వినియోగించి నేర నియంత్రణ చేస్తున్నామని, సిసిటివి కెమెరాలతో నేరాలు జరక్కుండా చూస్తున్నామని సిఎం తెలిపారు. కేసులు పెట్టడమే కాదు.. గంజాయి, డ్రగ్స్ విక్రయించిన వారి ఆస్తులు కూడా జప్తు చేస్తామని, జప్తు చేసిన ఆస్తుల నుంచి వచ్చిన ఆదాయంతో డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలకు.. అవగాహన కల్పించేందుకు వినియోగిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా మాదక ద్రవ్యాల నివారణపై సమీక్ష చేయలేదని, గంజాయి వ్యతిరేకంగా ఇలాంటి కార్యక్రమమూ చేపట్టలేదన్నారున డ్రగ్స్ గురించి పోరాడితే కేసులు పెట్టారని, టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయి, డ్రగ్స్ సమస్య 'కూటమి' ప్రభుత్వానికి వారసత్వంగా వచ్చిందన్నారు. కష్టనష్టాలను ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని బాగుచేసే బాధ్యతను తీసుకున్నామని, రాజకీయాల్లో ఉండే వ్యక్తులు ఆదర్శంగా ఉండాలని, కానీ గంజాయి బ్యాచ్, రౌడీ షీటర్లతో మాజీ సీఎం చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారన్నారు. వారిని ప్రోత్సహిస్తూ, పరామర్శిస్తున్నారని అన్నారు. రాజకీయ ముసుగు వేసుకుంటే దాన్ని తొలగించి కట్టడి చేస్తామని, గంజాయి విక్రయించేవారిని.. వారికి సహకరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.. గంజాయి నిర్మూలనకు ప్రతిపక్షాలూ ముందుకు రావాలని, ప్రజలకు మంచి చేసి ఓట్లు వేయించుకోవాలని, అంతే కానీ.. గంజాయి బ్యాచ్‌ను సపోర్టు చేస్తూ తప్పుడు కార్యక్రమాలు చేయొద్దు." అని ముఖ్యమంత్రి హితవు పలికారు.

2047కి తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా ఆకాంక్ష. అందుకే ఇప్పటి నుంచే గంజాయి వంటి సమస్యల్ని పరిష్కరించుకుని ముందడుగు వేయాలని సిఎం అన్నారు.మత్తు నుంచి యువతను బయటకు తెస్తామని, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల బారిన పడిన యువతను బయటకు తెచ్చేలా కార్యాచరణ చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలో ఉత్పత్తి అవుతున్న గంజాయిలో ఒడిశా, ఎపిలోనే 50 శాతం సాగు అవుతోందని, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల గంజాయికి కేంద్రంగా విశాఖ ఉండటం అత్యంత బాధాకరమని అన్నారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయంలో 2 శాతాన్ని మాదకద్రవ్యాల నియంత్రణకు ఖర్చు చేస్తున్నామని, మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారం పెద్ద ఎత్తున చేస్తున్నామని తెలిపారు. విశాఖ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతిలలో ఎన్డీపీఎస్ కేసుల కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెడుతున్నాం. అన్ని జిల్లాల్లోనూ నార్కోటిక్స్ కంట్రోల్ సెంటర్లు పెట్టామని, పాఠశాలల్లో ఈగల్ క్లబ్బులు ఏర్పాటు చేశామన్నారు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో మూడు ప్రాంతాల్లో డీఅడిక్షన్ సెంటర్లతో పాటు రాష్ట్రంలో 56 డీఅడిక్షన్ సెంటర్లు పెడుతున్నామని సిఎం వెల్లడించారు. గంజాయి నివారణకు ప్రజలు కూడా సహకరించాలని, సెలబ్రిటీలు కూడా వీటికి వ్యతిరేకంగా ప్రజాచైతన్యం కోసం ప్రచారం చేయాలన్నారు. డ్రగ్స్, గంజాయిపై ఫిర్యాదులకు వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లుమత్తుపదార్థాలను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు బాధ్యత తీసుకోవడమే కాదని.. దీనికి ప్రజా మద్దతు కూడా అవసరమని చంద్రబాబు అన్నారు. ప్రజా పోలీసింగ్ ద్వారానే డ్రగ్స్, గంజాయిని రాష్ట్రం నుంచి తరిమి కొట్టగలమని స్పష్టం చేశారు.

డ్రగ్స్ నియంత్రణకు ఏర్పాటు చేసిన ఈగిల్ టాస్క్ ఫోర్సు ఫిర్యాదుల కోసం వాట్సాప్, టోల్ ఫ్రీ నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని చెబుతూ, ఈ టోల్ ఫ్రీ, వాట్సప్ నెంబరును ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. టోల్ ఫ్రీ నెంబరు 1972, వాట్సప్ నెంబరు 8977781972లను సీఎం విడుదల చేశారు. ఈ నెంబరకు సమాచారం అందించి డ్రగ్స్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని సిఎం పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నివారణకు పని చేసిన వివిధ వ్యక్తులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులను సిఎం చంద్రబాబు సన్మానించారు.

# 'స్పేస్'లో ఎపి అగ్రగామి

>> సూచించారు. రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్లవరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడు లను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టు బడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశం పైనా సమీక్షలో చర్చించారు.

**టెక్నాలజీకి లేపాక్షి స్పేస్ సిటీ**

రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లుసేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కానున్నాయి.

**తయారీ రంగానికి తిరుపతి స్పేస్ సిటీ**

తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయిం చారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ,శాటిలైట్‌పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్‌కాంపొనెంట్ మాన్యు ఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్ ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్‌సిటీ నుంచి-శ్రీహరికోటకు రోడ్ కనెక్టవిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

**గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా**

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండియా స్పేస్ పాలసీ 2023... 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతిస్తోంది. ఇండియా స్పేస్ విజన్2047 కింద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్‌స్పేస్ స్టేషన్, నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్, శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణంవంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ను రూపొందిస్తోంది.

# విచారణ నేటికి వాయిదా

>> వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా 105, 49 సెక్షన్లను నమోదు చేశారన్నారు. తనపై నల్లపాడు పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని క్వాష్ పిటిషన్‌లో జగన్ కోరారు. జగన్ వ్యక్తిగత కార్యదర్శి కె. నాగేశ్వరరెడ్డి (ఏ3), వైఎస్సార్సీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి (ఏ4), మాజీ మంత్రులు పేర్ని నాని (ఏ5), విడదల రజిని (ఏ6) లు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గుంటూరు జిల్లా పర్యటన సందర్భంగా వాహనం ఢీకొని చీలి సింగయ్య అనే దళితుడు మృతిచెందిన కేసులో రెండో నిందితుడు, మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం హైకోర్టులో వ్యాజ్యం వేసారు. తనపై నల్లపాడు పోలీసులు నమోదుచేసిన కేసును కొట్టేయాలని కోరారు. తాను ప్రయాణిస్తున్న వాహనం బరువు ఇరువైపులా నిల్చున్న గార్డులతో కలిపి 4,000 కిలోల వరకు ఉంటుందన్నారు.

మృతుడు సింగయ్య గాయాలను చూస్తే అతడు ఆ వాహనం కిందపడి నలిగినట్లు లేదని, పోలీసుల వాదన నమ్మదగినదిగా లేదని ఆరోపించారు. తాను ప్రజలను కలవకుండా అడ్డుకోవాలనే రాష్ట్రప్రభుత్వం ఈ కేసులో ఇరికించిందని జగన్ పిటిషన్‌లో వెల్లడించారు. అమాయకుడినని, ప్రమాదానికి టాటా సఫారీ వాహనం కారణమని ప్రారంభంలో పోలీసులు తెలిపారని ఆ వాహన యజమానిని, డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వాంగ్మూలాలను నమోదు చేసి, పూచీకత్తు తీసుకున్నాక బెయిల్‌పై విడుదల చేశారని తెలిపారు. రాజకీయ ప్రతీకారంతో ఈ కేసులో తనను ఇరికించారని ఆరోపించారు. ఎఫ్‌ఐఆర్‌లోని వివరాలను నిజమనుకున్నా సెక్షన్ 105 నమోదు చెల్లదని వివరించారు. తాను అమాయకుడినని, తప్పుడు కేసులో ఇరికించారని పేర్కొన్నారు.

కాన్వాయ్‌లోని గుర్తుతెలియని వాహనం సింగయ్యను ఢీకొన్నట్లు గుంటూరు ఎస్పీ మొదట ప్రకటన విడుదల చేశారని తెలిపారు. తన పర్యటన వివరాలను పోలీసులకు అందజేసినా తగిన భద్రత కల్పించడంలో విఫలమయ్యారని జగన్ ఆరోపించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తీవ్ర సెక్షన్లను నమోదుచేశారని తెలిపారు. పోలీసులు తనను అరెస్టు చేసినా, తొందరపాటు చర్యలు తీసుకున్నా ప్రతిష్ఠకు పూడ్చుకోలేని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని పోలీసులను తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరారు. ఆ కేసు ఆధారంగా తదుపరి చర్యలన్నింటినీ నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులివ్వాలని జగన్ పిటిషన్‌లో కోరారు.

# ప్రశ్నించిన పోలీసులు

>> ఆయన్ను ఎవరు బయటకు తీశారు. తదితర వివరాలను సేకరించారు. ఆ సమయంలో ఫోన్లలో వీడియోలు తీసిన వారిని కూడ గుర్తించి సమాచారం సేకరిస్తున్నారు. ఘటన జరిగిన సమయం నుండి సింగయ్యను ఆస్పత్రికి తరలించేందుకు ఏం జరిగిందన్న అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.ఈ కేసులు అందుబాటులోకి మరికొన్ని సాక్ష్యాలను పోలీసులు తీసుకున్నట్లు సమాచారం.



# భక్తులను మోసగిస్తున్న గేమింగ్‌యాప్‌పై చర్యలు తీసుకోండి

### - టిటిడి ఛైర్మన్‌కు జనసేన వినతి

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల యాత్రకు సంబంధించి కొందరు మోసగాళ్ళు భక్తులను భక్తిముసుగులో గేమింగ్‌యాప్‌లతో మోసంచేస్తున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని జనసేన తిరుపతినేత కిరణ్‌రాయల్ కోరారు. ఈ మేరకు ఈ రోబ్లోక్స్ కంపెనీ యాప్‌ను ఎలా క్రియేట్‌చేశారు, భక్తులను ఎలా మోసం చేశారనే విషయాలను గురువారం మధ్యాహ్నం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి తెలియజేశారు. తిరుమలయాత్రపై గేమింగ్ యాప్‌ను సృష్టించిన ఆ కంపెనీ భక్తుల సెంటిమెంట్‌ను ఆసరాగా చేసుకుని సామాజిక మాధ్యమంలో కొత్తరకం మోసాలకు పాల్పడుతున్నారన్నారని ఫిర్యాదు చేశారు. తిరుమలపై గేమ్‌డిజైన్‌చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు కిరణ్‌రాయల్ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. తిరుపతి నుండి తిరుమల ప్రయాణం, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుండి శ్రీవారి ఆలయం, దైవదర్శనం చేసుకునే దృశ్యాలతో యాప్ రూపొందించిన కంపెనీ విషయాలను తెలిపారు. దైవభక్తిని అదనుగుగా తీసుకుని డాలర్స్ రూపంలో వసూలుచేశారని ఫిర్యాదు అందిందన్నారు. స్వలాభం కోసం తిరుమల ఫోటోలతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# 'యువగళానికి' కేంద్రమంత్రి షెకావత్ ప్రశంసలు

### అమరావతి ప్రాంతంలో ఘనస్వాగతం..



**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర సాంస్కృతిక మరియు పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు, అమరావతి రాజధాని ప్రాంతంలో బుధవారం ఘన స్వాగతం లభించింది. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమం అనంతరం.. రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు కేంద్ర మంత్రి షెకావత్ అమరావతి సందర్శనకు వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు రాష్ట్ర విద్యా,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాజ మహేంద్రవరంలో చేపట్టిన అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైనందుకు కేంద్రమంత్రికి లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్టు తొలివిడత నిర్మాణ పనుల్లో భాగంగా రూ. 94.44 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి, తన స్వహస్తాలతో ఆరంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంపూర్ణ ప్రగతి వికాసాలకు కేంద్ర సర్కారు అందిస్తున్న సహకారానికి కూటమి ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నారా లోకేష్, తన పాదయాత్ర "యువగళం" విశేషాలతో రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను కేంద్ర మంత్రికి బహూకరించారు. యువగళం పాద యాత్ర వివరాలను ఆసక్తి పరిశీలించిన కేంద్ర మంత్రి లోకేష్‌ను అభినందించారు. భవిష్యత్తు లో అత్యంత సమర్థ నాయకునిగా ఎదగాలని అభిలషించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల కేంద్రమంత్రి సంతృప్తి వ్యకం చేశారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఇదే విధంగా కొనసాగి మరింత బలపడటమే కాక, రాష్ట్రాభివృద్ధికి దోహద పడాలని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర మంత్రి అమరావతి పర్యటన పురస్కరించుకొని సీఎం చంద్రబాబు నివాస గృహంలో మర్యాదపూర్వక భేటీ జరిగింది.

# ఆప్కో ఉద్యోగులకు 2022 పిఆర్సీ అమలు

### - సంస్థ ఉన్నతికి విస్తృత కార్యాచరణ :ఆర్ పి సిసోడియా

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఆప్కో ఉద్యోగులకు సైతం 2022 పిఆర్ సిని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ లూమ్స్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం నిర్ణయించింది. బుధవారం విజయవాడ ఆప్కో కేంద్ర కార్యాలయంలో సంస్థ ఛైర్మన్, చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది. చేనేత కార్మికుల అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై లోతుగా చర్చించిన పాలకమండలి కీలక అంశాలను అమోదించింది. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో ఆప్కో ఉద్యోగులకు పిఆర్ సి అమలు చేయకుండా కాలయాపన చేయగా, ప్రస్తుత బోర్డు ఉద్యోగుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, ఇప్పటి నుండి పెరిగిన జీతాలు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ ఆప్కో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, సంస్థ ఉన్నతికి ఒక పక్క ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేస్తూ, మరోవైపు ఉద్యోగుల అంకాంక్షలకు అనుగుణంగా వ్యవహరించామన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆప్కో శాశ్వత ఉద్యోగులు లబ్ది పొందుతారన్నారు. మరోవైపు ఉద్యోగుల సంపాదిత సెలవులో ప్రతి సంవత్సరం 15 రోజులు సెలవును నగదుగా మార్చుకునేందుకు సైతం పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఆప్కో ఉన్నతికి సం బంధించి పలు నిర్ణ యాలను సైతం పాలక మండలి ఆమోదించిందని సంస్థ నిర్వహణా సంచాలకులు విశ్వ మనోహరన్ తెలిపారు. ఆప్కో పై ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ నిర్వహించిన అధ్యయనం నివేదికను పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించామన్నారు. సొసైటీ లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు.వి శ్వవ్యాప్త విక్రయాలను ప్రోత్స హించేలా ఆప్కో వెబ్ సైట్ ను ఆధునీకరించనున్నామని విశ్వ మనోహరన్ తెలిపారు. అప్కో , లేపాక్షి సంస్థల ఉత్పత్తులు రెండు సంస్థల షోరూమ్ లలో ఉండేలా తీసుకున్న నిర్ణయాన్ని పాలకమండలి స్వాగతించిందన్నారు. చేనేత, జౌళి శాఖ కమీషనర్ జి.రేఖారాణి మాట్లాడుతూ చేనేత కార్మికులకు మెరుగైన వేతనాలు లభించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సమావేశంలో పాలకమండలి డైరెక్టర్లుగా ఉన్న నాబార్డు ఎజిఎం మిలింద్ చౌసల్కర్, ఆప్కాబ్ సిజిఎం నర్రా వెంకటరత్నం, ఎన్ సిడిసి ప్రాంతీయ సంచాలకులు స్నేహాన్సు గోస్వామి, ఆన్ లైన్ విధానంలో పరిశ్రమల శాఖ ఉప కార్యదర్శి నేతల వీర విజయ కుమారి పాల్గొన్నారు. ఆప్కో జిఎం నాగేశ్వరరావు, ఎజిఎంలు హరికృష్ణ, బేనహార్, సాయిబాబు, ఎఓ శ్రీనివాసరావు సమావేశంలో ఉన్నారు.



జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అధ్యక్షతన జరిగిన ఆప్కో పాలక మండలి సమావేశం

# స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్‌గా సి.కుటుంబరావు

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజాన్ని రూపొందించడం, అభివృద్ధే లక్ష్యంగా ఇప్పటికే ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 సమర్థంగా అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం మరిన్ని కీలక చర్యలు చేపట్టింది. కార్యకలాపాలు సాగించేందుకు వీలుగా స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఉన్న స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్‌గా మార్చింది. దీనికి వైస్ ఛైర్మన్‌గా సి. కుటుంబరావును నియమించింది. ఫౌండేషన్ సమర్థ నిర్వహణ, కార్యకలాపాల కోసం విధివిధానాలనూ ప్రకటించింది. ఏపీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా వేమూరు రవికుమార్ నియమితులయ్యారు. ఏపీ నాన్‌రెసిడెంట్ తెలుగు సొసైటీకి సంబంధించి సలహాదారుగా ఆయన్ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

# దేశంలో అత్యధిక సిజేరియన్లు ఎపిలోనే

### - ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యధిక సిజేరియన్లు రాష్ట్రంలో జరుగుతున్నాయని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. ఈ తీవ్రత తగ్గేలా సహజ ప్రసవాలను ప్రోత్సహించాలని రాష్ట్రంలో 42.2 శాతం సిజేరియన్లు జరుగుతున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్ఎఫ్‌హెచ్ఎస్)-5 గణాంకాలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. యునిసెఫ్, రాష్ట్ర ప్రభుత్వం, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ల అధ్వర్యంలో వైద్యుల సహాయంతో జరిగే సహజ ప్రసవాల (అసిస్టెడ్ వెజైనల్ బర్త్స్-ఏవీబీ)పై శిక్షకులకు రెండు రోజుల కార్యశాలను విజయవాడలో బుధవారం కమీషనర్ ప్రారంభించారు. సహజ ప్రసవాలను ప్రోత్సహించాలంటే వైద్యశాలల్లో నైపుణ్యం ఉన్న సిబ్బంది అవసరమని చెప్పారు. మాతాశిశు ఆరోగ్యమే లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని లియర్డల్ ఫౌండేషన్ అమలు చేస్తోందని నిర్వాహకులు వివరించారు. కార్య శాల ద్వారా అన్ని జిల్లాల సీనియర్ ప్రసూతి నిపుణులకు ఫోర్సెప్స్, వాక్యూమ్ డెలివరీ లాంటి ఏవీబీ సాంకేతికతలపై అవ గాహన పెంచి, మాస్టర్ ట్రైనర్ల బృందాన్ని తయారు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ జెడి డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

# అతిథిగృహం వద్ద దివ్వెల మాధురి రీల్స్

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను మరోసారి మంట గలుపుతూ వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ బార్య దివ్వెలమాధురి బసచేసిన అతిథిగృహం వద్ద రీల్స్‌చేయడం ఇప్పుడు దుమారం రేపుతోంది. ఇద్దరూ కలసి బుధవారం ఉదయం తిరుమలకు శ్రీవారిని దర్శించుకున్నారు.

దర్శనా నంతరం దివ్వెల మాధురి బసచేసిన అతిథి గృహం వద్ద మరోసారి రీల్స్ చేస్తూ వివాదా స్పదంగా మారారు. గతంలోనూ వీళ్ళు ఆల యం ముందు పరిసరాల్లో చేసిన రీల్స్ వీడియోలుపెద్ద దుమారాన్ని రేపిన విషయం విదితమే.

# కడప నగరానికి అమృత్ పథకంతో సొబగులు

### కడప,కర్నూల్, అనంతపురం జిల్లాలకు రూ.2262 కోట్ల అమృత్2 పథకం నిధులు

### కడప నగరానికి 663 కోట్ల నిధులు టెండర్లు పిలిచిన ప్రభుత్వం



**రాజంపేట,జూన్26 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ పథకం పనులకు మరల కదిలిక వచ్చింది.గత ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వాటా జమ చేయకపోవడంతో మూలనపడ్డ అమృత్ పథకానికి మరలా ప్రాణం వచ్చింది. కూటమి ప్రభుత్వం తిరిగి అమృత్ పథకం కింద ఎంపికైన పట్టణాలకు మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ ,మురుగునీటి వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు అయ్యాయి. ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలకు 2,262.79 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు మూడు జిల్లాలలో అమృత పథకం ద్వారా పనులు చేపట్టేందుకు అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ.రామ్మోహన్ రెడ్డి గురువారం టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. కడప కార్పొరేషన్ కు అత్యధికంగా 663.05 నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో మంచినీటి పైప్లైన్ వ్యవస్థను సమూలంగా మార్పు చేయనున్నారు 592.23 కోట్ల రూపాయలతో పైప్ వ్యవస్థను, మంచినీటి సరఫరా వ్యవస్థను మార్పు చేస్తారు. అలాగే 70.82 కోట్ల వ్యయంతో మురుగునీటి వ్యవస్థను కూడా అభివృద్ధి చేస్తారు. అలాగే జిల్లాలోని ఎర్రగుంట్ల ,జమ్మలమడుగు ,బద్వేల్ ,మైదుకూరు మున్సిపాలిటీలలో కూడా అమృత్ పథకం ద్వారా పనులు చేపట్టనున్నారు. అన్నమయ్య జిల్లాలో మదనపల్లె, బి.కొత్తకోట మున్సిపాలిటీల్లో పనులు చేపడతారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు నగరంలోని ఆదోని మున్సిపాలిటీలోనూ నంద్యాల మున్సి పాలిటీ లోనూ పనులు చేపడతారు. కర్నూలు నగరంలో మంచినీటి పైప్లైన్ వ్యవస్థకు 137.53 కోట్లు, మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళనకు 150.11 కోట్లు మంజూరయ్యాయి. నంద్యాల మున్సిపాలిటీలు మంచివి ఐపిఎల్ వ్యవస్థకు 38.75 కోట్లు, మురుగునీటి వ్యవస్థ అభివృద్ధికి 169.67 కోట్లు నిధులు మంజూరయ్యాయి. అలాగే డోన్ ,బేతంచెర్ల మున్సిపాలిటీలో కూడా అభివృద్ధి పనులు అమృత్ ద్వారా చేపట్టనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం, తాడిపత్రి, గుంటకల్, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, పెనుగొండ, మడకశిర మున్సిపాలిటీలలో 561.38 కోట్లతో పనులు చేపట్టనున్నారు. ఈ పనులను మూడు ప్యాకేజీలుగా విభజించారు.1 ప్యాకేజీలో అనంతపురం, సత్యసాయి,

అన్నమయ్య జిల్లాల్లో 609. 58 కోట్లు, ప్యాకేజీ 2 లో కర్నూలు, నంద్యాల జిల్లాలో 687.76 కోట్లతోనూ, కడప జిల్లాలో 3 ప్యాకేజీ కింద 965.45 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతిపై దర్యాప్తు వివరాలివ్వండి

### - పోలీసులకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** పాస్టర్ ప్రవీణ్ మృతి ఘటనలో దర్యాప్తు వివరాలను కోర్టు ముందు ఉంచాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్లు ఆరోపిస్తున్నట్లు దర్యాప్తులో ఏమైనా పొరపాట్లు జరిగాయా... అని ఆరా తీసింది. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్.ప్రణతి స్పందిస్తూ దర్యాప్తులో ఎలాంటి తప్పు లూ చోటుచేసుకోలేదన్నారు. దర్యాప్తు చివరి దశకు చేరిందని తెలిపారు. దారిలో ప్రవీణ్ మూడు చోట్ల మద్యం కొన్నా రని, ఆయన బ్యాంకు లావాదేవీల ను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోందని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడిపినట్లు వీడియో ఆధారాలు న్నాయని చెప్పారు. ప్రవీణ్ మృతిపై వారి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడం లేదన్నారు. రూ.5 లక్షలు కోర్టులో జమ చేసేందుకు మరికొంత సమయం ఇవ్వాలని హర్షకుమార్ తరపు న్యాయవాది అభ్య ర్థించడంతో ధర్మాసనం అంగీకరించింది. విచా రణను సెప్టెంబరు 17కు వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఎపాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్, హైకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని మాజీ ఎంపీ హర్షకుమార్ వేర్వేరుగా ప్రజాహిత వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల వాటిపై విచారణ జరిపిన ధర్మాసనం.. పిల్స్ దాఖలు వెనుక సదుద్దేశాన్ని నిరూ పించుకునేం దుకు రూ.5 లక్షల చొప్పున హైకోర్టులో జమ చేయాలని పిటీష నర్లను ఆదేశించింది. విచారణలో కెఏ పాల్ వానదలు విని పిస్తూ, తన పిల్ ఉపసంహారణకు అనుమ తించాలని, తాజాగా దాఖలు చేసుకునేందుకు వెసులుబాటు ఇవ్వాలని కోరారు.

# పోలీసులకు విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి ప్రశంసాపత్రం

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్ర ప్రజల పాస్‌పోర్ట్ కలలకి వేగంగా అండగా నిలస్తూ, సమర్థ వంతమైన వెరిఫికేషన్ ప్రక్రియతో దేశ వ్యాప్తంగా అత్యుత్తమంగా నిలిచేందుకు గాను భారత ప్రభుత్వ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు శాఖకు ప్రతిష్టాత్మకమైన 'సర్టిఫికెట్ ఆఫ్ రికగ్నైజేషన్‌ను ప్రధానం చేసింది. .ఊన్ 23 నుండి 25 వరకు ఢిల్లీలో నిర్వహించిన 13వ పాస్‌పోర్టు సేవా దినోత్సవంలో ఈ అవార్డును అందచేసింది. ఒక సంవత్సర కాలంలో 6.25 లక్షల పోలీసు వెరిఫికేషన్లు ఏపీ పోలీసు శాఖ మరోసారి తన కార్యదక్షతను చాటింది. దేశ వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరుతో మెప్పించి,కేవలం ఒక సంవత్సర కాలంలో 6.25 లక్షల పోలీస్ వెరిఫికేషన్ నివేదికలు పూర్తి చేయడంలో రికార్డు నెలకొల్పింది.ఈ కార్యక్రమంలో ఏపీలకి మొత్తం మూడు విభాగాలలో అవార్డులను అందుకుంది..

పోలీసు విభాగం అవార్డు: రాష్ట్ర పోలీసు శాఖ-వేగవంతమైన వెరిఫికేషన్ గుర్తింపు.ఇనిస్టిట్యూషనల్ ఫెర్ఫార్మెన్స్ అవార్డు(పోస్టల్) గుంటూరు పోస్టాఫీస్ పాస్‌పోర్టు సేవా కేంద్రం.ఇండివిడ్యువల్ రికగ్నైజేషన్ అవార్డు లభించింది. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి (ఆర్‌పిఓ) రెండో సారి ఘనత లభిం,ఇంది. ఈ అవార్డు ఎపి పోలీసులకు రావడం ఇది రెండో సారి. గతంలో 2018-19లో కూడ రాష్ట్రానికి ఇదే గుర్తింపు లభించింది.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ 'ఇది కేవలం పోలీసు శాఖ విజయమే కాదు.రాష్ట్ర ప్రజలకి సమర్థవంతమైన సేవలు అందించాలన్న ముఖ్యమంత్రి విజన్ ఫలితమే' అని అన్నారు.



విదేశాంగ మంత్రిత్వశాఖ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పాస్‌పోర్టు అధికారిణి

### తన సమస్యను పరిష్కరించాలని డిఆర్ఎం కార్యాలయం ఎదుట

# లోకో పైలట్ నిరాహార దీక్ష

**గుంతకల్లు రైల్వే, జూన్ 26, ప్రభాతవార్త** రైల్వే యాజమాన్యం నిరపరాధి అయిన తనను ఉద్దేశ పూర్వకంగా రైల్వే సర్వీస్ నుంచి తొలగించిందని ఆరోపిస్తూ బాధిత రైల్వే లోకో పైలట్ విజయ్ బహద్దూర్ పాథక్ నిరాహార దీక్షకు దిగారు. తన న్యాయమైన సమ స్యను పరిష్కరించాలని కోరుతూ విజయ బహద్దూర్ పాథక్ గురువారం ఉదయం 10గంటల నుం చి 24గంటల పాటు నిరవధిక దీక్ష చేపట్టారు. ఆయన మాట్లాడుతూ నిరాధార మైన ఆరోపణలతో తనను విధుల నుంచి తొల గించడం న్యాయం కాదని పేర్కొంటూ డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని పాథక్ డిఆర్ఎం గుప్తాకు విజ్ఞప్తి చేశారు.

# తిరుమల సమాచారం

## నందలూరు సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తాం: టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల, జూన్ 26ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని కడపజిల్లా నందలూరులోని సౌమ్య నాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. జులై 5వతేదీ ఉండి 13వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల గోడపత్రికలను గురువారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒలు ప్రశాంతి, నటేశ్‌బాబుతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు జులై 4వతేదీ అంకురార్పణ జరుగుతుందని, భక్తులకు స్వామివారి దర్శనం, తాగునీరు, అన్నప్రసాదాలు అందజేయాలని కోరారు. జులై5న ఉదయం 10.30గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 8గంటలకు,రాత్రి 7గంటలకు వాహనసేవలు జరుగుతాయి. జులై 11వతేదీ ఉదయం 10గంటలకు ఆర్జితకల్యాణోత్సవం జరుగుతుంది. గృహస్థభక్తులు 500 రూపాయలు చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చన్నారు. గృహస్థులకు ఒక ఉత్తరీయం, ఏక రవికె, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. 14వతేదీ సాయంత్రం ఆలయంలో పుష్పయాగం నిర్వహించనున్నారు.

## జులై 5నుండి అమెరికాలో శ్రీనివాస కల్యాణాలు

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగే కల్యాణోత్సవం సేవ తరహాలోనే అమెరికాలో జులై 5వతేదీ నుండి సెప్టెంబర్ 1వతేదీ వరకు మూడునెలలు 8 నగరాల్లో విస్తృతంగా శ్రీనివాసకల్యాణాలను తిరుమల తిరుపతిదేవస్థానం నిర్వహించనుంది. శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో భాగంగా ఈ కల్యాణాలను నిర్వహించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆదేశాలిచ్చారు. ఆయన అమెరికాలో స్థిరపడిన ప్రవాసభారతీయుల కోసం కల్యాణోత్సవాలను టిటిడి చేపడు తోంది. టిటిడి కల్యాణోత్సవం ప్రాజెక్టు ఆధ్వర్యంలో నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (ఎన్ఎటిఎస్, నాటాస్),నార్త్ టెక్సాస్ హిందూ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో అమెరికాలోని 8 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. శ్రీనివాసకల్యాణాలు అమెరికాలో నిర్వహించే ప్రాంతాలను టిటిడి వెల్లడించింది. అమెరికా దేశంలో శ్రీనివాసకల్యాణోత్సవాలకు సమన్వయకర్తగా శ్రీధర్ గొట్టిపాటి వ్యవహరించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా సనాతన హిందూ ధర్మప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించడానికి రాష్ట్రప్రభుత్వం, టిటిడి పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేపడుతోంది.

జులై5వతేదీ ఫ్లోరిడాలోని టాంపా, జులై 12న కరోలిన రాష్ట్రంలోని ర్యాలీ ప్రాంతంలో, 19న న్యూ జెర్సీలోని న్యూజెర్సీలో, జులై 26న మిస్సోరీ రాష్ట్రంలోని సెయింట్ లూయిస్‌లో, ఆగస్టు 2న ఇల్లినాయ్‌రాష్ట్రంలోని చికాగోలో, ఆగస్టు 16న వాషింగ్టన్‌రాష్ట్రంలోని సీటెల్‌లో, ఆగస్టు 23న జార్జియా రాష్ట్రంలోని అట్లాంటలో, సెప్టెంబర్ 1న టెక్సాస్ రాష్ట్రంలోని డల్లాస్ ప్రాంతాల్లో శ్రీనివాస కల్యాణాలు జరిపించనున్నారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి: ప్రముఖులు



**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలుసుఖ సంతోషాలతో ఉండాలని, అంతా శుభాలు కలగాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ లో ఎమ్మెల్యే సుజనాచౌదరి, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకటరావు, ఒడిస్సా ఎంపి అపరంజిత సారంగి, ఉత్తరాఖండ్ మాజీ సిఎం త్రిపురాంత్‌సింగ్‌రావత్, సినీనిర్మాత బండ్లగణేశ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఉద్యోగుల సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్

### -2వేల హెల్మెట్లు అందజేసిన టిటిడి ఛైర్మన్ నాయుడు

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతిరోజూ భక్తులకు ఇతోధిక సేవలం దించేందుకు తిరుమల-తిరుపతి, తిరుపతి-తిరుమల మధ్య ద్విచక్రవా హనాల్లో విధులకు హాజరవుతున్న ఉద్యోగులు, సిబ్బంది సురక్షిత ప్రయా ణానికి హెల్మెట్ ధరించాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు కోరారు

### భగవంతుని ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలి : సినీనటుడు రఘు, నటి శ్రీదేవి

**తిరుమల,జూన్ 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చల్లనిచూపు, దయ ఆశీస్సులు్ట ప్రభుత్వంపై, మనందరిపై ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు సినీనటుడు రఘు,నటి జాబిలి శ్రీదేవి తెలిపారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.: 03/2025-26/CE (GVMC)/SE-IV/E.E-VI, Dt: 16.06.2025
Number of Works : 3 Nos., Value of Works : Rs.1639.64 Lakhs
Downloading Starting Date : 25-06-2025 @ 02.00 PM
Downloading Ending Date : 09-07-2025 @ 02.00 PM
Note: Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-VI (Contact No.9550781594) For Commissioner

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002 (A.P.)
E-Procurement Short Tender Notice (Second-Call)
NIT No. :102/PROC/MAU61-USIOHB(SECW)/4/2025-HB/2nd Call, Dated: 25.06.2025
Name of Work: APCRDA - "RFP for Engagement of Project Management Consultant (PMC) for the work Construction of civil structures Legislative Assembly building (B+G+3) and High court building (B+G+7) in Amaravati Government complex area of Amaravati Capital City, Andhra Pradesh".
The bid can be downloaded on AP e-procurement portal from 27.06.2025 to 05.07.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 05.07.2025 up to 15.00 Hrs, Technical bid opening 05.07.2025 @16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA, Vijayawada

నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం-కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరీ ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
NIWAS HOUSING FINANCE
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
NHFPL ఈ క్రింది రుణగ్రహీతలకు నివాసిత గృహాల యొక్క తనఖా పై గృహ రుణం/తనఖా రుణం/నిర్మాణ రుణం మంజూరు చేసింది. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ / RBI యొక్క మార్గదర్శకాలు మరియు ఆదేశాలను అనుసరించి సదరు రుణాలు తిరిగి చెల్లింపులు సక్రమంగా లేకపోవడంతో వారి ఖాతాలను ఫైనల్‌గా నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. అందువలన NHFPL సర్ఫాసి చట్టం 2002 యొక్క 13(2) సెక్షన్ క్రింద హక్కులను వినియోగిస్తూ వారికి చట్ట ప్రకారం నోటీస్ జారీ చేస్తూ ఆ రుణగ్రహీతలను రుణ బకాయి మొత్తాలను వారికి ఎదురుగా పేర్కొన్న రుణ బకాయి మొత్తం డిమాండ్ నోటీస్ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది. ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలముగా ఈ ప్రచురణ ద్వారా పిలుపు ఇచ్చునది ఏమనగా వారికి ఎదుటగా పేర్కొన్న రుణ బకాయి మొత్తాలను తదుపరి ఛార్జీలు మరియు తిరిగి చెల్లింపు వరకు అయిన వడ్డీతో సహా సదరు డిమాండ్ నోటీస్ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా పిలుపు ఇవ్వడమైనది. విఫలమైతే NHFPL చట్టప్రకారం బకాయి మొత్తం రికవరీకి ఆస్తుల స్వాధీనం, డిస్పోజ్/అమ్మకం అన్నీ లేదా ఏదైనా తదుపరి చర్యలకు ఉపక్రమించి చెల్లించవలసిన రుణ బకాయి మొత్తాన్ని రుణ ఒప్పందం యొక్క చట్ట నిబంధనల ప్రకారం తిరిగి వసూలుకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలు ఆస్తుల యొక్క ఓనర్‌షిప్‌పై థర్డ్ పార్టీ ఆసక్తి సృష్టించడం లేదా పరాధీనం చేయడం వంటి చర్యలు చేపట్టవద్దని హెచ్చరిస్తూ అదుపు చేయడమైనది.

| క్ర. సం. | స్థానం / రుణ ఖాతా నంబర్ | రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీతలు/ హామీదారు | డిమాండ్ నోటీస్ పంపిన తేది | డిమాండ్ నోటీస్ ప్రకారం మొత్తం |
|---|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం LNSRKLAP-08210018056 | 1. శ్రీనివాసరావు పిల్లాల (రుణగ్రహీత) 2. వెంకటమ్మ పిల్లాల (సహ-రుణగ్రహీత) | 10-జూన్-2025 | రూ.509437/- (రూపాయలు ఐదు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఏడు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : శ్రీకాకుళం జిల్లా, పొందూరు సబ్ డివిజన్, జి.సిగడం మండలం, పెనసాం గ్రామ పంచాయతీ, పెనసాం రెవెన్యూ గ్రామం, మెయిన్ రోడ్‌లో ఉన్న (రామ మందిరం వీధి) అస్సెట్ నం.190, ఎస్.సి. నం.131315ఆ432000037, కొత్త ఇ.నం.1-169, పాత ఇ.నం.1-190 కలిగిఉన్న ఎస్.నం.23-4 పార్ట్ క్రింద కవర్ 98.22 చ.గజాలు లేదా 71.25 చ.మీ. విస్తీర్ణంకు ఖాళీ స్థలంలో నిర్మించబడిన 767 చ.అ. కొలత నివాస గృహం ఆర్‌సిసి పైకప్పు కలిగిన ఆస్తి యొక్క మొత్తం అదంతా. కొలతలు (98.22 చ.గ. యొక్క ఖాళీ స్థలం) తూర్పు నుంచి పడమర: 13 అ. (3.96 మీ) ఉత్తరం నుంచి దక్షిణం: 68 అడుగులు (20.74 మీ.) కొలతలు (స్లాబ్ ఇల్లు కొలత 767 చ.అ.) తూర్పు నుంచి పడమర: 13 అ. (3.96 మీ.) ఉత్తరం నుంచి దక్షిణం: 59 అ. (17.95 మీ.) ఈ క్రింది సరిహద్దులు: తూర్పు: పిల్లాల ఆనందరావు యొక్క స్లాబ్ ఇల్లు, పడమర: పిల్లాల తవిటిబాబు యొక్క స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ సిసి రోడ్, దక్షిణం: పంచాయతీ సిసి రోడ్. | | | |
| 2 | శ్రీకాకుళం LNSRK0HL-11210020182 | 1. సూరిబాబు వేముల (రుణగ్రహీత) 2. పుణ్యవతి వేముల (సహ-రుణగ్రహీత) | 10-జూన్-2025 | రూ.902604/- (రూపాయలు తొమ్మిది లక్షల రెండు వేల ఆరు వందల నాలుగు మాత్రమే) |
| | ఆస్తి యొక్క వివరణ : శ్రీకాకుళం జిల్లా, హీర మండలం సబ్ డివిజన్, కొత్తూరు మండలం, నీలకంఠపురం పంచాయతీ, నేరడి రెవెన్యూ గ్రూప్, నేరడి సివారు, మురళిపేట రెవెన్యూ గ్రామంలో ఉన్న 83.33 చ.గజాలు లేదా 69.99 చ.మీ. విస్తీర్ణం ఖాళీ స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి పై కప్పు ఉన్న గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు స్లాబ్ భవనం యొక్క నిర్మాణం, ప్లాట్ నం.ఎ సెక్టార్-12 కలిగి ఉన్న సర్వే నం.లు 381-1 & 381-2 కలిగి ఉన్న ఆస్తి యొక్క మొత్తం అదంతా. కొలతలు: తూర్పు నుంచి పడమర: 15 అ. (4.575 మీటర్లు) ఉత్తరం నుంచి దక్షిణం: 50 అ. (15.250 మీ.) ఈ క్రింది సరిహద్దులు: తూర్పు: ప్లాట్ 0.13 కలిగిన ఖాళీ స్థలం, పడమర: ప్లాట్ నం.11 కలిగిన ఖాళీ స్థలం, ఉత్తరం: విక్రేతల మిగిలిన ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్. | | | |

ప్రదేశం : శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 27.06.2025
సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త

కష్టసుఖాలనే అడ్డుగోడల్ని చీల్చుకొని పొగలిగేది కేవలం మంచి ప్రవర్తన మాత్రమే.

-ఐ. గెథే

# వ్యాపారంగా మారుతున్న భిక్షాటన!

ఆశ అత్యాశగామారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు, అక్రమాలకు అదుపుఅజ్ఞా ఉండదు. ఈ కారణంగానే భిక్షాటన ఒక వ్యాపారంగా రూపాంతరం చెందుతున్నదేమోననిపిస్తున్నది. అన్నెం పున్నెం ఎరుగుని పసిబాలలతో భిక్షాటన చేయించడం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ముఖ్యంగా పుణ్యస్థానాల్లో పెరిగిపోతున్నది. భిక్షాటనే వృత్తిగా జీవనం సాగించేవారి సంఖ్య పెరుగుతున్నా చర్యలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు చేసే విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనకు మించి లాభసాటిగా ఉండే మరో వృత్తివ్యాపారం లేదని చెప్పొచ్చు. పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాల సర్వ వస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి లేదు. అందుకే ఈ వృత్తిలోకి దిగినవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగానే ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా వాటిని త్యాగం చేయగలిగి పట్టించుకోకపోతే ఇంతకు మించిన లాభసాటి వృతి మరొకటి లేదనేది నిర్వివాదం. భిక్షాటనను నిరోధించడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా నిరుపయోగం అవుతున్నాయి. కాగా ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధివంచనకు గురై అంగవికలురై మరే పని చేయలేక పొట్టగడవక, నా అనే వారు లేక, మరో గత్యంతరం లేక, భిక్షాటన వైపు మొగ్గుచూపుతున్నవారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతో ఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటి మానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి. కానీ దాన్ని ఆసరాగా తీసుకొని కాలు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్న పిల్లలను సైతం ఈ వృత్తిలోకి దించి వారితో వ్యాపారం చేస్తున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడ్డుకుతినే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధిస్తున్నారు. దీంతో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. పోలీసులు జోక్యం చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక హైదరాబాద్ లాంటి నగరాల్లో యాచకుల సంఖ్య పెరిగిపోతున్నది. రైల్వేస్టేషన్లు, బస్‌స్టాండ్లు, ప్రార్థనామందిరాలు, ఒక చోటేమిటి అడుక్కోవడానికి వీలైన చోట్ల వీళ్లతో నిండిపోతున్నది. చౌరస్తాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ముందు, వెనుక చూడకుండా ఒక్కసారిగా వాహనాలకు అడ్డుపడుతున్నారు. కదులుతున్న వాహనాల్లో చేతులు చాపుతున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల పోలీసులు వీరిని బలవంతంగా పారద్రోలినప్పటికీ మరుసటి రోజు అక్కడే ప్రత్యక్షమవుతున్నారు. వీరి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరక్క అల్లాడుతున్న పొరుగు రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకి ఈముఠాలు వెళ్లి అక్కడి నుంచి పదేళ్లలోపు పిల్లలను తీసుకువస్తున్నారు. వారి తల్లిదండ్రులకు అంతో ఇంతో ముట్టచెప్పి మూడు నాలుగు నెలలకాంట్రాక్టుగా ఈ వృత్తిలోకి దించుతున్నారు. వారికి చింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వ్యాన్‌లో అడుక్కుతినే కూడళ్ల వద్దకు తీసుకువెళ్లి దింపుతున్నారు. తిరికి సాయంత్రానికి వారిని తీసుకువెళ్లుతున్నారు. విదేశీ ప్రముఖులు నగరానికి వస్తున్నప్పుడు వీరి వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని తాత్కాలికంగా దూరంగా తరలిస్తున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వకాలంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ముందుజాగ్రత్త చర్యలుగా యాచకులందరిని నగరానికి దూరంగా తరలించారు. ఆ తర్వాత జార్జిబుష్ వచ్చినప్పుడు కూడా అధికారికంగా ప్రకటించకపోయినా అదే దారిపట్టారు. ఎప్పుడూ విదేశాల ప్రముఖులు వచ్చినా ఈ తంతు తప్పడం లేదు. ఈ వ్యవహారం పోలీసులకు తలనొప్పిగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలోనే కాదు, రెండు తెలుగు రాష్ట్రాల్లో సమస్య అంతకంతకు పెరుగుతున్నది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో అన్ని సక్రమంగా ఉండి అడుక్కుతినేందుకు సంసిద్ధులైతే గ్రామస్తులు అంగీకరించరు, ప్రోత్సహించరు. పైగా అటువంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే నిరుత్సాహపరిచి మందలిస్తారు. కానీ పట్టణాలు, పుణ్యక్షేత్రాల్లో పరిస్థితి వేరుగా ఉంది. రెండు రాష్ట్రాల్లో దాదాపు ఏడెనిమిది లక్షలమంది యాచకులు ఉండవచ్చుననే అంచనా. వీటిలో కొందరు ఈ వృత్తిద్వారా లక్షలాది రూపాయలు సంపాదించేవారు ఉన్నారు. నెలకు నలభై, యాభై అద్దెలు వచ్చే భవనాలున్న భిక్షగాళ్లు ఉన్నారు. మంచి మంచి కుటుంబాల్లోని వారు సైతం ఆదరణ కరవై, చిన్నచిన్న మనస్పర్థలతో కుటుంబ సభ్యుల మీద ఆగ్రహంతో ఇల్లువదిలి వచ్చి బతుకు దుర్భరమై తిరిగి ఇంటికి వెళ్లలేక యాచనకు అలవాటుపడి ఆ తర్వాత ఆవృత్తిని వదిలిపెట్టలేకపోతున్నారు. దీనికితోడు పొరుగునున్న జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి యాచకులు తరలివస్తున్నారు. అవసరం అనుకుంటే చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారిలేక యాచకులైన వారి సంక్షేమాన్ని కూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

ఐశ్వర్యానికి ఆభరణం మంచితనం. విద్యకు అలంకారం నీతి, ధనానికి అలంకారం దానం. అన్ని గుణాలకీ అలంకారం మంచి శీలం.



అబ్రహాంలింకన్

కఠినంగా ఉన్నదాన్ని సరళంగానూ, సరళంగా ఉన్నదాన్ని అలవాటుగానూ, అలవాటుగా ఉన్నదాన్ని ఆహ్లాదంగానూ తయారు చేసుకో.



కె.స్టాన్‌స్లావిస్కి

## ప్రజావాక్కు



### రైళ్ల హాల్ట్ పునరుద్ధరణ మాట గాలికేనా?

వ్యాపార, వ్యవసాయ విద్యారంగాల్లో ఎంతో అభివృద్ధి చెందినపశ్చిమ గోదావరిజిల్లా అత్తిలిలో టిక్కెట్లు విక్రయాలు తక్కువగా ఉన్నాయన్న సాకుతో 2021 సంవత్సరం కరోనా సమయంలో అత్తిలి రైల్వే స్టేషన్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్ట్ రద్దుచేశారు. గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికలకు ముందునర్సాపురం నియోజకవర్గంబిజెపి యమ్.పి అభ్యర్థిఎన్నికల ప్రచారసమయంలో భాగంగా ఆగిపోయిన ఎక్స్ ప్రెస్ రైళ్లహాల్ట్‌లు అన్నీ కూడా యమ్.పి గా ఎన్నికైన వెంటనే కేంద్రరైల్వే శాఖామంత్రితోనూ, ఇతర అధికారులతో మాట్లాడి ఎక్స్‌ప్రెస్ రైళ్లు అన్నీ ఆగే విధంగా బాధ్యత తీసుకుంటానని అత్తిలి మండల ప్రజలందరికీ హామీ ఇస్తున్నట్లుగా అప్పుడుచెప్పారు. ఆయన యమ్.పి గా గెలిచి కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి సంవత్సరం దాటుతున్నా కూడా ఆయన ఇచ్చిన హామీ గాలికేనా అనిపిస్తుంది.

- దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం ప.గోజిల్లా

### అస్తిత్వాన్ని కాపాడుకోవాలి

నిజమే బహుళపక్ష వాదం ప్రమాదంలో పడింది. ఎందుకని ఆధిపత్య దేశాల దుందుకుడు చర్యల వల్ల మాత్రమే లేదా అవకాశ వాదం వల్లనే అని చెప్పక తప్పదు అయితే ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటి తన అస్తిత్వం చెడిపోకుండా ఇతరులు వేలుపెట్టకుండా చేసుకోవడమే అంటే అమెరికా అధ్యక్షుడుచెప్పినట్టు భారత్‌పాక్ యుద్ధం అంచులకు వెళ్లకుండా ఆపానని పదే పదే చెపుతున్న తన పెద్దన్న పాత్రఎక్కడ జారిపోతుంది అన్న మీమాంస అమెరికాలోను స్పష్టంగా కనపడుతున్నది. తగవులాట పెట్టేది తనేచల్లరిపేది తనేఅన్నచందంగా అమెరికాపరిస్థితి ఉంది.

- భారత అవినాష్, జనగామ

### దేశ చరిత్రలో మైలురాయి

నూటనలభైకోట్లమంది భారతీయుల ఆశలను మోసుకుని శుభాంశు శుక్లా రోదసీలోకి వెళ్ళడం అభినందనీయం. ఈ ప్రయోగం విజయవంతం కావాలని అందరం కోటుకుందాం డ్రాగన్ రోదసీలోకి దూసుకెళ్ళగానే దేశం అంతా హర్షం వ్యక్తంఅవుతుంది. శుక్లానుచూసి భారత్ గర్వపడుతోంది.దేశచరిత్రలో ఇదొక కీలకమైన మైలురాయిగా నిలుస్తుంది. ప్రపంచంలో భారత్ అన్ని రంగాల్లో రాణిస్తుంది.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లిజిల్లా

### ప్రయాణ భద్రత రాజీ పడకూడని అంశం

దేశవ్యాప్తంగా ప్రముఖ విమానాశ్రయాల్లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) నిర్వహించిన ఇటీవలిన ఆడిట్‌లో వెలుగుచూసిన విమాన రవాణా లోపాలు దేశ ప్రజల ప్రాణభద్రతపై ముప్పుగా మారిన అంశాలను స్పష్టంగా బయటపెట్టాయి. మరమ్మతులు జరగని విమానాలు, దెబ్బతిన్న టైర్లు వంటి వాటితోపాటు,పునరావృతంగా కన్పించే లోపాలు ఇవన్నీ విమానయాన సంస్థల్లో పర్యవేక్షణా వ్యవస్థలు ఎంతగా క్షీణించిపోతున్నాయో తెలుపుతున్నాయి.నిర్వహణ ప్రమాణాలు పాటించని విమాన సంస్థలపై కఠిన శిక్షలు అమలు చేయాలి. వీటిలో భారీ ఆర్థికజరిమానాలు, లైసెన్సు తాత్కాలికంగా రద్దు చేయడం,అవసరమైతే శాశ్వతనిషేధం వంటిచర్యలు కూడా ఉండాలి. డీజీసీఏ తన పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి, ఆకస్మిక తనిఖీలను మరింత పటిష్ఠంగా నిర్వహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హాస్యాస్పదం

పశ్చిమాసియాలో 12 రోజులు ప్రజ్వలంగా ఇజ్రాయెల్ ఇరాన్‌ల మధ్య భీకర యుద్ధం జరిగి ప్రాణ ఆస్తి నష్టాలు జరిగాక ప్రశాంతి లభించింది. ఈ బుద్ధిముందే ఎందుకు రాలేదు? వచ్చి ఉన్నట్లయితే నష్టాలనివారణ జరిగేదిగా యుద్ధాల్లో నాయకులు సాధారణంగా క్షేమంగానే ఉంటారు.ఈకాల్పుల విరమణ ఎంతకాలం?యుద్ధాలకు గల కారణాలు సమసి పోయాయా? దీనికి ముగింపు పలకాలని యుద్ధ పిపాసి అయిన ట్రంప్ ఎందుకు నిర్ణయం తీసుకున్నట్టు? తానీ యుద్ధం ఆపడంవల్ల తన గౌరవం మరింత ఇనుమడించిందని ఆయన ఆనందంతో పొంగిపోతున్నారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని చెప్పి తప్పు చేసామని పాకిస్థాన్ నాలుక కరుచుకుంది. అసలు ఈ ప్రతిపాదనే హాస్యాస్పదంగా మారింది.

-డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### మద్యం షాపులు దూరంగా ఉండాలి

ఇటీవలఏపిలోకొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్నినగరాలలో జనవాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లో వచ్చేజనం ఆ మార్గం గుండా వస్తారు. మద్య సేవకులు మోతాదు ఎక్కువై అక్కడ ఇతరులతో ఘర్షణలు శృతిమించి కొట్టుకుంటున్న ఆ దృశ్యం భయం కలుగుతున్నది. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోతున్నారు. ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేస్తున్నారు.

-బొల్లోజు మేఘనాధ్, విశాఖపట్నం

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సోషల్ మీడియా సుడిలో చిక్కిన సమాజం

**మొత్తంగా ఈ దారుణ మారణ సంఘటనలకు ఆది మూలం ఆర్థికం, వివాహేతర సంబంధాలు. వీటి నుండి సమాజాన్ని రక్షించుకోవాలి. మానవీయతను పెంచి పోషించాలి. విలువల రాహిత్యాన్ని నిరోధించాలి. వీటిని పెంపొందించాలంటేవిద్యా విధానాన్ని మెరుగుపరచాలి. విద్యలో అంతరాలను తొలగించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాలి. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడాలి. నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. మన దేశంలో 46 కోట్లమందికి పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండటం ఆశ్చర్యకరం. చిన్నపిల్లలు ఉపయోగించకుండా చట్టాలు చేయాలి.అమానుషంగా ప్రవర్తించిన వారిని నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలి.**

తండ సదానందం

మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, మచ్చుకైనా లేదు చూడు మానవత్వం ఉన్నవాడు అని ప్రముఖ తెలంగాణ కవి అందెశ్రీ రాసినట్టు ప్రస్తుత ఆధునిక సమాజంలో గ్రహాంతరాలను చుట్టి వస్తున్నా, అభివృద్ధిలో రాకెట్లు దూసుకుపోతున్న మానవత్వం కోరవడుతున్నది. తల్లిదండ్రులు,అన్నదమ్ములు,అక్క చెల్లెలు,భార్యభర్తల మధ్య బంధాలు అనుబంధాలు ఆప్యాయత అనురాగాలు మటు మాయమవుతున్నాయి. అనుబంధం, ఆత్మీయత అంతా ఒక బూటకంలా స్వార్థంతో రగిలిపోతున్నారు. తాత్కాలిక సుఖ సంతోషాల కోసం నేరాలు ఘోరాలు హత్యలు జరుగుతుండడం అత్యంత విచారకరం. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఒళ్లుగగుర్పొడిచే అత్యంత దారుణ సంఘటనలు చోటు చేసుకుంటుండటం బాధాకరం. ఇటీవల మీడియాలో పలు రకాల నేరాలకు సంబంధించిన వివరాలు చూస్తుంటేమానవ సమాజం పయనం ఎటువైపు అని బాధవేస్తుంది. అత్యంత విలువైన మానవ ప్రాణాలను అతి సులువుగా దయాదాక్షిణ్యాలు ,ప్రేమానుబంధాలు ఏమీ లేకుండా కర్కశంగా చంపివేయడం దారుణాతి దారుణం. మానవులకు, జంతువులకు తేడా ఏమిటంటే విచక్షణ. మనిషికి విచక్షణ ఉంటుంది.కానీ నేటికాలంలో ఎటువంటి విచక్షణ ఆలోచన లేకుండా హత్యలకు పాల్పడుతుండటం మానవ సమాజానికి సిగ్గుచేటు.నవ మాసాలు మోసి, పురిటినొప్పులతో మరో జన్మఎత్తి పిల్లలకు ప్రాణం పోసి, మలమూత్రాలు ఎత్తి, తమ రక్తాన్ని పాలగా ధారపోసి అష్టకష్టాలు పడి బిడ్డలను పెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు చెప్పించి కంటికి రెప్పలా కాపాడుకుంటున్నా తల్లిదండ్రులు, పిల్లలకు క్రమశిక్షణ నేర్పే విషయంలో పెద్దల బాధ్యతగా మందలించినందులకు క్షణికావేశంలో తల్లిదండ్రులను తమ బిడ్డలే కఠినంగా కొట్టి హింసించి చంపివేయడం లాంటి వార్తలు వెలుగులోకి రావడం శోచనీయం. ఇటీవల మహబూబాబాద్ జిల్లాలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని అస్తమానం ఫోన్లో తమ బాయ్‌ఫ్రెండ్‌తో మాట్లాడుతుంటే అది సరికాదని మందలించినందులకు ఆ తండ్రిని అతని కూతుర్లు భార్య, వారి స్నేహితుల తీవ్రంగా దాడి చేసి హత్య చేయడం జరిగింది. మేడ్చల్ జిల్లాలో పట్టుమని 16ఏళ్లు లేని పదవ తరగతి చదువుతున్న అమ్మాయి గత 8 నెలలుగా సోషల్ మీడియాలో పరిచయమైన అబ్బాయితో కాలక్షేపం చేస్తుండడంతో వద్దని వారించినందుకు కని పెంచిన అమ్మ ఆప్యాయత అనురాగాలను మరిచి పగతో ద్వేషం పెంచుకొని తన స్నేహితుడితో కలిసి పథకం ప్రకారం తల్లిని హత్య చేయడం అమానవీయతకు నిదర్శనం. ప్రేమించామని చెప్పి చేట్టపట్టాల్ వేసుకుని తిరిగి బ్రతిమాలి పెళ్లి చేసుకొని కొద్ది రోజులకే మరో స్నేహితునితో కలిసి కిరాతకంగా భార్యాభర్తల అనుబంధాన్ని మంటగలిపి తన భర్తను చంపించడం వంటి దుస్సంఘటనలు కోకోల్లలుగా జరుగుతుండడం మానవత్వానికి మాయని మచ్చ. ప్రపంచీకరణ నేపథ్యంలో మానవ సంబంధాలన్నీ ఆర్థికసంబంధాలే అనడానికి మచ్చుతునకలుగా మిగిలిపోతున్నాయి ఈ నేరాలు ఘోరాలు. రైతు భరోసా డబ్బులు ఇవ్వలేదని ఒక కుమారుడు వృద్ధ తండ్రిని నాలుక కోసి హింసించడంలాంటి సంఘటన మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి ఆదుకోవాల్సి ఉండగా



ఆరోగ్యం బాగాలేక తను సంపాదించిన భూమికే ప్రభుత్వం నుండి వచ్చిన రైతు భరోసా డబ్బులో కేవలం 2000ఖర్చు చేసినందుకు తీవ్రంగా దాడిచేసి కోడవలితో నాలుక కోసిన కుమారుడు, మరోవైపు తల్లిదండ్రుల ఒత్తిడితో వివాహం చేసుకొని పిల్లలను కనీపెంచి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలిసిన క్లాస్మేట్ అండతో కన్నపేగును కనికరంలేకుండా తెంచుకున్న ఇల్లాలు ఉండటం దురదృష్టకరం. ఇలా నిత్యం పతాక శీర్షికలో అత్యంత అమానవీయ సంఘటనలు చోటు చేసుకోవడం విలువల రాహిత్యమే. సమాజంలో విలువల మృగ్యమయ్యాయి. ముఖ్యంగా నాగరికులలో అత్యంత ఉన్నత విద్యావంతులలో విలువలు లోపించడం భవిష్యత్తు తరాలకు గొడ్డలి పెట్టువంటిది. ఆధునిక పోకడలతో ఆర్థికంగా అమాంతంగా ఒకేసారి ఎదిగిపోవాలనే దురాశతో మనిషి అమానుషంగా ప్రవర్తిస్తుండటం, వీటికితోడు సోషల్ మీడియా,సెల్‌ఫోన్ తోడవడంతో విపరీత అనర్థాలకు మూలం అయ్యాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా అడ్డుఅదుపు లేకుండా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు విచ్చలవిడిగా సెల్ఫోన్ సోషల్ మీడియాను ఉపయోగించుతుండటంతో ఈ సంఘటనలకు బీజం పడుతున్నాయి. మంచికి బదులుగా చెడు విషయాలకు విరివిగా వాడుతుండడం అభ్యంతరకరం. మనుషులకు సరిపడా ఉపాధి లేక ఖాళీగా ఉంటుండడంతో నేర ప్రవృత్తి చెలరేగుతుంది. ఉద్యోగాల కోసం తమ సొంత తల్లిదండ్రులనే చంపాలనుకోవడం దుర్మార్గం.కారుణ్య నియామకాల కోసం కన్న కొడుకులే కాలయములవుతున్నారు.ఆస్తి పంపకాల తేడాలతో అన్నదమ్ముల మధ్య హత్యలు జరుగుతున్నాయి. ఇటీవల సొంత తమ్ముళ్లే అన్నతో గొడవపడి అడ్డువచ్చిన తండ్రిని సైతం చితకబాది అన్నను హత్యచేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది.ఇటువంటి పరిస్థితులలో కుటుంబ సభ్యుల మధ్య ఆభద్రతాభావం పెరిగిపోయింది. నమ్మకాలు సడలిపోతున్నాయి. మొత్తంగా ఈ దారుణ మారణ సంఘటనలకు ఆది మూలం ఆర్థికం, వివాహేతర సంబంధాలు. వీటి నుండి సమాజాన్ని రక్షించుకోవాలి.మానవీయతను పెంచి పోషించాలి. విలువల రాహిత్యాన్ని నిరోధించాలి. వీటిని పెంపొందించాలంటేవిద్యా విధానాన్ని మెరుగుపరచాలి. విద్యలో అంతరాలను తొలగించాలి. కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. పాలకులు ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలించాలి. ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం పాటుపడాలి.నైతిక విలువలు పెంపొందించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియాను కట్టడి చేయాలి. మన దేశంలో 46 కోట్లమందికి పైగా సోషల్ మీడియా వినియోగదారులు ఉండటం ఆశ్చర్యకరం. చిన్నపిల్లలు ఉపయోగించకుండా చట్టాలు చేయాలి.అమానుషంగా ప్రవర్తించిన వారిని నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠినంగా శిక్షించాలి. మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలను ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అందకుండా చూడాలి. మానవత్వం పరిమళించే విధంగా విద్యార్థులలో ప్రజలలో అవగాహన తీసుకురావాలి. బలమైన చట్టాలు అమలు చేయాలి. పాఠశాల స్థాయిలోనే నైతిక విద్య, సామాజిక విలువలు, సహనశీలత గౌరవం వంటి అంశాలను బలంగా నేర్పించాలి. యువతకు ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలు కల్పించాలి. వృత్తి శిక్షణలలో స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి. మహిళలకు, చిన్నారులకు భద్రతా చర్యలు చేపట్టాలి. ఈ చర్యలు ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే కాకుండా ప్రతిపౌరుడు బాధ్యత తీసుకోవాలి. న్యాయం వేగవంతం కావాలి,నేరస్తులు శిక్షను పొందాలి. నేరం లేని సమాజం అందరి లక్ష్యం కావాలి. అప్పుడే సమాజం సస్యశ్యామలంగా అలారాడుతుంది. ●

# రైతులను కంటతడి పెట్టిస్తున్న ఉల్లి

ఎస్.కిష్టయ్య

ఉల్లిపాయ భారతీయ వంటలలో విడదీయలేని భాగం మాత్రమే కాదు, దేశ వ్యవసాయ వ్యవస్థలోనూ ఒక కీలకమైన ఆర్థిక పంట. దీని శక్తి మన వంటకాల్లో గులాబీ సుగంధంలా వినిపించినా, దీని వెనుక రైతుల చెమట, కష్టం, ఆశలూ అంతే తీవ్రంగా దాగిఉన్నాయి. ఈ విలువైన పంటను సమాజం గౌరవించేందుకు, రైతుకష్టాన్ని గుర్తించేందుకు, ఉల్లిపాయ మార్కెట్ సమస్యలపై చైతన్యాన్ని పెంచేందుకు జూన్ 27వ తేదీని జాతీయ ఉల్లిదినోత్సవంగా పాటిస్తున్నారు. ఈ దినోత్సవానికి అధికారిక కేంద్ర ప్రకటన లేకపోయినప్పటికీ, వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖలు, రైతు సంఘాలు ఈ దినాన్ని ప్రజల అవగాహన కోసం జరుపుకుంటున్నాయి. భారత దేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఉల్లి ఉత్పత్తిదారుగా నిలుస్తోంది. 2024–25 గణాంకాల ప్రకారం, దేశంలో సుమారు 25 నుండి 28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉల్లిపాయఉత్పత్తి జరుగుతోంది. ఇది ప్రపంచ ఉల్లిఉత్పత్తిలో సుమారు 22 శాతం. దేశ వ్యాప్తంగా 1.3మిలియన్ హెక్టార్లలో ఉల్లిసాగు సాగుతోంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు ఈ పంటలో అగ్రస్థానంలో ఉన్నాయి. ప్రత్యేకించి మహారాష్ట్ర ఒంటరిగా దేశ ఉత్పత్తిలో 38 శాతానికి పైగా వాటా కలిగిఉంది. ఉల్లి ఎగుమతులద్వారా దేశం వార్షికంగా 3,000 కోట్ల రూపాయల వరకు విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. ఉల్లిపాయలు ఆరోగ్య పరంగా కూడా అమూల్యమైనవి. వీటిలో విటమిన్ సి, బీ6, పొటాషియం, ఫ్లావనాయిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. జీర్ణ క్రియకు సహాయ పడటమే కాకుండా, క్యాన్సర్ కారకకణాల వ్యాప్తిని నిరోధించే శక్తికూడా కలిగి ఉంటాయని శాస్త్రీయంగా గుర్తించబడింది. ఈ పంట రైతుకు లాభం తీసుకురావాల్సింది. కానీ విపరీతంగా మారుతున్న మార్కెట్ ధోరణులు, నిల్వ సౌకర్యాల కొరత, రవాణా సమస్యలు, మధ్యవర్తుల నియంత్రణ లేక



పోవడం వలన రైతునష్టాల పాలవుతున్నారు. కొన్నిసార్లు కిలో ఉల్లిధర రూ.100 దాటినా, మరికొన్ని సందర్భాల్లో రూ.5కే విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. రైతులు ఎకరానికి రూ.6,000 నుండి రూ. 8,000 వరకు ఖర్చు పెట్టినా, మార్కెట్లో తమ ఉత్పత్తికి న్యాయమైన ధర పొందలేకపోతున్నారు. పంట నిల్వలు చేయలేని పరిస్థితుల వలన భారీగా నష్టం ఎదురవుతోంది. భారత దేశంలో ఉల్లి నిల్వ సామర్థ్యం సుమారు 35శాతానికి పరిమితమై ఉంది.మిగతా ఉత్పత్తి నిల్వల అజాగ్రత్త వల్ల పాడైపోతూ, మార్కెట్‌లో ధరలు ఒక్కసారిగా పడిపోవటానికి దారితీస్తోంది. ఇది రైతుకు పెద్ద నష్టంగా మారుతోంది. ప్రభుత్వాలు ధరల నియంత్రణ కోసం ఎగుమతులపై ఆంక్షలు విధించినా, అదే సమయంలో దిగుబడి సమయంలో రైతుకు మద్దతుగా నిలబడంలో వెనుకడుగు వేస్తున్నాయి. కనిష్ఠ మద్దతు ధర అమలులో ఉన్న అసమర్థత, గిడ్డంగుల కొరత, భద్రతా గనులలో క్రమం తప్పిన నిబంధనలు రైతు నిస్పృహకు మూలంగా మారాయి. ప్రజల పాత్ర కూడా ఇక్కడ కీలకం. మనం నిత్యం వినియోగించే ఉల్లిపాయలు ఎక్కడి నుంచి వస్తున్నాయో, రైతు పరిస్థితి ఏంటి అన్నదానిపై అవగాహన పెరగాలి. మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా రైతు బజార్ల ద్వారా కొనుగోలు చేయడం రైతుకు ఉపయోగ పడుతుంది. పౌరులుగా సామాజిక చైతన్యాన్ని పెంచేలా వ్యవహరించాలి. ఉల్లిధరల విషయంలో కొంత ఆత్మ నియంత్రణ పాటిస్తూ, రైతుదుస్థితిపై ప్రశ్నలు వేయగల సామర్థ్యం మనలో ఉండాలి. నూతన సాగు సాంకేతికతలపై శిక్షణశిబిరాలు, రైతుల సన్మానాలు, ఆరోగ్యావగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో పోషకాహారంపై ఉపన్యాసాలు, వంటల పోటీలు వంటి అనేక కార్యక్రమాల ద్వారా ఈ దినానికి ప్రాముఖ్యత ఇవ్వవచ్చు. ఇది కేవలం ఉల్లిపాయను గుర్తించే దినం కాదు ఇది వ్యవసాయ విధానాలపై పునరాలోచన చేసే అవకాశం. రైతు కన్నీటిని తుడిచే మార్గం. ఈ దేశ భవిష్యత్తు రైతుపైనే ఆధారపడి ఉంది. రైతు కన్నీటిలో మానవతా పరిమళం ఉంది. మనం నిత్యం తినే ఒక్క ఉల్లిపాయ వెనకున్న జీవనయానం తెలుసుకొని, రైతుల పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవాలి. రైతు శ్రమకు మనం తగిన గుర్తింపు ఇవ్వగలిగితేనే ఈ దినోత్సవానికి సార్థకత ఉంటుంది. ఇది కేవలం ఒక ఆహార పదార్థం పట్ల కాదు – ఒక జీవన వేదన పట్ల ఉదాత్తమైన భావోద్వేగం. ●

# ప్రైవేటు విద్య అంతా మిథ్యేనా?

డాక్టర్ మోటె చిరంజీవి

నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యతను నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి.స్కూల్‌లు ప్రారంభం అయ్యాయి. దోపిడిమొదలైంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని, యూనిఫామ్‌కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సుఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు పాఠశాల యాజమాన్యాలు.తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రుల కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెర తీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ.30 వేల నుంచి రూ.50వేలవరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ.60 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతో ఐఐటీ ఫౌండేషన్ అంటూ మరికొంతనొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి,వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తలిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నేడు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, దోపిడీ చేస్తూ అక్షరాలను వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. వీటిని నిరోధించాల్సిన అవసరం విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులు చైతన్యమై ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్ 6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి.సెక్షన్ 11 ప్రైవేటు యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి. సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత,వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీస్



బోర్డ్‌లో పెట్టాలని చట్టం చెబుతుంది. సెక్షన్ 12 ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు.విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతిప్రైవేటు యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ,ఎస్టీ, వికలాంగులకు, మైనారిటీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాగులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్ లేదా బి.ఈడీ అర్హత ఉండాలి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల టీచర్లు డీఎడ్‌లేదా బీఈడీ అర్హత ఉండి టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్ లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలో పాఠశాలల్లో 1000 చదరపు మీటర్లు. గ్రామీణ ఇతర ప్రాంతాల్లో 2000 చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. పాఠశాల పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతి పాఠశాలలో సలహాలు, సూచనలకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసిఇస్తే జరిమానా ఉంటుంది. అభం, శుభం తెలియని చిన్నారుల చేతికి స్కూల్ ఫీజుల రసీదులు ఇస్తున్నారు పాఠశాల యాజమాన్యం. మీ అమ్మ నాన్నఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యాజమాన్యానికి భారీ ఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరు నెల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రతా పారిశుద్ధం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీ ఉండి, గాలి వెలుతురు బాగా వచ్చేలా ఉండాలి.చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణపత్రం పొందాలి. ప్లే స్కూలు రోజుకు మూడు నుంచి నాలుగు గంటల్లోపు మాత్రమేనిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులతోనే బోధనఉండాలి. పిల్లలకు గాయాలైతే నట్లయితే ప్రథమ చికిత్స కిట్టు,చిన్న పిల్లలకు అవసరమైన టువంటి మందులు అందుబాటులో ఉండాలి.వైద్య నిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. ప్రవేశపత్రము,హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకుఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి. ప్లే స్కూల్‌కు తప్పనిసరిగా ప్లేస్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50శాతంతల్లులు, 25శాతం ఉపాధ్యాయులు, 25శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈ కమిటీని ఏటా మారుస్తుండాలి.ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. దీనికికూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం పలానా తరగతికి ఫలానా అమౌంట్ తీసుకోవాలని సూచించాలి. దానిప్రకారమే ప్రైవేటు పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి.అలా చేసినట్లయితే ప్రైవేటు పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ●

27-6Pg5.qxd:27-6Pg5.qxd 1/1/02 5:58 AM Page 1



# 'షాంఘై' ఉమ్మడి తీర్మానంపై సంతకానికి రాజ్‌నాథ్ 'నో'

## పహల్గాం దాడి గురించి లేకపోవడంపై అసంతృప్తి ప్రకటించిన రక్షణ మంత్రి




ఉగ్రవాదం విషయంలో తన దృఢ వైఖరిని, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని భారత్ మరోసారి నిష్కర్షగా చాటుకుంది. చైనాలోని కింగ్‌డావో నగరంలో గురువారం జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రవాద నిర్మూలన, ప్రాంతీయ భద్రత వంటి అంశాలపై రూపొందించిన ఉమ్మడి ప్రకటనలోని కొన్ని ప్రతిపాదనలు భారత ప్రయోజనాలకు, వైఖరికి విరుద్ధంగా ఉండటంతో, దానిపై సంతకం చేయడానికి భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నిరాకరించారు. ఆ ప్రతిపాదనల పత్రాలను పరిశీలిస్తూ పెన్ను పక్కనపెట్టేశారు. ఈ నిర్ణయం, ఉగ్రవాదంపై, ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ ఎంతటి కఠిన వైఖరిని అవలంబిస్తుందో ప్రపంచానికి స్పష్టం చేసింది. సమావేశానంతరం విడుదల చేయాలని భావించిన ఉమ్మడి ప్రకటన ముసాయిదాలో, ఇటీవలే జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి ప్రస్తావన లేకపోవడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. అదే సమయంలో, పాకిస్థాన్ పదేపదే ఆరోపిస్తున్న బలూచిస్థాన్‌లోని మిలిటెంట్ కార్యకలాపాల గురించి పరోక్షంగా ప్రస్తావించే ప్రయత్నాలు జరిగాయని, దీనిని భారత్ తీవ్రంగా వ్యతిరేకించిందని సమాచారం. ఉగ్రవాద అంశంపై సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, చివరికి ఎస్‌సిఒ ఎలాంటి ఉమ్మడి ప్రకటనను జారీ చేయకుండానే సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో చైనా, రష్యా, పాకిస్థాన్‌తో పాటు ఎస్సీఓలోని పది సభ్య దేశాల రక్షణ మంత్రులు పాల్గొన్నారు. సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని తమ ప్రభుత్వ విధానంలో భాగంగా మార్చుకుని, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ, వారికి శిక్షణనిస్తున్నాయని పరోక్షంగా పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ, ఇది పాకిస్థాన్ ప్రేరేపిత [illegible] ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న శక్తులను ఎస్‌సీఓ సమష్టిగా నిలదీయాలి. శాంతి, శ్రేయస్సు అనేవి ఉగ్రవాదంతో కలిసి మనుగడ సాగించలేవని ఆయన ఉద్ఘాటించారు. ఉగ్రవాద చర్యలు ఎక్కడ, ఎవరు, ఏ ఉద్దేశంతో చేసినా అవి నేరపూరితమైనవేనని, వాటిని సమర్థించ రాదని ఆయన పిలుపునిచ్చారు.

ఈ చైనా పర్య టనలో భాగంగా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సైనిక హాట్‌లైన్‌ను పునరుద్ధరించడం సహాపలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. గల్వాన్‌లోయలో ఘర్షణల అనంతరం భారత రక్షణ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే ప్రథమం కావడం గమనార్హం.




## ఇరాన్ అణుకేంద్రాలు పూర్తిగా ధ్వంసమే: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 26:** ఇరాన్ అణుకేంద్రాలపై తాము దాడి చేశాక ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు చెందిన ఏజెంట్లు అక్కడికి వెళ్లి పరిశీలించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అగ్రరాజ్య దాడుల్లో ఇరాన్‌కు ఊహించినంత నష్టం జరగలేదంటూ.. పెంటగాన్‌ను ఉటంకిస్తూ కథనాలు వెలువడిన నేపథ్యంలో ఆయన ఈవిధంగా స్పందించారు. ట్రంప్ నాటో సదస్సులో మాట్లాడుతూ 'మీకు తెలుసా వాళ్ల (ఇజ్రాయెల్) మనుషులు అక్కడికి వెళ్లి పరిశీలించి పూర్తిగా ధ్వంసమైనట్లు తెలిపారు. ఇప్పుడు ఇజ్రాయెల్ దానిపై ఓ నివేదిక తయారుచేస్తోంది. పూర్తిగా ధ్వంసమైందని వారు చెప్పడంతోపాటు.. నేను కూడా నమ్ముతున్నాను.. ఏదీ మిగిలే అవకాశం లేదు' అని ఫోర్డో కేంద్రం గురించి పేర్కొన్నారు.

**ఆ కేంద్రాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి : సిఐఎ**

ఇరాన్‌లోని అణు కేంద్రాలు అమెరికా దాడిలో తీవ్రంగా దెబ్బతిన్నాయని సిఐఎ కూడా ధ్రువీకరించింది. ఈ మేరకు దాని డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. అక్కడి కేంద్రాలు ధ్వంసం కావడం వల్ల చాలాకాలం వరకు అవి కోలుకొనే పరిస్థితి లేదన్నారు. వీటి పునర్ నిర్మాణానికి కొన్నేళ్ల సమయం పడుతుందన్నారు. 'ఇటీవల జరిగిన దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమం తీవ్రంగా దెబ్బతిన్నట్లు నమ్మకమైన ఇంటెలిజెన్స్ విభాగం ఒకటి వెల్లడించింది. మరిన్ని వివరాలను మేం సేకరించి పాలకులకు అందిస్తాం. దీంతోపాటు అమెరికా ప్రజలకు కూడా తెలియజేస్తాం. జాతీయ ప్రాధాన్యం ఉన్న అంశం కావడంతో పూర్తిగా పారదర్శకంగా వ్యవహరిస్తాం' అని సిఐఎ పేర్కొంది.

మరోవైపు బుధవారం ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ కూడా అణు కేంద్రాలు దెబ్బతిన్న విషయాన్ని అంగీకరించారు. కాకపోతే.. పూర్తి వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. అమెరికాతోపాటు ఇజ్రాయెల్ కూడా పదేపదే దాడులు చేయడంతో తీవ్రంగా విధ్వంసం జరిగిందన్నారు. మరోవైపు న్యూయార్క్ టైమ్స్, సిఎన్‌ఎన్ మాత్రం పెంటగాన్ నివేదికను ఉటంకిస్తూ.. అమెరికా దాడులు ఇరాన్ అణుకేంద్రాలపై పెద్దగా ప్రభావం చూపలేదని పేర్కొన్నాయి. దీనికితోడు టెహ్రాన్ మరికొన్ని నెలల్లోనే పూర్తిస్థాయిలో యురేనియం శుద్ధి చేపట్టే అవకాశం ఉందని వెల్లడించాయి,



## ఇజ్రాయెల్‌పై విజయం మాదే

### ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ వెల్లడి

**టెహ్రాన్,జూన్ 26:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ విజయం సాధించిందని, అమెరికాను కూడా చావుదెబ్బ తీశామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌ను నేరుగా ప్రస్తావించకుండా, "మోసపూరిత జియోనిస్ట్ పాలన" అంటూ సంబోధించారు. ఎంత గందరగోళం సృష్టించినా, ఎన్ని ప్రకటనలు చేసినా, జియోనిస్ట్ పాలన ఆచరణాత్మకంగా ఇస్లామిక్ రిపబ్లిక్ దెబ్బలకు చిత్తయి, నలిగిపోయిందని ఖమేనీ ఒక పోస్టులో పేర్కొన్నారు. దేశ ప్రజలకు ఈ విజయం పట్ల అభినందనలు అంటూ పోస్టుచేశారు. ఆ వెంటనే అమెరికాను లక్ష్యంగా చేసుకుని మరో పోస్ట్ చేశారు."మన ప్రియమైన ఇరాన్ అమెరికాప్రభుత్వంపై సాధించిన విజయానికి నా అభినందనలు. జియోనిస్ట్ పాలన పూర్తిగా నాశనమవుతుందని భావించిన అమెరికా ప్రభుత్వం, దానిని కాపాడేందుకే నేరుగా యుద్ధంలోకి దిగింది. కానీ ఏమీ సాధించలేకపోయింది" అని ఖమేనీ అన్నారు. గల్ఫ్‌లో మోహరించిన అమెరికా దళాలపై ఇరాన్ ప్రతీకార దాడిని కూడా ఖమేనీ ప్రస్తావించారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ అమెరికా చెంప చెళ్లుమనిపించింది. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా స్థావరాల్లో ఒకటైన అల్ ఉదీద్ వైమానిక స్థావరంపై దాడి చేసి నష్టం కలిగించింది" అని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని కీలకమైన అమెరికా కేంద్రాలను ఇస్లామిక్ రిపబ్లిక్ చేరుకోగలగడం, అవసరమని భావించినప్పుడల్లా చర్యలు తీసుకోగలగడం ఒక ముఖ్యమైన విషయం.

## 15 యేళ్ల కాపురం తర్వాత ప్రియుడితో వివాహంచేసిన భర్త!

**కాన్పూర్,జూన్ 26:** పదిహేనేళ్ల కాపురంచేసి యుక్తవయసు పిల్లలు ఉన్నతర్వాత భార్యకు ఉన్న అక్రమసంబంధం తెలుసుకున్న భర్త ప్రియుడితో వివాహం జరిపించిన సంఘటన కాన్పూర్ సమీపగ్రామంలో జరిగింది. భగ్గనివాడ గ్రామ పెద్ద జై చంద్ తెలిపిన ప్రకారం, యోగేష్ తివారీ (40) అనే దినసరి కూలీకి, ఔరంగాపూర్ సంభికి చెందిన కృపా శంకర్ మిశ్రా కుమార్తె సోని (30)తో 2010లో వివాహమైంది. వీరికి 12 ఏళ్ల కుమారుడు కూడా ఉన్నాడు. అయితే, కన్నౌజ్‌కు చెందిన వికాస్ ద్వివేది (35) అనే వ్యక్తితో సోనికి కొంతకాలంగా వివాహేతర సంబంధంకొనసాగుతోంది. ఈవిషయంపై దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇటీవల సోని తన పుట్టింటికి వెళ్లి, సోమవారం తిరిగి భర్త ఇంటికి వచ్చింది. అదే రోజు వికాస్ కూడా వారి గ్రామానికి రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగామారింది. వికాస్‌ను గమనించిన యోగేష్, వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాడు.మొదట వికాస్ అక్కడి నుంచి పారిపోయినప్పటికీ, యోగేష్ తన భార్య ఇష్టాన్ని గుర్తించి, వికాస్‌ను తిరిగి రమ్మని కోరాడు. అనంతరం, గ్రామ పెద్దల సమక్షంలో ఒక పంచాయితీ నిర్వహించారు. ఈ పంచాయితీలో, సోని తన కొత్త వివాహానికి లిఖిత పూర్వకంగాఅంగీకారం తెలుపుతూ, యోగేష్‌తో ఉన్న 15 ఏళ్ల వైవాహిక బంధానికి ముగింపు పలికింది. దీంతో, యోగేష్ స్వయంగా తిస్తి పోలీస్ పోస్ట్ సమీపంలోని ఒక ఆలయంలో సోని, వికాస్‌ల వివాహాన్ని పోలీసు అధికారులు మరియు గ్రామస్థుల సమక్షంలో జరిపించాడు.

## అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం బ్లాక్‌బాక్స్, వాయిస్‌రికార్డర్ డేటా డౌన్‌లోడ్!



**న్యూఢిల్లీ,జూన్ 26:** అహ్మదాబాద్‌లో ఇటీవల చోటు చేసుకున్న విమాన ప్రమాదానికి సంబంధించిన దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి చెందిన బ్లాక్‌బాక్స్‌లలోని సమాచారాన్ని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) విజయవంతంగా డౌన్‌లోడ్ చేసింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. ఈ డేటా విశ్లేషణ ద్వారా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను కచ్చితంగా అంచనా వేయడానికి వీలవుతుందని అధికారులు భావిస్తున్నారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన విషయం తెలిసిందే.

ఈ దుర్ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికులు, సిబ్బందిలో ఒక్కరు మినహా మిగిలిన 241 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానం ఒక మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అక్కడ కూడా పలువురు మరణించారు. గుజరాత్ ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 270 దాటింది. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు జూన్ 13న ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ నేతృత్వంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అదేరోజున ప్రమాద స్థలంలో విమానం యొక్క పైకప్పు భాగంలో కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డేటారికార్డర్ (ఎఫ్‌డిఆర్)లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం, ఈ బ్లాక్‌బాక్స్‌లను అత్యంత భద్రత నడుమ ఢిల్లీలోని ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. పౌర విమానయాన శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, జూన్ 24 నుంచి ఏఏఐబీ సాంకేతిక బృందం బ్లాక్‌బాక్స్‌ల నుంచి డేటాను వెలికితీసే ప్రక్రియను ప్రారంభించింది. "విమానం ముందు భాగంలో ఉండే బ్లాక్‌బాక్స్ నుంచి క్రాష్ ప్రొటెక్షన్ మాడ్యూల్ (సీపీఎం)ను సురక్షితంగా వేరు చేశాం.

జూన్ 25న మెమొరీ మాడ్యూల్‌ను విజయవంతంగా యాక్సెస్ చేసి, అందులోని డేటాను ఏఏఐబీ ల్యాబ్‌లో డౌన్‌లోడ్ చేయడం జరిగిందని మంత్రిత్వ శాఖ వివరించింది. ప్రస్తుతం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, ఫ్లైట్ డేటా రికార్డర్‌లలోని సమాచారం విశ్లేషణ కొనసాగుతోందని, ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాద సమయంలో అసలేం జరిగిందో స్పష్టంగా తెలుస్తుందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను గుర్తించేందుకు ఈ విశ్లేషణ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని పౌర విమానయానశాఖ వెల్లడించింది.

## ఇరాన్‌పై దాడులపట్ల సోనియా తీవ్రనిరసన



**న్యూఢిల్లీ,జూన్ 26:** ఇరాన్‌పై అమెరికా జరిపిన దాడుల పట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సిపిపి) అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ భూభాగంపై జరిగిన ఈ బాంబు దాడులను, ప్రణాళికాబద్ధమైన హత్యలను భారత జాతీయ కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందని ఆమె స్పష్టం చేశారు. అమెరికా దాడులు యుద్ధాన్ని మరింత రెచ్చగొట్టే ప్రమాదం ఉందని సోనియా గాంధీ హెచ్చరించారు.ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ తీసుకున్న అమానవీయ చర్యలతో ఈ సైనిక చర్యను పోలుస్తూ, అక్కడ అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకున్నట్లే, ఇరాన్‌లోని ఈ దాడి కూడా సాధారణ ప్రజల జీవితాలను, ప్రాంతీయ స్థిరత్వాన్ని ప్రమాదంలో పడేస్తోందని ఆమె అన్నారు.

ఇటువంటి హింసా త్మక చర్యలు మానవత్వానికి వ్యతిరేకం కావడమే కాకుండా, ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ప్రయత్నాలనుకూడా బలహీనపరుస్తాయని కాంగ్రెస్ నాయకురాలు నొక్కిచెప్పారు. అంతకు ముందు, సోనియా గాంధీ ఆంగ్ల దినపత్రికలో ఇరాన్‌పై దాడులను ఖండిస్తూ ఒక వ్యాసం రాశారు. తనవ్యాసంలో ఆమె అమెరికా, ఇజ్రాయెల్ విధానాలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తారు. ఇజ్రాయెల్ స్వయంగా అణ్వాయుధ శక్తిగా ఉన్నప్పుడు, అణ్వాయుధాలు లేని ఇరాన్‌ను నిరంతరం లక్ష్యంగా చేసుకోవడానికి నైతిక ప్రాతిపదిక ఏమిటని ఆమె ప్రశ్నించారు.

ఇది ఇజ్రాయెల్ ద్వంద్వ ప్రమాణం అని ఆమె పేర్కొన్నారు. ఇటువంటి చర్య ప్రాంతీయ శాంతికి ప్రమాదం కలిగించడమే కాకుండా, అంతర్జాతీయ విశ్వాసం, సమతుల్యతను కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని సోనియా గాంధీ అన్నారు. భారత్ మౌనం ప్రమాదకరం ట్రంప్ యూటర్న్ నిరాశపరిచింద న్నారు. ఇరాన్ ఏళ్లుగా భారతదేశానికి విశ్వస నీయమైన, చారిత్రక మిత్రదేశమని, అటువంటి సమయంలో భారత దేశ మౌనం ఆందోళన, బాధ రెండింటికీ కారణమని సోనియా గాంధీ తన వ్యాసంలో స్పష్టంగా రాశారు. గాజాలో జరిగిన విధ్వంసం పైనా, ఇప్పుడు ఇరాన్‌లో జరుగుతున్న దాని పైనా భారతదేశం బాధ్యతాయుతమైన, స్పష్టమైన, ధైర్యమైన గొంతుతో మాట్లాడాలని ఆమె అన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై కూడా ఆమె తీవ్రమైన వ్యాఖ్య చేశారు.

ట్రంప్ స్వయంగా అమెరికా అంతులేని యుద్ధాలు, సైనికపారిశ్రామిక లాబీని విమర్శించేవారని, కానీ ఇప్పుడు ఆయనా అదే మార్గంలో వెళ్తున్నారని రాశారు. ఇరాక్‌పై దాడి తప్పుడు ఆరోపణల ఆధారంగా జరిగిందని, అక్కడ సామూహిక విధ్వంసక ఆయుధాలు ఉన్నాయని చెప్పారని, అవి ఎన్నడూ కనుగొన బడలేదని ట్రంప్ స్వయంగా చాలాసార్లు చెప్పిన విషయాన్ని కూడా ఆమె గుర్తుచేశారు. ఇటువంటి హింసాత్మక చర్యలు ప్రపంచ శాంతి స్థాపన ప్రయత్నాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయని కాంగ్రెస్ నాయకురాలు ఉద్ఘాటించారు.

## తుల్‌బుల్ నేవిగేషన్‌ప్రాజెక్టుతో మరిన్ని సింధుజలాలు!



**న్యూఢిల్లీ,జూన్ 26:** పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో సంబంధాలు క్షీణిస్తున్న తరుణంలో సింధూ జలాల ఒప్పందంపై భారత్ పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న తుల్‌బుల్ నావిగేషన్ ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి, పశ్చిమంగా ప్రవహించే నదుల నీటిని మరింత సమర్థంగా వినియోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పాకిస్థాన్‌కు నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, తుల్‌బుల్ ప్రాజెక్టు పునరుద్ధరణ చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ తయారీ పనులు జరుగుతున్నాయని, ఏడాదిలోగా ఇది పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. జీలం నదిపై (ఉలర్‌సరస్సు వద్ద) నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే నీటి రవాణాకు, నిల్వకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు. పశ్చిమ దిశగా ప్రవహించే సింధు, జీలం, చీనాబ్ నదుల జలాల్లో భారత్‌కు ఉన్న వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి అనేక ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. వీటిలో భాగంగా, ఈ నదుల్లో ఒకదాని నుంచి కొంత నీటిని పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. భారత్, పాకిస్థాన్ మధ్య 1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందం ప్రకారం, పశ్చిమంగా ప్రవహించే సింధు, దాని ఉపనదులైన చీనాబ్, జీలం నదులపై భారత్‌కు కొన్ని పరిమిత హక్కులు మాత్రమే ఉన్నాయి.

ఈ నదీ వ్యవస్థలోని మొత్తం నీటిలో దాదాపు 20 శాతం భారత్, 80 శాతం పాకిస్థాన్ వినియోగించుకునేలా ఒప్పందం జరిగింది. అయితే, ఈ నదులపై భారత్‌కు కేటాయించిన నీటిని పూర్తిస్థాయిలో నిల్వ చేసుకునే సామర్థ్యం తక్కువగా ఉండటం ఒక సవాలుగా మారిందని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో అధికంగా వచ్చే నీటిని నిల్వ చేసుకోలేకపోవడం వల్ల ఆ నీరు దిగువన ఉన్న పాకిస్థాన్‌కు తరలిపోతోందని వారు పేర్కొన్నారు. గతంలో, ఈ ఒప్పందం అమలు వల్ల వరదల సమయంలో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రస్తుతం రిజర్వాయర్ల నిర్వహణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆ అధికారి వివరించారు. పాకిస్థాన్ తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, కిషన్‌గంగ జల విద్యుత్ ప్రాజెక్టును భారత్ విజయవంతంగా పూర్తి చేసింది. అదేవిధంగా, రాట్లే జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

## మెక్సికోలో కాల్పులు

### 12 మంది మృతి, మరో 20 మందికి గాయాలు

**మెక్సికో, జూన్ 26:** మెక్సికో గ్వానాజువాటో రాష్ట్రంలో ఇరాపుయాటో నగరంలో జరిగిన వేడుకల్లో ఓ వ్యక్తి విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 12 మంది మరణించారు. బాప్టిస్ట్ సెయింట్ జాన్ జన్మదినం సందర్భంగా బుధవారం అర్థరాత్రి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఓ వ్యక్తి అకస్మాత్తుగా కాల్పుల జరిపాడు. ఆ క్రమంలో ప్రజలంతా భయాందోళనతో పరుగులు తీశారు. అందుకు సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనలో మరో 20 మంది గాయపడ్డారని పోలీసు ఉన్నతాధికారి చెప్పారు. బాధితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

ఈ కాల్పుల ఘటనపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడయా షీన్‌బామ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతుందన్నారు. మరో వైపు.. ఇదే రాష్ట్రంలో శాన్‌బార్టోలో డి బెర్రియోస్‌లోని క్యాథలిక్ చర్చిలో గత నెలలో ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. గ్వానాజువాటో రాష్ట్రం.. మెక్సికోకు వాయువ్య ప్రాంతంలో ఉండి. దేశంలోని అత్యధిక నేరాలు జరిగే రాష్ట్రాల్లో ఇది ఒకటి.


ఈ రాష్ట్రంలో పలు గ్రూప్‌లు ఆధిపత్యం కోసం నిరంతరం ఘర్షణలకు దిగుతాయి. ఆ క్రమంలో ఈ యేడాది ఇప్పటివరకు 1,435 మంది మరణించారు. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే.. ఇది రెట్టింపు అని ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

## తీర్పుల సమయంలో స్వతంత్రంగా ఆలోచించాలి

### న్యాయమూర్తులకు సుప్రీం చీఫ్‌జస్టిస్ సూచనలు

**న్యూఢిల్లీ,జూన్ 26:** పౌరులహక్కులు, రాజ్యాంగ విలువలకు న్యాయమూర్తులు సంరక్షకులని సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పేర్కొన్నారు. తీర్పు వెలువరించేటపుడు స్వతంత్రంగా ఆలోచించాలని న్యాయమూర్తులకు సూచించారు. తీర్పుపై ప్రజలు ఏమనుకుంటారనే విషయం పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు చేసే వ్యాఖ్యలు కోర్టు తీర్పులపై ప్రభావం చూపకూడదన్నారు. ఈమేరకు తన స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతిలో నిన్న జరిగిన సన్మాన సభలో సిజెఐ జస్టిస్ బి.ఆర్. గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత దేశంలో రాజ్యాంగమే అత్యున్నతమని, ప్రజాస్వామ్యంలోని మూడు ప్రధాన అంగాలైన కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలు రాజ్యాంగానికి లోబడే పనిచేస్తాయని జస్టిస్ బి.ఆర్. గవాయ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌కు రాజ్యాంగాన్ని సవరించే అధికారం ఉన్నప్పటికీ, దాని మౌలిక స్వరూపాన్ని మార్చలేదని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు. చాలామందిపార్లమెంటే అత్యున్నతమైనదని భావిస్తారని, కానీ తన అభిప్రాయం ప్రకారం భారత రాజ్యాంగమే సర్వోన్నతమని జస్టిస్ గవాయ్ చెప్పారు. ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థలలో ఏది గొప్పదనే చర్చ ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, ఈ మూడు వ్యవస్థలూ రాజ్యాంగం నిర్దేశించిన పరిధిలోనే పనిచేస్తాయని ఆయన వివరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చినంత మాత్రాన ఒక న్యాయమూర్తి స్వతంత్రుడైపోరని సిజెఐ అభిప్రాయపడ్డారు. "పౌరుల హక్కులు, రాజ్యాంగ విలువలు, సూత్రాలకు తాము సంరక్షకులమనే విషయాన్ని న్యాయమూర్తులు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మాకు కేవలం అధికారమే కాదు, బాధ్యత కూడా ఉంది," అని ఆయన నొక్కి చెప్పారు. తాను ఎప్పుడూ తన తీర్పులు, పని ద్వారానే మాట్లాడతానని, రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులకు కట్టుబడిఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. "బుల్డోజర్ చర్యలకు" వ్యతిరేకంగా తాను ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ, నివాసం పొందే హక్కు అత్యున్నతమైనదని పేర్కొన్నారు. తాను ఆర్కిటెక్ట్ కావాలనుకున్నప్ప టికీ, తన తండ్రి కోరిక మేరకు న్యాయవాది వృత్తిని ఎంచుకున్నానని జస్టిస్ గవాయ్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## లక్షలాది శరణార్థి దరఖాస్తుల తిరస్కరణకు అమెరికా సిద్ధం



**వాషింగ్టన్, జూన్ 26:** వలసదారులపై మరింత కఠిన చర్యలకు ట్రంప్ కార్యవర్గం సిద్ధమవుతోంది. దీనిలో భాగంగా లక్షలాది శరణార్థి దరఖాస్తులను తిరస్కరించి వారిని వేగంగా దేశం బయటకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరి కాకు వచ్చి రక్షణ పొందే వలసదారులను అడ్డుకొనేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సిఎన్‌ఎన్ కథనంలో వెల్లడించింది. ఇప్పటికే వలసదారులను పెద్ద సంఖ్యలో అరెస్టు చేయాలన్న లక్ష్యాలను చేరుకోలేక అమెరికా ఫెడరల్ అధికారులు ఒత్తిడితో ఉన్నారు. దీంతో మరింత మందిని డిపోర్టేషన్ పరిధిలోకి తీసుకొచ్చేందుకు ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించి ఆశ్రయం కోసం దరఖాస్తుల చేసుకొన్న వారిని ఈ కొత్త నిబంధనల్లో లక్ష్యంగా చేసుకొనే అవకాశాలున్నాయి. వారి కేసులను త్వరగా మూసివేసి.. బహిష్కరణ పరిధిలోకి తీసుకురావాలన్నది ప్రణాళికంగా సిఎన్‌ఎన్ పేర్కొంది. దీంతో లక్షల మంది శరణార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత పదేళ్లలో అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రెంట్ సర్వీసెస్, యుఎస్‌సిఐఎస్‌ను ఆశ్రయం కోరిన వారిలో కనీసం 25శాతం అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారు. ఈ విషయాన్ని 2023 ఫెడరల్ రిపోర్టు వెల్లడించింది. స్వదేశాల్లో అణచివేత, హింసకు గురైనవారు అమెరికా చట్టప్రకారం ఆశ్రయం కోరవచ్చు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా దక్షిణ సరిహద్దుల నుంచి వచ్చి ఆశ్రయం కోరేవారిని పూర్తిగా అడ్డుకున్నారు. ప్రస్తుతం అమెరికా ఏజెన్సీల వద్ద 14.5 లక్షల మంది శరణార్థుల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.

27-6Pg6exHMNWJQE.qxd:27-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:42 AM Page 1



# జగన్ పైశాచికానందానికి ఆరేళ్లు : హోం మంత్రి అనిత

## - పరామర్శల పేరుతో విధ్వంసం సృష్టిస్తున్నారు



**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఐదేళ్ళ పాటు విధ్వంసం,నిర్బంధాలు,అక్రమ కేసులు, అణచివేతలు, కూల్చివేతలే ఎజెండాగా ఎమర్జెన్సీని తలపించేలా పాలించిన వైకాపా అధ్యక్షుడు జగన్ ఉండవల్లి లోని ప్రజావేదికను కూల్చేసి పైశాచిక ఆనందం పొంది జూన్ 25కి సరిగ్గా ఆరేళ్ళయ్యిందని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడ ఇవ్వకుండా,పులివెందుల ఎంఎల్ఏ స్థానానికే పరిమితం చేసినా అదే విధ్వంసక పంథాను అనుసరిస్తున్నారని మండిపడ్డారు. 'ఇక్కడున్నది కూటమి ప్రభుత్వం.మీ ఆటలు సాగవ్.తగిన మూల్యం చెల్లించక తప్పదు.వైకాపా మూకలు జాగ్రత్తగా ఉంటే మంచిది'అని హెచ్చరించారు. ఆమె బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రూ.8 కోట్లతో నిర్మించిన ప్రజావేదికలో 2014-19 మధ్య అనేక సమావేశాలు,కార్యక్రమాలు జరిగాయి. జగన్ 2019 జూన్ 25న అక్కడ కలెక్టర్ల సదస్సు పెట్టి,సాయంత్రానికి కూల్చేయించి పైశాచిక ఆనందం పొందారు. జగన్ అధికారంలో ఉన్న ఐదేళూ ్ళ అమరావతి విధ్వంసానికి పోలవరాన్ని నాశనం చేసేందుకు కంకణం కట్టుకుని, విద్వేషానికి,విధ్వంసాలకు బ్రాండ్ అంబాసిడర్‌లా వ్యవహరించారే తప్ప,ఏనాడూ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించుకోలేదు'అని ఆమె ఆరోపించారు.'బెట్టింగ్‌లలో డబ్బులు కోల్పోయి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తికి సంవత్సరం తర్వాత విగ్రహం ప్రారంభించేందుకు వెళుతూ జగన్ ముగ్గురి ప్రాణాలు తీశారు. అది సన్నటి దారి అని, ఎక్కువ జనాన్ని సమీకరిస్తే ఇబ్బంది ఎదురవుతుందని రక్షణ కల్పించలేమని పోలీసులు చెప్పినా పెడచెవిన పెట్టారు'అని ధ్వజమెత్తారు. అనిత తిట్లశాఖ మంత్రిగా మారారంటూ వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యల గురించి విలేకర్లు ప్రస్తావించగా...ఆయన గతంలో 'నోటీ'పారుదల శాఖ మంత్రిగా పేరుపడ్డారు. ఆయన గురించి మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేను'అని అనిత బదులిచ్చారు. ప్రజల్ని ఐదేళ్ళు పీడించి ఇప్పుడు నీతి కబుర్లు చెబుతున్నారన్నారు.ఐదేళ్ళ పాలనలో జగన్ బయటకు వస్తే పరదాలు కట్టేసి,చెట్లు నరికేసి, షాపులు మూసేసి...టిడిపి నాయకుల్ని గృహ నిర్బంధంలో పెట్టేసి నానా అరాచకం సృష్టించారు. అప్పటి మంత్రులు,ఎంఎల్ఏలతో ప్రతిపక్ష నాయకుల్ని బూతులు తిట్టించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుతో కన్నీరు పెట్టించారు. అలాంటి జగన్,ఆయన మనుషులు ఇప్పుడు బయటకొచ్చి నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది' అని అనిత మండిపడ్డారు. పరామర్శల పేరుతో జగన్ వైకాపా మూకల్ని రోడ్డు పైకి తెచ్చి బలప్రదర్శన, విధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.

# దుర్గమ్మకు ఆలయ ఇఓ తొలి సారె

## - ఆషాఢం సారె సమర్పించిన హోంమంత్రి



**ఇంద్రకీలాద్రి, జూన్ 26, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాడమాసం తొలిరోజు గురువారం ఆలయ ఈవో వికె శీనా నాయక్ దంపతులు తొలి సారె అందించారు. అలాగే రాష్ట్ర హోమ్‌మంత్రి వి అనిత ఆషాడం సారె సమర్పణకు రాగా, ఆలయ ఈవో వికె శీనా నాయక్ మంగళవాయిధ్యములు, వేదమంత్రాల నడుమ స్వాగతించగా హోమ్ మంత్రి అనిత ఆషాడం సారె సమర్పించారు. వీరికి వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్ధప్రసాదాలను అందించారు. ఈ తొలి ఆషాడం సారె సమర్పణలో ప్రధాన అర్చకులు ఎల్ దుర్గాప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్ రంగారావు, ఏఈవో'లు బి వెంకటరెడ్డి, ఎన్ రమేష్‌బాబు, ఎం తిరుమలరావు, శ్రీనివాస్, కె. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. కనకదుర్గమ్మకు సారె సమర్పించే భక్త బృందాలవారు ముందస్తుగా తమ వివరాలు తెలిపి నమోదు చేసుకోవాలని వివరించారు.

**- మహిమాన్విత వారాహి నవరాత్రులు తొలిరోజు :** దుర్గమ్మవారి ఆలయంలో గురువారం నుండి జూలై 04 వరకు నిర్వహించనున్న వారాహీ నవరాత్రి వేడుకలు తొలిరోజున ఆలయ ఈవో వికె శీనా నాయక్ దంపతులు పూజాధికాలలో పాల్గొన్నారు.

**- ధర్మపదంలో నృత్యోత్సవం :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మహారాజ గోపురంలో ధర్మపదం వేదికపై జగన్మాత సన్నిధిలో హైదరాబాద్‌కు చెందిన శ్రీ అభినయ కూచిపూడి అకాడమి విద్యార్ధులు భక్తి శ్రద్దలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి నిర్వహించిన నృత్యకళార్చనలో నృత్యాచార్యణి ఊర్వశి సతీష్ ఆధ్వర్యంలో 20మంది విద్యార్ధులు పలు భక్తి కీర్తనలకు నర్తించి, దుర్గమ్మకు తమ నృత్య నీరాజనాలు అందచేశారు.

# నకిలీ ఇ స్టాంపుల కుంభకోణంలో వైఎస్సార్సీ కుట్ర

## కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ధ్వజం

**అనంతపురం, జూన్ 26, (ప్రభాతవార్త బ్యూరో)** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో నకిలీ ఈ స్టాంప్స్ సృష్టించిన స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏజెన్సీని రాష్ట్రస్థాయిలో కర్నూలుకు చెందిన వైసిపి వారు తీసుకున్నారు అని , ఈ కుట్ర వెనక వైసీపీ వారి భాగస్వామ్యం కూడా ఉంటుందని కళ్యాణ్ దుర్గం శాసనసభ్యుడుఅమిలినేని సురేంద్రబాబు అనుమాన వ్యక్తం చేశారు. వైసీపీకి చెందిన మాజీ ఎంపీ తలారి రంగయ్య కు పది రోజులు ముందే నకిలీ ఈస్ట్ స్టాంపులు వ్యవహారం తెలిసిందంటే ఈ కుట్ర వెనక ఆయన హస్తం కూడా ఉంటుందని, కళ్యాణ్ దుర్గం లో అభివృద్ధిని అడ్డుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు వైసీపీ దిగుతోందని, నకిలీ ఈ స్టాంపుల విషయంలో ఏ లాంటి విచారం చేపట్టాలన్నది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఆయన వెల్లడించారు. ఎస్సార్ ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ 26 సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తోందని అనవసరంగా బురదజల్లే ప్రయత్నం వైసీపీ చేస్తోందని ఆయన విమర్శించారు. గురువారం అనంతపురం రహదారులు భవనాలు శాఖ అతిథి గృహంలో కళ్యాణదుర్గం టీడీపీ సీనియర్ నాయకులు రామ్మోహన్ చౌదరి, మల్లికార్జునప్ప తదితరుల తో కలసి ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ స్టాంపుల ఆరోపణలపై ఎమ్మెల్యే సురేంద్రబాబు మాటల్లోనే.. ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదు. ఈ స్టాంప్ కుంభకోణంలో భాగస్వాములు అందరిని బయటకు తీయిస్తాం. ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకుని వ్యాపారాలు చేయలేదు. వ్యాపారాలు చేసిన తరువాత ప్రజాసేవ చేస్తూ రాజకీయాల్లోకి వచ్చాను ముందుగా ఈ విషయటంలో ఆరోపణలు చేస్తున్న ప్రతి ఒక్కరు గమనించాలి. స్టాంపులు స్కామ్ జరిగిందన్నది నిజం.. ఈ విషయాన్ని ఎస్సార్సీ కంపెనీ బయట పెట్టె వరకు ఎవరికీ తెలియదు. మేము బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్నాం కాబట్టి.. మాలో ఎలాంటి తప్పు లేదు కాబట్టి దీన్ని మేము బయటపెట్టాము.. మేము తప్పు చేసుంటే ఎందుకు దీని గురించి ఇంత ఓపెన్ గా మాట్లాడుతాము.యర్రప్ప ఆలియాస్ మీ సేవా బాబు గవర్నర్, లోకేష్, నాతో ఫోటోలు దిగటం తప్పు అయితే.. మే నాయకుడు జగన్ పై 11 ఈడీ కేసులు ఉండి 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులతో ఫోటోలు దిగుతాడు తప్పు కాదా, నువ్వెళ్ళి ఆయనతో ఫోటోలు దిగితావ్ మరి తప్పు కాదా.యర్రప్ప మా పార్టీ కార్యకర్త కాదని మేము ఎక్కడ చెప్పలేదు.. మా పార్టీ కార్యకర్త కాబట్టే ఫోటో దిగాడు.

# గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరగడం దురదృష్టకరం: ఈగిల్ విభాగాధిపతి ఆకె రవికృష్ణ

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:**యువత బంగారు భవిష్యత్తు చేజేతులా నాశనం అయ్యే దిశలో గంజాయి, డ్రగ్స్ వినియోగం నానాటికీ పెరిగిపోతుందని ఈగల్ విభాగాధిపతి,.ఐపిఎస్ అధికారి ఆకె రవికృష్ణమాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా ఆకే రవికృష్ణతో ప్రత్యేక ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. ప్రధానంగా యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్ధాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం వాటిని నిర్మూలించేందుకు డ్రగ్స్ వద్దు బ్రో ఖి లాంటి ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా రాష్ట్రాన్ని మార్చేందుకు రూపొందించినఈగల్‌ఖి వ్యవస్థ మెరుగైన ఫలితాలనిస్తోందని ఆకే రవికృష్ణ అన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇదే నేరం ఎక్కువ సార్లు చేస్తున్న వ్యక్తులను గుర్తించి ప్రివెన్షన్ ఆఫ్ ఇల్లిసిట్ ట్రాఫిక్ ఇన్ నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్(పిట్ ఎన్డీపీఎస్) చట్టాన్ని వాడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాల వ్యతిరేక క్లబ్ (ఈగల్)లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కో క్లబ్‌లో ఉపాధ్యాయులు, విద్యార్ధులు కలిపి మొత్తం 10 మంది సభ్యులుగా ఉండాలి. అయితే ఈ క్లబ్ ల ఎవరూ దృష్టి పెట్టడం లేదు. ఈ రోజుకీ చాలా విద్యాసంస్థల్లో వీటిని ఏర్పాటు చేయలేదు. రాష్ట్రంలో రహస్యంగా అటవి ప్రాంతంలో మత్తు మొక్కలు నాటుకునేలా చేశారు. ప్రజల ప్రాణాలను తోడేసే శాంతిభద్రతలతో చెలగాటమాడే గంజాయి భూతానికి గతంలో ఎంతగానో స్వేచ్ఛనిచ్చారనే అభియోగాలున్నారు. రాజకకీయాలకు చెందిన కొందరు మత్తు పదార్ధాల వ్యాపారులుగా మారారు. ఫలితంగా బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలెందరో జీవచ్ఛవాలయ్యారు. కుటుంబాలకు ఆసరా కావాల్సిన యువత నేరగాళ్లుగా మారారు. ఈ రోజు(గురువారం) అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం.

ఈ సందర్భంగా యువతలో మార్పు తెచ్చేందుకు రాష్ట్రంలో పలు చోట్ల పోలీసులు అవగాహన ర్యాలీలు నిర్వహి స్తున్నారు. గంజాయి, మాదకద్రవ్యాలకు బాని సలైన పిల్లల్లో మార్పు తెచ్చేందుకు తల్లిదండ్రులు కృషి చేయాల్సిన అవసరం ఉంది.

# గోదావరి పుష్కరాలకు 12 మంది మంత్రులతో కమిటీ

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి పుష్కరాలకు రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. 2027 లో జరిగే పుష్కరాల్ని సాఫీగా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు వ్యూహాల రూపకల్పనకు 12 మంది మంత్రులతో ఉపసంఘాన్ని నియమించింది. మంత్రుల ఆనం రామనారాయణ రెడ్డి పి.నారాయణ పయ్యావుల కేశవ్ నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్ కందుల దుర్గేష్ వాసంశెట్టి సుభాష్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి , గొట్టిపాటి రవికుమార్ సత్యకుమార్ యాదవ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. దేవాదాయ శాఖ కార్యదర్శి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. సంబంధిత ప్రభుత్వశాఖల కార్యదర్శులంతా మంత్రుల కమిటీకి సహకారం అందిస్తారు.

# ప్రవాస తెలుగు వ్యవహారాల సలహాదారుగా వేమూరి రవి

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రవాస తెలుగు వ్యవహారాల సలహాదారుగా వేమూరి రవికుమార్‌ను నియమిస్తూ ఏపీ ప్రభుత్వ సాధారణ పరిపాలనా విభాగం ముఖ్యకార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రవాసుల సర్వీసులు పెట్టుబడుల వ్యవహారాలను కూడా ఆయన పర్యవేక్షించనున్నారు.

# కెజిబివి ఉపాధ్యాయినులకు షోకాజ్ నోటీసులు!

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గత నాలుగేళ్ల నుంచి పదోతరగతి సహ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్ధుల రాష్ట్ర సరాసరి కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించడానికి కారణమైన కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల ఉపాధ్యాయునులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సమగ్ర శిక్షా అభియాన్ ఆదేశించింది. ఈ జాబితాలో 99 మంది పీజీటీలు, 166 మంది సీఆర్టీలు ఉన్నారు. వీరికి షోకాజ్ నోటీసులిచ్చి, ఫలితాల్లో వెనుకబాటుకు కారణాలతో వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని మెరుగుదలకు తీసుకున్న చర్యలు తెలియజేయాలని కేజీబీవీ అడగనుంది.



తెలుగు యువత ఉపాధ్యక్షుడు వాసీం బేగ్‌కు ఉత్తమ కార్యకర్త అవార్డును బహూకరిస్తున్న దృశ్యం

## తెలుగు యువత ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసీం బేగ్‌కు 'ఉత్తమ కార్యకర్త' అవార్డు బహూకరించిన మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్త** ముఖ్య నాయకులు,కార్యకర్తలతో టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ సభ్యత్వాల్లో తనకంటూ రాష్ట్ర స్థాయిలో ఓ బలమైన ముద్ర వేసిన రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హాసీం బేగ్‌కు 'ఉత్తమ కార్యకర్త' అవార్డును నారా లోకేష్ తన చేతుల మీదుగా అందించారు. బందరులో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు,కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎపి జోనల్-3 కో-ఆర్డినేటర్, మాజీ ఎంఎల్‌సీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.


# పికెడి టు ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, నాయకులు

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి :మంత్రి సవిత

**పెనుకొండ, జూన్ 26 ప్రభాతవార్త** మాదకద్రవ్యాల వినియోగానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌలిశాఖ మంత్రి సవిత పిలుపునిచ్చారు. గురువారం నాడు ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సమాజానికి చెడు చేయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. అందరూ కలసి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగ పని చేయాలంటు ప్రతిగ్న చేయించారు,మాదక ద్రవ్యాలు వాడిన వారు తన అమ్మ,సోదరి,సహాతురు అని చూడకుండా ఎన్నో అఘాయిత్యాలకు పాల్పడ్డారని, గత ప్రభుత్వంలో గంజాయి పంటలు వేసి,గంజాయిని పండించి యువత భవిషత్తుని నిర్వీర్యం చేసారని,ఇప్పటి ప్రభుత్వంలో గంజాయిని కట్టడి చేసామని,గత ప్రభుత్వంలో 11 వేల ఎకరాల్లో గంజాయి పండించిందన్నారు, మాదక ద్రవ్యాలు వాడిన, వాటితో వ్యాపారాలు చేసిన ఎంతటి వారినైనా వారి పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.గంజాయి గురించి తెలీయక పంటలు పెట్టిన వారికి ఉపాధి చూపించి,సంఘ విద్రోహమైన మాదక ద్రవ్యాల జోలికి వెళ్ళకుండా వారికి భవిత చూపిన ఘనత కూటమి ప్రభుత్వందని ఆమె అన్నారు. ర్యాలీకి డిఎస్పి నర్సింగప్ప సీఐ రాఘవన్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రసాద్ పట్టణ కన్వీనర్ శ్రీరామ్ యాదవ్ తెలుగుదేశం నాయకులు తివేంద్ర సోమశేఖర్ తహాసిల్దార్ శ్రీధర్ పలు మండలాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాఠశాలల సిబ్బంది ప్రభుత్వ శాఖల శాఖల అధికారులు మహిళలు, మహిళా సంఘాల నాయకులు ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలి :ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్

**విజయవాడ,జూన్26,ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఎపిసిపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. సిపిడిసిఎల్ పరిధిలో విద్యుత్ సరఫరాపై సచివాలయం నుంచి వర్చువల్‌గా విజయానంద్ గురువారం సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో ఏవైనా అంతరాయాలు తలెత్తితే తక్షణం స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల కంటే ఎత్తుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు, జరుగుతున్నాయని తెలిపారు. స్తంభాల కంటే ఎత్తు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకునేందుకు, విద్యుత్ అంతరాయాలు అరికట్టేందుకు ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే దిశగా యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి గ్యాంగ్‌లను ఏర్పాటు చేసి జంపర్లు,హాంగింగ్ వైర్లు, లో వోల్టేజ్ సమస్యలను వెంటనే గుర్తించి తక్షణం పరిష్కరించి నిరంతర విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యలను గుర్తించేందుకు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.



విద్యుత్‌శాఖపై ప్రభుత్వానికి ఉన్న నమ్మకాన్ని మరింత పెంచేందుకు విద్యుత్ సంస్థలు సమిష్టిగా పనిచేయాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు కూడా తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విద్యుత్ అంతరాయం తలెత్తితే ప్రత్యామ్నాయ విద్యుత్ లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు పనులు జరిగే సందర్భంలో విద్యుత్‌శాఖతో పాటు వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా ప్రజలకు సమాచారం అందించాలని చెప్పారు.

# ద్రవిడ వర్సిటీ వైస్ ఛాన్సలర్, ఎపిఆర్‌ఒ నివాసాల్లో చోరీ

## - బంగారం, వెండి.. నగదు దొంగిలించిన దుండగులు !!

**కుప్పం, జూన్ 26 ప్రభాతవార్త** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె మండలంలో గుర్తు తెలియని దొంగలు మూడు వేర్వేరు చోట్ల చోరీలకు పాల్పడ్డారు. ఏకంగా ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతికి చెందిన నివాస ం, ద్రవిడ వర్సిటీలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి, మరో ఉపాధ్యాయుల ఇంట్లో చోరీలకు పాల్పడ్డారు. దీంతో బాధితులు గుడుపల్లె పోలీసులను ఆశ్రయించారు. ఈసంఘటనకు సంబంధించి బాధితులు, పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. గుడుపల్లె మండలం గుండ్లసాగరం గ్రామంలో ద్రవిడ వర్సిటీలో ఎపిఆర్‌ఒగా పనిచేస్తున్న నరేష్ ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. అతని ఇంటిపైభాగంలో ఉన్న మరో ఇంటిని ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ దొరస్వామి అద్దెకు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం వీరి నివాసాల్లో ఎవరూ లేని విషయం గమనించిన గుర్తు తెలియని దుండగులు వారి ఇళ్లల్లో చోరీలకు పాల్పడ్డారు. అదే విధంగా నలగాంపల్లి గ్రామం వద్ద ఓ భార్యభర్త ఉపాధ్యాయులుగా పనిచేస్తూ అద్దె ఇంట్లో ఉన్నారు. వీరి నివాసానికి సైతం దొంగలు కన్నం వేశారు. ద్రవిడ వర్సిటీ విసి ఇంట్లో సుమారు 2లక్షల నగదు, ఎపిఆర్‌ఒ నరేష్ ఇంట్లో సుమారు 200గ్రాముల బంగారం, ఒకటిన్నర కిలోల వెండి, ఉపాధ్యాయుల ఇంట్లో దాదాపు 40గ్రాముల బంగారం, అర్ధకిలో వెండి పట్టుకెళ్లినట్లు బాధితులు పేర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న గుడుపల్లె పోలీసులు ద్రవిడ వర్సిటీ విసి నివాసం ఉన్న ఇంటిని, మరో ఇద్దరు బాధితుల ఇళ్లను పరిశీలించారు.



గుండ్లసాగరం వద్ద చోరీ జరిగిన ద్రవిడ వర్సిటీ విసి నివాసం

# మూలధన వ్యయానికి మరింత ప్రాధాన్యం : సిఎం చంద్రబాబు నాయుడు

## - ఆర్ధిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి

**విజయవాడ, జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, రాబడులు, ఖర్చులపై సమీక్షించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల ఖర్చు, విడుదలపై సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. పింఛన్లతో సహా సంక్షేమ కార్యక్రమాలకు ప్రతినెలా వెచ్చిస్తున్న ఖర్చుతో పాటు....రానున్న రోజుల్లో వివిధ పథకాల అమలు, అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన నిధులపై చర్చించారు. ఆయా కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధుల లభ్యతపై చర్చించారు. నాబార్డు నుంచి నిధులు సమీకరించి పంచాయతీ రాజ్ శాఖపై ఎక్కువ ఖర్చు చేయాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. కేంద్రం వివిధ కార్యక్రమాల కింది ఇచ్చే నిధులను మూలధన వ్యయానికి ఖర్చు చేయాలని సీఎం అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు...సంపద సృష్టికి, రెవెన్యూ జనరేషన్‌కు కారణం అయ్యే మూలధన వ్యయం మరింత పెంచాలని..ఈ తరహా ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చామని అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యం చేసుకుంటూ వెళ్తున్నామని సీఎం అన్నారు. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అలానే ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలని తెలిపారు. కొత్త రోడ్లు చేశాం ఇంక పాడైన రోడ్లకు మరమ్మతులు చేశామని వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను మనం లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వివరించారు. గతేడాదితో పోల్చితే రెవెన్యూ వసూళ్లు పెరగడం శుభసూచకమని సీఎం అన్నారు. జీఎస్టీ ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నూతన మద్య విధానం అమలు తర్వాత రాష్ట్రానికి రూ.2432 కోట్ల మేర ఆదాయం పెరగనున్నట్టు తెలియజేశారు.



# జూలై 6న బీఎస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్ష

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుత విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో బీఎస్సీ నర్సింగ్ కన్వీనర్ యాజమాన్య కోటా సీట్ల భర్తీకి విజయవాడ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జులై 6న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించనుంది. ఇప్పటికే అభ్యర్థులు కోరిని ప్రాంతాల్లో కేంద్రాల ఏర్పాటుకు విశ్వవిద్యాలయం సన్నాహాలు చేస్తోంది. పరీక్ష ప్రొవిజనల్ జవాబుపత్రాన్ని జులై 9న విడుదల చేయనున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పరీక్ష రోజున మధ్యాహ్నం 12.30 గంటల్లోనే పరీక్ష కేంద్రనాకి చేరుకోవాల్సి ఉంటుందన్నారు.

# భార్యాభర్తలు ఆత్మహత్యాయత్నం

## - భార్య మృతి, భర్త పరిస్థితి విషమం

**బంగారుపాళ్యం, జూన్ 26 ప్రభాతవార్త:** ప్రతి రోజు మద్యం సేవించి ఘర్షణ దిగుతున్న భర్త నుండి మద్యం మాన్పించాలని ప్రయత్నంలో భార్యభర్తలు పురుగుల మందు సేవించారు. ఈ ఘటనలో భార్య మృతి చెందగా భర్త పరిస్థితి విషమంగా వుంది. చిత్తూరు జిల్లా పలమనేరు రూరల్ మండలం జగమర్ల గ్రామంకు చెందిన ఎం.సుధాకర్ నలగాంపల్లి సమీపంలోని ఓ మామిడి తోటలో కుటుంబంతో కలిసి కాపలాదారుడిగా జీవిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు వున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సుధాకర్ మద్యం సేవించి ఇంటికి వెళ్ళగా భార్య పల్లవి(23) ఈ విషయంపై భర్తతో వాగ్వివాదం చేసింది. ఆ సమయంలో ప్రక్కనే వున్న పురుగుల మందును భర్త సుధాకర్ సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. ఈ విషయంను గుర్తించిన పల్లవి భయపడి ఆ పురుగుల మందును తాను సేవించి ఆత్మహత్యకు పాల్పడంది. వీరిద్దరిని సత్వరం చికిత్స నిమిత్తం బంగారు పాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ భార్య పల్లవి మృతి చెందింది. మెరుగైన వైద్యం కోసం భర్త సుధాకర్‌కు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 5న కంప్యూటర్ నైపుణ్య పరీక్ష

**విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రూప్-2 ఎనలిస్టు గ్రేడు - 2 పోస్టుల భర్తీ నోటిఫికేషన్ ను అనుసరించి సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థులకు జులై 5న కంప్యూటర్ నైపుణ్య పరీక్ష నిర్వహించనున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, అనంతపురంలో పరీక్ష కేంద్రాలు ఉంటాయని ఏపీపీఎస్సీ కార్యదర్శి రాజబాబు గురువారం ఒక్కడొక ప్రకటనలలో తెలిపారు.

# రూ.9,000 కోట్ల అప్పు కోసం 1,91,000 కోట్ల గనులు తాకట్టు పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు :మాజీ సిఎం జగన్

విజయవాడ జూన్ 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ అప్పులు చేయడంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు ఏపీఎండీసీ ద్వారా మళ్లీ నిన్న కూడా బాండ్లు జారీచేశారు. 5526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారని తెలిపారు. ఈ డబ్బుంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి? అని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా చంద్రబాబు ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదు. చంద్రబాబు సర్కార్ అడ్డగోలుగా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది. ఏపీఎండీసీ ద్వారా మళ్ళీ నిన్న కూడా బాండ్లు జారీ చేశారు. రూ.5526 కోట్లను బాండ్ల జారీ ద్వారా అప్పులు చేశారు. గతంలోనే ఈ రాజ్యాంగ ఉల్లంఘనపై హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.అయినప్పటికి ఏపీఎండీసీ ద్వారా మళ్లీ అప్పులు చేశారు. రానున్న రోజుల్లో మళ్ళీ మళ్లీ ఏపీఎండీసీ ద్వారా అప్పులు చేయటానికి సిద్ధమయ్యారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం ప్రైవేటు వ్యక్తులు నేరుగా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు పార్టీలే నేరుగా నిధులు డ్రా చేసుకునేలా అవకాశం కల్పించింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203,204,293(1) నిబంధనల ఉల్లంఘనే అవుతుంది. రూ.9000 కోట్ల అప్పుల కోసం ఏపీఎండీసీకి చెందిన రూ.1,91,000 కోట్ల విలువైన గనులను తాకట్టు పెట్టడం దారుణం,అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావటం ద్వారా ఎపిఎండీసీ పై సంవత్సరానికి రూ.235 కోట్ల అదనపు భారం పడుతోంది. ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి వెళ్తుందో చంద్రబాబు చెప్పాలి.

# ఇ-పాస్‌పోర్టులతో సులువుగా ఇమిగ్రేషన్ - రాష్ట్రమంతా గత నెలజారీచేసినవే..

**విజయవాడ,జూన్ 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఇమిగ్రేషణ్ ప్రక్రియను సులభతరం చేసే ఈ-పాస్‌పోర్టుల జారీ మన రాష్ట్రం లోనూ అమల్లోకి వచ్చింది. తొలుత విశాఖపట్నం ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ పరిధిలో ఆరంభించగా,గత నెల నుంచి విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ పరిధిలో కూడ జారీ మొదలుపెట్టారు. విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం పరిధిలో మే 4 నుంచి ఈ-పాస్‌పోర్ట్లు జారీ మొదలుపెట్టగా ఇప్పటికి 25,000 జారీ చేశారు. పాత పాస్‌పోర్టుదారులకు వాటికి కాలపరిమితి ఉన్నంతవరకు అవి మనుగడలో ఉంటాయి. రెన్యువల్ సమయంలో ఈ-పాస్‌పోర్ట్ జారీ చేస్తారు.

ఇప్పుడే పాత పాస్‌పోర్ట్ స్థానంలో ఈ-పాస్‌పోర్ట్ పొందాలనుకుంటే రీ ఇష్యూ కేటగిరిఈలో దరఖాస్తు చేసుకోవాలి.స్లాట్ బుక్ చేసుకొని,వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయితే వారికి ఈ-పాస్‌పోర్టు ఇస్తారు.పాస్‌పోర్టు సేవా కార్యక్రమం(పీఎస్‌పీ) వెర్షన్ 2.0లో భాగంగా కేంద్రం ఈ పాస్‌పోర్టుల జారీ అమల్లోకి తెచ్చింది.



# సన్ రైజ్ రాష్ట్రానికి స్వాగతం : మంత్రి నారా లోకేష్

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

తమ భవిష్యత్తు కార్యకలాపాలకు విశాఖను ప్రధాన కేంద్రంగా ఎంచుకున్న కాగ్నిజెంట్‌కు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఐటీ విప్లవంతో ఉజ్వలంగా వెలుగులు చిమ్ముతున్న సన్‌రైజ్ రాష్ట్రానికి స్వాగతమని అన్నారు. రాష్ట్ర యువతలో విశ్వాసాన్ని పెంచేలా కాపులుప్పాడలో అత్యాధునిక క్యాంపస్ ఏర్పాటవుతోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి ఆవిష్కరణ, ఉపాధి శక్తి కేంద్రంగా మార్చడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. మెరుగైన అవకాశాలు కల్పిస్తూ, వృద్ధిని పెంచుతూ ప్రజలకు మెరుగైన భవిష్యత్తును రూపొందిస్తున్నామని, మరిన్ని మెరుగైన ఫలితాలు కోసం వేచి చూస్తున్నామని అన్నారు.

## సమష్టి కృషితోనే అద్భుత విజయం సాధించగలిగాం

### యోగాంధ్ర అభినందన సభలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్




# డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం




### విశాఖలో డ్రగ్స్‌కు స్థానం ఉండదు : ఎంపీ శ్రీభరత్




### విశాఖ పోర్టు అథారిటీ చైర్ పర్సన్‌ను

## మర్యాద పూర్వకంగా కలిసిన జీవీఎంసీ కమిషనర్




# పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

### వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్




## కూటమి ప్రభుత్వం హయంలోనే విశాఖకి మహర్దశ

### వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం హయాంలోనే విశాఖకు మహర్ధశ అని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశాక అనేక ఐటి కంపెనీలు రాష్ట్రంలో తమ సంస్థలు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని అన్నారు. విశాఖ కాపులుప్పాడలో 22 ఎకరాల్లో ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు కాగ్నిజెంట్ సంస్థ ముందుకు రావడం శుభపరిణామమని అన్నారు. కాగ్నిజెంట్‌తో సుమారు 8 వేల మందికి ఉపాధి లభిస్తుంది. రానున్న రోజుల్లో విశాఖ ఐటి హబ్‌గా మారనుంది. విశాఖను ఐటి హబ్ తీర్చిదిద్దేందుకు 8వ పేజీలో

## ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### రాజకీయ పార్టీల నేతల సమక్షంలో గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




# విశాఖలో భారీ రికవరి మేళా

మే నెలలో నమోదైన 82 కేసుల్లో 70 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు
-65 మంది నేరస్తులు అరెస్ట్ -రూ.1,04,97,450లు చోరి సొత్తును స్వాధీనం
-చాట్బాట్ /సీఈఆర్‌ల ద్వారా 380 సెల్ ఫోన్లను రికవరి
-పలు ప్రాంతాల్లో 610 సీసీ కెమెరాల ఏర్పాటు -219 అవగాహన సమావేశాల నిర్వహణ -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)

విశాఖ నగరంలో గత మే నెలలో నమోదైన డెకాయిటీ, దోపిడీ ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. గురువారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ మే నెలలో నగరంలో మొత్తం 82 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను 8వ పేజీలో




### విశాఖ డైరీ అవకతవకలపై

## అసెంబ్లీలో సభా కమిటీ సమావేశం




## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం

### పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్




## మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి చేటు

### గంజాయి నిర్మూలన బాధ్యత అందరిపైనా ఉంది -డ్రగ్స్ వద్దు బ్రో నినాదాలతో భారీ ర్యాలీ -మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి చేటు చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేసారు. జిల్లాలో గంజాయి సమూలంగా నిర్మూలించడానికి అందరూ సహకారం అందించాలని పిలుపు నిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సం (నషా ముక్తి భారత్ అభియాన్) సందర్భంగా ఐటిడి ఏ కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మాదక ద్రవ్యాల చెడు ప్రభావరం పై అందరికి అవగాహన ఉండాలన్నారు. జిల్లా కేంద్ర లో 10 మందితో డీ ఎడిక్షన్ సెంటర్ ప్రారంభించామని, ప్రస్తుతం 150 మంది మత్తు విముక్తిపై వైద్యం అందిస్తున్నామన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల భారిన పడిన బాధితులు ఉంటే డీ ఎడిక్షన్ సెంటర్కు తరలించాలని సూచించారు. జిల్లా సమాఖ్య, మండల సమాఖ్య, స్వయం సహాయక సంఘాలు, పంచాయతీ సమావేశాలు, ఆశ్రమ పాఠశాలలు, యువ గ్రూపులు, సఖీ గ్రూపులలో గంజాయి సాగు, వినియోగంపై తీర్మానాలు చేయాలని సూచించారు. గ్రామాలలో గడప గడపకు గంజాయి నిర్మూలన పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతీ 15 రోజులకు ఒక సారి గంజాయి సాగు నిర్మూలన పై చర్చ జరగాలన్నారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో అంటూ అందరితో నినాదాలు చేయించారు. మాదక ద్రవ్యాలు వినియోగించనని ప్రతిజ్ఞ చేయించారు. ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ అన్ని శాఖలసమన్వయంతో నషా ముక్తి భారత్ అభియాన్ ర్యాలీని విజయవంతం చేసారన్నారు. యోగాకు అల్లూరి సీతారామ రాజు జిల్లా సింబల్‌గా మారిందన్నారు. గత ఏడాది 10 వేల ఎకరాల్లో గంజాయి సాగుకు ప్రత్యామ్నాయంగా పంటలు సాగు చేయడానికి విత్తనాలు, మొక్కలు రైతులకు పంపిణీ చేసామన్నారు. స్మగ్లర్లు బయట ప్రాంతాల నుండి గిరిజన ప్రాంతానికి వచ్చి గిరిజనులను పక్కదారి పట్టించి మోసం చేస్తున్నారని చెప్పారు గంజాయి స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకుని జైలు పంపిస్తామని హెచ్చరించారు. గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి అందరూ సహకారం అందించాలని సూచించారు. విద్యార్థులు 8వ పేజీలో

## సంపత్ వినాయగర్ ఆలయం హుండీ లెక్కింపు



విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం యొక్క హుండీ లెక్కింపు గురువారం జరిగింది. 26 రోజులకు గాను రూ.17,27,278 (అక్షరాల 17లక్షల 27వేల 278 రూపాయలు, బంగారం-000-006-817 మిల్లీ గ్రాములు, వెండి-000-022 గ్రాములు 300 మిల్లీ గ్రాములు, యుఎస్‌ఏ డాలర్స్-133, సింగపూర్ డాలర్స్ - 20, కెనడా డాలర్స్ - 40, యూరో కరెన్సీ -5 వచ్చినట్లు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి డి.వి.వి. ప్రసాద్ రావు అండ్ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అయినా టీఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా ఎం.శ్రీధర్, దేవాలయ సిబ్బంది జీ.గోవిందరెడ్డి, డీఎస్ ప్రసాద్ భక్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు పాల్గొన్నారు.

## విశాఖలో నూతన అధ్యాయానికి శ్రీకారం

### 2026లో ప్రారంభం - 2029కి మొదటి దశ పూర్తి -కాగ్నిజెంట్ అధికారిక ప్రకటన -ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన డైరెక్టర్ రవికుమార్



## విశాఖలో భారీ రికవరి మేళా

7వ తరువాయి ..

అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 65 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.కోటి 4 లక్షల 97 వేల 450 లు విలువైన చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 70 కేసుల్లో 2 కేసులు మర్డర్ ఫర్ గైన్,4 రోబరీ, 1 పగటిపూట ఇంటి చోరీ,11 రాత్రి ఇళ్ల చోరీలు, 8 స్నాచింగ్లు, 14 మోటార్ సైకిల్ దొంగతనాలు 30 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా మే నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 610 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 219 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే చాట్బాట్/సీఈఆర్‌ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్‌ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.57 లక్షలు విలువజేసే 380 సెల్ ఫోన్లను రికవరి చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరి రూ.9.20 కోట్లు విలువజేసే 6134 మొబైల్ ఫోన్లను రికవరి చేసినట్టు తెలిపారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం

ఎలమంచిలి, జూన్ 26, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో గంజాయి మాదకద్రవ్యాలు అనేవి లేకుండా చేయడమే ముఖ్య ఉద్దేశంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మహిళలు, భారీగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందర విజయకుమార్ మాట్లాడుతూ గంజాయి అనే పదం లేకుండా చేయడమే ప్రథమ లక్ష్యం అనే అన్నారు. రాష్ట్రంలోనే గంజాయి పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. మీరు కూడా మీ చుట్టుపక్కల ఎవరైనా గంజాయి సేవించిన గంజాయి విక్రయించిన వెంటనే సంబంధిత అధికారులకు చేరవేయాలని అన్నారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యతగా ఉంటాయని ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. అందరూ కలిసికట్టి గంజాయి పై పోరాడాలని అన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ రావు పాల్గొన్న వారందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం క్రీడా మైదానం నుండే ప్రారంభమైన భారీ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ మీదుగా యూనియన్ బ్యాంక్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో తాసిల్దార్ వరహాలు, ఎంపీడీవో కొండలరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు,పరవాడ డిఎస్పి విష్ణు స్వరూప్, రాంబిల్లి సిఐ నర్సింగరావు, అచ్చుతాపురం సిఐ గణేష్, పట్టణ ఎస్సై సావిత్రి, రూరల్ ఎస్సై ఉపేంద్ర, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, కూటమి నాయకులు, వైస్ ఎంపీపీ రాజాన శేషు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు నానాజీ,ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, లాలం సోమనాయుడు, కర్రీ ఝాన్సీ, గంధం శివ, పట్టణంలో గల ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ అవకతవకలపై..

అమరావతి, జూన్ 26, ప్రభాతవార్త

విశాఖ డైరీలో జరిగిన అవకతవకలు, అక్రమాలకు సంబంధించి విచారణకు నియమించబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రత్యేక సభా సంఘం సమావేశం ఎంఎల్ఏ జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన గురువారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో జరిగింది. ఈ ప్రత్యేక సభా సంఘం సమావేశంలో కమిటీ సభ్యులు పల్లా శ్రీనివాసరావు, దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్మికశాఖ, ఉపాధి కల్పనాశాఖ ప్రత్యేక కార్యదర్శి గంధం చంద్రుడు, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ కుమార్, విశాఖ డైరీ తరపున చైర్మన్ ఆడారి ఆనంద్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి చేటు

7వ తరువాయి ..

ఉన్నతంగా చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ గిరిజనులు పుట్టుడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గంజాయి సాగు నిర్మూలనపై గిరిజన గ్రామాలలో అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, మాదక ద్రవ్యాల నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టారన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ధీరజ్, చింతపిల్లి ఎ ఎస్పీ నవజ్యోతి మిశ్రా, ఐసిడి ఎస్ పిడి ఝాన్సీ, ఎక్సైజ్ సూపరింటెంట్ ఆర్.గౌరీ శంకరరావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.హేమలతా దేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.టి.విశ్వేశ్వర నాయుడు, డిఎస్పి షేక్ అహ్మద్ షెహబాజ్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డా.పి.ఎస్.ఎన్.రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, బొర్రా విజయరాణి, లగిశపల్లి సర్పంచ్ పార్వతమ్మ, సిడిపిఓలు, పలువురు వైద్యాధికారులు, వైద్య విద్యార్థులు, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు వేలాదిగా పాల్గొన్నారు.

## విశాఖలో నూతన అధ్యాయానికి శ్రీకారం

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక కాగ్నిజెంట్ విశాఖలో తమ సంస్థ ఏర్పాటుపై గురువారం అధికారిక ప్రకటన చేసింది. విశాఖపట్నంలో ఒక కొత్త అత్యాధునిక క్యాంపస్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఐటీ హిల్స్‌లోని కాపులుప్పాడలో 22 ఎకరాల్లో విస్తరించి, 8,000 కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుందని కాగ్నిజెంట్ డైరెక్టర్ రవికుమార్ తెలిపారు. 2026 ప్రారంభంలో కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, 2029 ప్రారంభంలో క్యాంపస్ మొదటి దశ పూర్తవుతుందని తెలిపారు. కాగ్నిజెంట్ విశాఖపట్నంలో కొత్త క్యాంపస్‌తో భారతదేశంలో ప్రధాన విస్తరణను కాగ్నిజెంట్ ప్రకటించిందని అన్నారు. ప్రాంతీయ సాంకేతిక పర్యావరణ వ్యవస్థను పెంచుతుందని అలాగే ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్లయింట్‌లకు ఏఐ మరియు డిజిటల్ పరివర్తన డెలివరీలో మా అధునాతన సామర్థ్యాలను మరింత పెంచుతుందని చెప్పారు. తమ సంస్థ కు 22 ఎకరాలు కేటాయించిన కూటమి ప్రభుత్వం కు ముఖ్యమంత్రి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజమే మా లక్ష్యం

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరాన్ని పూర్తిగా డ్రగ్స్ లేని ప్రాంతంగా మారుస్తామని పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ మతుకుమిల్లి అన్నారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో నిర్వహించిన "డ్రగ్స్ రహిత సమాజం - సంక్షేమానికి సంకేతం" అనే ప్రజా చైతన్య కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీచ్ రోడ్ లో యువకులు మేలు సంస్థలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమిషనర్ శంకర్ బ్రత బాగ్చి, కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ "ఈనాటి యువత డ్రగ్స్ మత్తు బానిసలవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మేము అంతిమ లక్ష్యంగా డ్రగ్స్ అనే పదానికి చోటు లేని సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం. ప్రభుత్వ యంత్రాంగం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, యువత అందరూ కలిసినప్పుడు మాత్రమే ఈ లక్ష్యం సాధ్యమవుతుంది" అని అన్నారు. విశాఖలో డ్రగ్స్ నిర్మూలన కోసం సమగ్ర చర్యలు తీసుకుంటామని, దీని కోసం ప్రజల సహకారం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

## ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను గురువారం ఉదయం భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల భాగాలను కూడా పర్యవేక్షించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై కలెక్టర్ కాసేపు నేతలతో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీల వారీగా భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను కలెక్టర్‌కు ఎన్నికల విభాగం అధికారులు వివరించారు. పర్యటనలో ఆయన వెంట భాజపా నేతలు పరశురామ రాజు, రమేష్, తెదేపా నేతలు దొరబాబు, డేవీ పరమేశ్వరరావు, అప్పలస్వామి, వైకాపా నేత శ్రీకాంత్, బీఎస్పీ నేత శివప్రసాద్, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సమష్టి కృషితోనే అద్భుత విజయం సాధించగలిగాం

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి మార్గదర్శకంలో రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం సమష్టి కృషి, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే యోగాంధ్ర కార్యక్రమంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఉడా చిల్డ్రన్ ఏరీనాలో నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడారు. కార్యక్రమ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన అన్ని విభాగాల అధికారులకు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకున్నారు. వారి సేవలను కొనియాడారు. పోలీస్, రెవెన్యూ యంత్రాంగాలు ప్రశంసనీయ పాత్ర పోషించాయని కొని యాడారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. [illegible] నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి అధికారులు సంపూర్ణ సహకారం అందిస్తూ కృషి చేశారని చెప్పారు. అనంతరం కలెక్టర్‌ను జిల్లా అధికారులు దుశ్శాలువాతో సత్కరించారు. జ్ఞాపిక అందజేశారు. అభినందన సభలో డీసీపీ అజిత, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, ఏడీసీపీ పాటిల్, డీఆర్వో భవానీ శంకర్, ఇతర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ పోర్టు అథారిటీ చైర్ పర్సన్‌ను..

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

విశాఖ పోర్టు అథారిటీ చైర్ పర్సన్ డాక్టర్ అంగముత్తును మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పోర్ట్ అథారిటీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో గురువారం కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ విశాఖ అభివృద్ధిపై పరస్పరం చర్చించుకున్నారు. తదుపరి పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ జీవీఎంసీ కమిషనర్‌కు జ్ఞాపికను అందించారు.

## కూటమి ప్రభుత్వం హయంలోనే విశాఖకి మహర్దశ

7వ తరువాయి ..

విశేష కృషి చేస్తున్న సీఎం చంద్రబాబుకి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కి విశాఖ యువత తరఫున కృతజ్ఞతలని అన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తి చేయాలి

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త

విఎంఆర్‌డిఎ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలని, నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ వద్దని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం ఉదయం విఎంఆర్‌డిఎకు చెందిన ఇంజనీరింగ్ విభాగపు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విఎంఆర్‌డిఎకి చెందిన పార్కుల్లో వాకర్లకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మౌలిక సదుపాయాలు కల్పన కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. సెంట్రల్ పార్క్ ఆవరణలో కొత్తగా చేపట్టే యాంటీ డ్రగ్ పార్క్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మధ్య తరగతి వర్గాలకు అనువుగా ఉండే ఎన్‌టిఆర్ లే అవుట్ స్థలాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. యోగాంధ్రా విజయవంతం చేయటంలో విఎంఆర్‌డిఎ అధికారులు ఎంతో కీలకంగా వ్యవహరించారని, అందుకు అధికారులు, సిబ్బంది అందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అధికారం ఇచ్చి ఏడాది పూర్తి అయిందని, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని ఆదేశించారు. జాయింట్ కమిషనర్ కె.రమేశ్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, కార్యనిర్వహక ఇంజనీర్లు రామరాజు, సుధీర్, రాంబాబు, దుర్గా ప్రసాద్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడారి కిషోర్ కుమార్‌కి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం



విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల పరిశోధక విద్యార్థి ఆడారి కిషోర్ కుమార్ దామోదరం సంజీవయ్య నేషనల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రకాష్ రావు మార్గదర్శనంలో ఉమన్ ఎంపవర్మెంట్ త్రు కాన్స్టిట్యూషనల్ అండ్ అదర్ లాస్ ఎ సోషియో లీగల్ స్టడీ ఇన్ స్పెషల్ రెఫరెన్స్ టు అనకాపల్లి డిస్ట్రిక్ట్ "అనే అంశం పైన చేసిన పరిశోధనకు గాను పిహెచ్‌డీ లభించింది. పి హెచ్ డీ డిగ్రీని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో కిషోర్ కుమార్‌కి అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డా.బి.ఆర్ అంబేద్కర్ లా కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె.సీతామాణిక్యం తదితరులు పాల్గొని కిషోర్ కుమార్‌ని అభినందించారు. ఆడారి కిషోర్ కుమార్ సామాన్య మధ్యతరగతి కుటుంబంలో ఆడారి వరహా సత్య నాగభూషణరావు, మహాలక్ష్మమ్మ దంపతులకు అనకాపల్లిలో జన్మించారు. చిన్నతనం నుంచి సేవా కార్యక్రమాల వైపు ఆసక్తి పెంచుకున్న కిశోర్ కుమార్ వాటిలో పాల్గొంటూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థి నాయకుడిగా ఎదిగారు. అనకాపల్లి ఏఎం ఏఎల్ కళాశాల స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఆ తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికయి ఆయా విద్యాసంస్థలకు విశేషమైన సేవలను అందించారు. తదుపరి జరిగిన సమైక్యాంధ్ర ఉద్యమం ఉద్యమ నాయకుడిగా కిషోర్ కుమార్ కు చక్కని గుర్తింపుని తీసుకొని వచ్చింది. సమైక్యాంధ్ర గురించి ఆయన చేసిన పోరాటం సామాజిక రాజకీయ నేతలను మేధావులను ఆశ్చర్యపరచడమే కాక వారి ప్రశంసలకు కారణమైంది. దీనితో పాటు వివిధ సేవా కార్యక్రమాలను కిషోర్ కుమార్ నిర్వహించారు. ముఖ్యంగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఆయన ఫ్యాప్టో నిర్వహించిన జాతాలో పాల్గొనడమే కాకుండా విశాఖ నగరానికి వైద్య అవసరాల కోసం వచ్చే ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయుల కోసం ఉచిత వసతి, అత్యవసరమైన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల ద్వారా అందించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని 400 రోజులు పాటు నిర్విరామంగా నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాటి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లా ప్రశంసలను పొందారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించారు. గతంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆయన పోటీ చేశారు. కర్షక దేవోభవ అనే కార్యక్రమాన్ని చేపట్టి 50 రోజులపాటు రైతులకు వివిధ అవగాహన సదస్సులను నిర్వహించారు. ప్రస్తుతం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

## నగరాభివృద్ధి, సుందరీకరణపై దృష్టి సారించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్





విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త

నగరాభివృద్ధి, నగర సుందరీ కరణపై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోగల సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో ఇంజనీరింగ్ విభాగం పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి తో పాటు నగర సుందరీ కరణ పై దృష్టి సారించాలన్నారు. నగరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ల పరిధిలో జోన్ల వారీగా మొత్తంగా చేపట్టిన పనులు, ప్రధాన పనులు, ఎంత మొత్తం నిధులతో నిధులతో చేపట్టారు? ఎన్ని పనులు పూర్తయినవి, జరుగుచున్నవి, పూర్తి కావాల్సినవి, తదితర విషయాలపై పర్యవేక్షక ఇంజనీర్లతో సమీక్షించి, పూర్తయిన పనులతో పాటు వాటి నిధుల వివరాలను అడిగి తెలుసుకొని, చేపట్టిన, చేపట్టబోవు పలు ప్రాజెక్టులపై సమీక్షించారు.అన్ని జోన్లలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు. అనంతరం మధురవాడలో చేపట్టబోవు భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థకు సంబంధించిన ప్రాజెక్టు పనులపై ఇంటర్నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ ప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. నగరంలో అన్ని జోన్లలో చేపట్టిన బీటీ రోడ్లు, సిసి రోడ్లు, కాలువలు, తాగునీటి పైప్లైన్లు, వీధి దీపాల కొరకు భూగర్భ కేబుల్ పనులు, మెకానికల్, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, స్వీపింగ్ మిషన్, విద్యుత్ దీపాల నిర్వహణ, భూగర్భ మురుగునీటి కాలువల పనులు మొదలైన వాటి పనుల వివరాలను పర్యవేక్షక ఇంజనీర్లు కమిషనర్‌కు వివరించారు. సింహాచలం గిరి ప్రదక్షిణ మార్గంలో, బీచ్ నుండి ఎండాడ కు అనుసంధాన మార్గంలో, అనకాపల్లి పెరుగు బజార్ మార్గంలో రోడ్డు పనులు, పలుచోట్ల మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు, తగరపువలస, చిల్లపేట వద్ద పైప్ లైన్ పనులు తదితర పూర్తి చేయవలసిన పనుల వివరాలను కార్యనిర్వాహక ఇంజనీర్లు కమిషనర్ కు వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పూర్తి కావాల్సిన ఆయా పనులను వెంటనే పూర్తిచేసేలా గుత్తేదారులకు ఆదేశించాలని, టెండర్లు పూర్తయిన వెంటనే సంబంధిత గుత్తేదారులు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని, ఆయా పనులలో వార్డు ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాలని, నగర సుందరీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి వీఐపీ రోడ్డు వరకు సెంటర్ మీడియన్‌లలో పచ్చదనం, పెయింటింగ్, రోడ్లపై జీబ్రా క్రాసింగ్, కూడళ్ళ వద్ద పెయింటింగ్ పనులకు అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, కెవిఎన్ రవి, పి.వి.వి.సత్యనారాయణ రాజు, సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, వై.కృష్ణారావు, అందరు కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్లిష్టమైన యానురిజం ఆపరేషన్ కేర్‌లో విజయవంతం

ఆరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త

కేర్ హాస్పిటల్స్ వైద్య బృందం యానురిజం వ్యాధితో బాధపడుతున్న ఓ రోజుకూలీ ప్రాణాన్ని ప్రాణాపాయ స్థితి నుండి క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా కాపాడింది. ఈ సందర్భంగా ఆరిలోవ కేర్ ఆసుపత్రిలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కూలీ పని చేసుకునే జొన్నాడే నల్లెంసెట్టి (49), గత సంవత్సరం నుంచి ఊపిరి పీల్చడంలో ఇబ్బంది, కడుపునొప్పి, దగ్గుతో రక్తం వంటి సమస్యలతో బాధపడుతూ చికిత్స కోసం ఇటీవల కేర్ హాస్పిటల్ ను ఆశ్రయించారన్నారు. సిటీ ఆర్టోగ్రామ్ పరీక్షలో గుండెకు దగ్గరగా ఉన్న ఒక ప్రధాన రక్తనాళంలో బెలూన్ లాంటి వాపు (అనూరిజం) దాని చుట్టూ కొంత రక్తస్రావం గుర్తించామని, ఊపిరితిత్తుల స్కాన్లలో ఇన్ఫెక్షన్, వాయుమార్గాల్లో మలినాలు మరియు రక్తం గడ్డకట్టినట్లు తెలిసిందన్నారు. ప్రాణాపాయ క్లిష్ట పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని కార్డియోపల్మనరీ బైపాస్ సహాయంతో అనూరిజం సర్జరీ చేశామని కార్డియాలజిస్టులు డాక్టర్ రేవంత్, డాక్టర్ విజయ్ తెలిపారు. శస్త్రచికిత్స తర్వాత రోగికి అకస్మాత్తుగా మూర్ఛలు రాగ కేర్ న్యూరాలజీ వైద్యులు చికిత్స జరపడంతో కొన్ని రోజుల్లో నాడీ సంబంధిత లక్షణాలు మెరుగయ్యాయన్నారు. కార్డియోథొరాసిక్ సర్జరీ, పల్మనాలజీ, న్యూరాలజీ) అనస్తీషియా, ఐసీయూ విభాగాల మధ్య సమన్వయం వల్లే ఈ విజయం సాధ్యమైందని వైద్యులు తెలిపారు.




## ఎలయన్స్‌లో ఘనంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

విశాఖపట్నం ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త



అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం గురువారం ఎలయన్స్ కళాశాల మరియు హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ సంయుక్తంగా ఎలయన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన ఇండియన్ రెవెన్యూ సర్వీస్ డిప్యూటీ కమీషన్ ఎం రవిశంకర్ మాట్లాడుతూ ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్చిన్నమై చిన్న కుటుంబాలు మొదలయ్యాక వ్యక్తులు, వ్యవస్థ సామాజిక విలువలకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని, సమాజహితం కోరి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మాదక ద్రవ్యాలకు బానిసలుకాకుండా ఉండాలని తెలిపారు. ఒబెస్టిక్స్ అండ్ గైనకాలజీ స్పెషలిస్ట్, కే.జి.హెచ్.సూపరిండెంట్ డాక్టర్ వాణి మాట్లాడుతూ కుటుంబ పెద్దలు సవ్యంగా వ్యవహరిస్తూ ఏ విధమైన దురలవాట్లకు బానిసలు కాకుండా ఉన్నప్పుడే ఈ విధమైన మాదక ద్రవ్యాల బారినుండి యువతను కాపాడుకోగలమని తెలిపారు. గౌరవ అతిథి ఆంధ్ర మెడికల్ కళాశాల సైకాలజీ ప్రొఫెసర్ డా.జి.సురేష్ కుమార్ మాట్లాడుతూ యువత అనారోగ్యాలబారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని, సమతుల్య ఆహారపు అలవాట్లు కలిగి చెడుదారిలో నడవకూడదని పిలుపునిచ్చారు. ఎంవిపి జోన్ సట్ ఇన్స్పెక్టర్ ధనుంజయ్ మాట్లాడుతూ వయసు ప్రభావంతో సరదాకని మాదక ద్రవ్యాలకి బానిసలు అవుతున్నారని, వాటి ప్రభావంతో విచక్షణ కోల్పోయి శిక్షలు అనుభవిస్తున్నారని వివిధ సెక్షన్లు ఆయా శిక్షలు వివరిస్తూ యువతకి అవగాహన కల్పించారు. ప్రత్యేక అతిథి కెజిహెచ్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ డా.బొంగు శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లి దండ్రుల బాధ్యత గుర్తెరిగి, వారి కష్టం గ్రహించి నడుచుకుంటూ, అలసత్వం విడచిపెట్టి, ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. స్పెషల్ మెట్రో పాలిటన్ మేజిస్ట్రేట్ ఎక్స్ విశాఖ పైలా సన్నిబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ, ఉపాధ్యాయులు, స్నేహితులు యువకుల పై ప్రభావం చూపే అంశాలని అవి సరైన విధంగా ఉంటే మంచి నడవడిక అలవడుతుందని తెలిపాడు. ఎలయన్స్ కళాశాల డైరెక్టర్ కొల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ యువకులు ఏవిధమైన మత్తు మందులకు బానిసకాకుండా, ఉన్నతమైన ఆశయాలతో తల్లిదండ్రుల ఆశయాలని నెరవేరుస్తూ కళాశాల పేరుని నిలబెట్టాలని తెలిపారు. హేమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ చైర్మన్ బిఎన్ మూర్తి మాట్లాడుతూ సంస్థ గత 32 సంవత్సరాలుగా వివిధ సామాజిక సేవలలో ప్రజల్ని చైతన్యపరుస్తున్నామని, సమాజ శ్రేయస్సు వారి ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. హిమ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సంతోష్ విద్యార్థులకి, కళాశాల యాజమాన్యం వారికి ధన్యవాదములు తెలిపారు. హేమనీ హ్యూమానిటేరియన్ అసోసియేషన్ ఫౌండర్ జనరల్ సెక్రటరీ టివిడి దాస్ అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే మత్తు క్షణికం- జీవితం చాలా విలువైనది అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అతిధుల సన్మానం, వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. కార్యక్రమంలో ఎలయన్స్ కళాశాల, అకడమిక్ డైరెక్టర్ కార్తికేశ్వర పాండా, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.శ్రీనివాసరావు, ఎం.జయశ్రీ, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ కె.వి.శివ కుమార్ ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## డిఫెన్స్ మద్యం కలిగిన వ్యక్తి అరెస్టు

### విచారణలో మరో వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు నిర్ధారణ -భీమిలి పరిధిలో ఓ ఇంటిపై దాడి -90 డిఫెన్స్ మద్య సీసాలు స్వాధీనం

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



అనధికారికంగా డిఫెన్స్ మద్య కలిగి ఉన్న వ్యక్తిని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ వింగ్ ఏసిపి మహేష్ కుమార్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ సిబ్బంది నిర్వహించిన పెట్రోలింగ్‌లో జీవీఎంసీ పరిధిలో గల భీమిలి మండలం, చిన ఉప్పాడ వద్ద ఎం.హేమంత్ వద్ద 5 డిఫెన్స్ మద్యం బాటిళ్లను గుర్తించారు. విచారణ అనంతరం అతనికి చిన్న ఉప్పాడలో ఉన్న ఎల్లారావు అలియాస్ ఎల్లాజీ అనే వ్యక్తి డిఫెన్స్ మద్యము వచ్చినట్టు నిర్ధారించుకున్నారు. అనంతరం ఎల్లాజీ అలియాస్ ఎల్లారావు ఇంటి వద్దకు చేరుకొని దాడి నిర్వహించగా సదరు వ్యక్తి పరారయ్యాడు. అతని ఇంటిని తనిఖీ చేయగా 86 లిక్కర్, నాలుగు బీర్ మొత్తం 90 డిఫెన్స్ మద్యము బాటిల్స్‌ను గుర్తించారు. సుమారు 1.5 లక్షల విలువైన 95 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. డిఫెన్స్ మద్యం కలిగిన ఎల్లాజీ పరారీలో ఉన్నాడు. నేర నిర్ధారణ అనంతరం హేమంత్ ముద్దాయిని అరెస్టు చేసి భీమిలి ఎక్సైజ్ స్టేషన్‌కు తదుపరి విచారణ నిమిత్తం అప్పగించారు.

## బెందాళం పద్మావతికి సముచిత స్థానం

### వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి

విశాఖపట్నం, జూన్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర కార్యవర్గంలో వైఎస్సార్‌సిపి అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైయస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పద్మావతి నియామకం జరిగింది. ఈనేపద్యంలో రాష్ట్ర కార్యవర్గం లో బెందాళం పద్మావతికి చోటు దక్కడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ఈసందర్భంగా ఆమె స్పందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలిగా అందరికి సుపరిచతమైనని, జగనన్నను మళ్ళీ సీఎం చేయడమే నా లక్ష్యం అని పద్మావతి వివరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తున్న బెందాళం పద్మావతి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించారు. చిత్తశుద్ధితో పనిచేస్తున్న పద్మావతి సేవలను పూర్తి స్థాయిలో వినియెఆగించుకునేందుకు అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆమెకు రాష్ట్ర మహిళా విభాగంలో పదవిని కట్టబెట్టారు అని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పదవి దక్కడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులతోపాటు మహిళా విభాగం యువజన విభాగం విద్యార్థి తదితర విభాగాల నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా సైన్యం పద్మావతికి అభినందనలు తెలిపారు. పార్టీకి బందాళం పద్మావతి వీర విధేయురాలు వైకాపా కోసం ఆమె నిరంతరం పనిచేస్తూ పార్టీ ఏ బాధ్యతలు అప్పగించిన దానికి పూర్తి న్యాయం చేసేలా అందరి వద్ద గుర్తింపు మన్ననలు పొందుతున్నారు. గతంలో వైకాపా మహిళా విభాగం జోనల్ ఇన్చార్జిగా పద్మావతి పనిచేశారు. ఆమె పనితీరును మెచ్చిన అధినేత జగన్మోమన్‌రెడ్డి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అనేక జిల్లాల నాయకులతోనే కాకుండా రాష్ట్ర స్థాయి నాయకులతో కూడా పద్మావతి సత్సంబందాలు కలిగి ఉన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా జగన్మోహన్‌రెడ్డిని విరివిగా కలుసుకోవడంతో పాటు కార్యాలయ పెద్దలతో కూడా నిత్యం సత్సంబంధాలు కలిగి ఉంటారు. గడిచిన ఎన్నికలలో వైకాపా ఓటమి తర్వాత చాలమంది కీలక నాయకులు సైలెంట్ అయిపోయారు మరికొందరైతే అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి ప్రతిపక్షంలోకి వెళ్లాక పార్టీ ఫిరాయించేశారు. కానీ పద్మావతి మాత్రం వైకాపాను అంటిపెట్టుకొని ఉండి ఇప్పటి ప్రభుత్వ వవైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడు తుండడంతో ఆమెను మహిళా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను అధినేత కట్టబెట్టారు తనకు ఇంతటి అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డిను మళ్ళీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుందుకు అహర్నిశలు పాటుపడతానని ఆమె తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంలో మరింత చురుకుగా పనిచేస్తానని పార్టీ అప్పగించిన ఈ బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని బెందాలం పద్మావతి అన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా-530002

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఋణగ్రహీత పేరు : జి & ఆర్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ పైడా బాల విష్ణుమూర్తి

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 39 UV 5354 | ASHOK LEYLAND DOST RLX / DIESEL | 2024/ IRISH CREAM | 9861 | రూ. 6,20,000/- | రూ. 62,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 17-07-2025 ఉ॥ 11.00 గంll నుండి మ॥ 12.00 గంll వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం :16-07-2025 సా॥ 04.00 గంllలకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనమును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కైవైసి) అనగా స్వయం ధృవీకతతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను. ఇవి లేనిచో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది.11-07-2025 నుండి 16-07-2025 వరకు బ్యాంక్ పనివేళలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ యూనిట్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్ దగ్గర, విశాఖపట్నం వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 9630834566, 8019416342. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 – 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

తేది : 26-06-2025, ప్రదేశం : విశాఖపట్నం    సం/- అధీకృత అధికారి, SBI, SMEC, విశాఖపట్నం




## విద్యను జీవితం వెలుగు నింపుతుంది ఇన్చార్జి హెచ్ఎం సన్యాసమ్మ

**డుంబ్రిగుడరూరల్, జూన్ 26(ప్రభాతవార్త**



విద్యాని జీవితం వెలుగునిస్తుందని ఆ పాఠశాల హెచ్ఎం సుజాత అన్నారు. గురువారం పాఠశాల సమీప జైపూర్ జంక్షన్ నుండి ఎన్ హెచ్16 రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి సన్యాసమ్మ హెచ్ఎం మాట్లాడుతూ గంజాయి వద్దు, విద్యాబోధనే లక్ష్యంగా విద్యార్థిని,విద్యార్థులు విద్య బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె అన్నారు. విద్యాపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తే మన జీవితాలు బాగుపడుతుందని దీనిపై విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని, చదువుతోపాటు,క్రీడారంగంలో విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించాలని హామీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాస్టర్ రాము, సంతోష్ కుమారి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.సిని పి.ఓ ఆకస్మిక తనిఖీ..వైద్యాధికారి సస్పెండ్

**రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త**



లాగరాయి పి. హెచ్ సి వైద్యాధికారిని సస్పెండ్ చేసినట్లు రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం వెల్లడించారు. లాగరాయి పి. హెచ్. సి.ని గురువారం రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. వైద్యాధికారి విధులకు తరుచుగా గైర్హాజరు అవుతుండటంతో ఎంపిపి గోము వెంకటలక్ష్మి పి. ఓ కు సమస్యను తెలుపడం జరిగింది. గురువారం ఆకస్మికంగా పి ఓ తనిఖీ చేయగా వైద్యాధికారి కూడా విధులకు హాజరు కాకపోవడంతో సస్పెండ్ చేసినట్లు అడిసినల్ డి. యం. అండ్ హెచ్.ఓ శిరీషకు ఫోన్ లో తెలిపారు. మందులు కొరత ఉంటే తన దృష్టికి తేవాలని అన్నారు. పి. హెచ్. సి సమస్యలను ఎంపిపి వెంకటలక్ష్మి, సర్పంచ్ గణిలక్ష్మి, ఆదివాసీ నేత వంతు బాలకృష్ణ పి. ఓ కు వివరించారు. అనంతరం అడ్డతీగల మండలం కొట్టంపాలెం, అడ్డతీగల ఆశ్రమోన్నత పాఠశాలలు, అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రి, వేటమామిడి ఏకలవ్య మోడల్ పాఠశాలలను పి.ఓ తనిఖీలను నిర్వహించారు.

## అరకులోయను సందర్శించిన యోగ గురువు రాందేవ్ బాబా

**- ప్రపంచంలోనే అరుకు సుందరమైన ప్రాంతం విజన్ కలిగిన నాయకుడు సీఎం చంద్రబాబు**

**- గంజాయి జోలికి పోవద్దు ఖైదీలుగా మారదు గోడ పత్రికను ఆవిష్కరించిన రాందేవ్ బాబా**

**అరకులోయ, అరకు రూరల్, జూన్ 26, ప్రభాతవార్త**




యోగ గురువు రాందేవ్ బాబా గురువారం అరకు లోయను సందర్శించారు. మాదక ద్రవ్యాలు వాడకం నియంత్రణ ఎంతో అవసరమని అవగాహన కల్పించేందుకు అరకులోయ కు విచ్చేసిన రాందేవ్ బాబా ప్రజలకు అవగాహన కల్పిస్తూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు సుందరైకరమైన ప్రాంతమని , ఇక్కడ వాయు కాలుష్యము కానీ తరంగాలు ఇబ్బంది కానీ లేని స్వచ్ఛమైన ప్రజలు మధ్య కు రావటం చాలా సంతోషం గా ఉందని యోగ గురువు రాందేవ్ బాబా అన్నారు. అరకు సుందరమైన ప్రాంతమని, ప్రకృతి అందాలను తిలకించాలంటే, ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ప్రపంచంలోనే అరకు సుందరమైన ప్రాంతమని యోగ గురువు రాందేవ్ బాబా చెప్పారు. తన జీవితంలో ఎన్నో సుందర ప్రాంతాలను తిలకించానని , అయితే అరకు అందాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. మాదక ద్రవ్యాలు వాడకం నియంత్రణ ఎంతో అవసరమని అరకు లాంటి ప్రాంతం లో అటువంటి వాటికి తావు లేకుండా ఉండాలని ప్రజలు లో అవగాహన కల్పించేందుకు ఇక్కడకు రావటం జరిగిందని అన్నారు. విజన్ కల్గిన నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. తెలుగు రాష్ట్రాలు లోనే కాదు భారతదేశం లో శక్తి వంతమైన నాయకుడు చంద్రబాబు అని అన్నారు. రాబోయే 1500 ఏళ్ళు కోసం ఆలోచన చేసే గొప్ప నాయకుడు బాబు అని తెలిపారు. అటువంటి నాయకుడు ఉన్న రాష్ట్రం వెలుగు వెలుగుతుంది అన్నారు. యువత గంజాయి కు, మాదక ద్రవ్యాలుకు దూరంగా ఉండాలని, జీవితం వెలుగు నిండాలంటే మత్తు కు బానిస కాకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్ పి సీతారాం, అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, సబ్ ఇన్స్పెక్టర్ గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలను తరిమి కొట్టాలి

**- ఎమ్మెల్యే కెఎస్ఎన్ చోడవరంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ**

**చోడవరం, ప్రభాతవార్త**



యువతను నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాల వాడకాన్ని నియంత్రిస్తూ, యువతను చిత్తు చేస్తున్న మత్తు వ్యసనాలను సమాజం నుంచి తరిమికొట్టాలని చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల పై గురువారం చోడవరం పురవీధుల్లో నిర్వహించిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అంతకుముందు ఈ సందర్భంగా నిర్వహించిన చేసిన ర్యాలీలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, పోలీస్, రెవెన్యూ, మెడికల్, మున్సిపల్ అధికారులు కార్యకర్తలు, సిబ్బంది, వైద్యులు, నర్సులు,ఆశా వర్కర్లు, ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మత్తు వదల కుంటే జీవితం చిత్తు అవుతుందని నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ పిల్లల నుండి పెద్దవారి వరకు డ్రగ్స్ వినియోగం అధికంగా ఉందనీ, వారికున్న ఒత్తిడిని,బాధలను, తగ్గించుకోవడానికి మద్యం, సిగరెట్, ఇతర మాదకద్రవ్యాలను ఉపయోగిస్తూ తాత్కాలిక ఉపశమనం పొందుతూ ఉంటారన్నారు. కానీ అది వదులుకోలేని వ్యసనంలా మారిపోతుందన్నారు. తద్వారా వారి భవిష్యత్తు అంధకారం అవుతుందనీ, ఈ మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యా సంస్థలు, ప్రధాన కూడళ్ల వద్ద అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కేవలం వినియోగించే వారి జీవితమే కాకుండా, వారి పై ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి కుటుంబ పరువు ప్రతిష్ట నాశనమైపోతాయనీ ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి తల్లిదండ్రులు మీ పిల్లలను తరచు గమనిస్తూ మాదకద్రవ్యాల జోలికి పోకుండా అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య మాదకద్రవ్యాల వినియోగం వలన ఎంతో మంది యువత వారి భవిష్యత్తును చీకటిమయం చేసుకుంటున్నారన్నారు. సమాజాభివృద్ధి యువత తోనే సాధ్యమనీ, అలాంటి యువత దుర్వ్యసనాలకు బానిస ఐతే సమాజాభివృద్ధి పతనం అవుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మేల్కొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు తెలిపారు. అలాగే ఆరోగ్యవంతమైన యువతే అభివృద్ధికరమైన సమాజాన్ని నిర్మించకలదు. కనుక ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటూ సమాజాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.

# విద్యుత్, రహదారులు, టెలికం సర్వీసులు కీలకం

**- టెలికంతోనే అభివృద్ధి సాధ్యం**

**- అదనపు సెక్రెటరీ డిపార్ట్మెంట్ అఫ్ టెలీకమ్యూనికేషన్స్, మినిస్టరీ అఫ్ కమ్యూనికేషన్స్ గుల్జార్ నటరాజన్**

**పాడేరు,జూన్26, ప్రభాతవార్త**





గిరిజన ప్రాంతంలో అభివృద్ధికి విద్యుత్, రహదారులు, టెలికం సర్వీసులు కీలకమని డిపార్ట్మెంట్ అఫ్ టెలీకమ్యూనికేషన్స్, మినిస్టరీ అఫ్ కమ్యూనికేషన్స్ అదనపు కార్యదర్శి గుల్జార్ నటరాజన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరెట్ సమావేశ మందిరంలో అదనపు సెక్రెటరీ డిపార్ట్మెంట్ అఫ్ టెలీకమ్యూనికేషన్స్, మినిస్టరీ అఫ్ కమ్యూనికేషన్స్ గుల్జార్ నటరాజన్, జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ తో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు సెక్రెటరీ డిపార్ట్మెంట్ అఫ్ టెలీకమ్యూనికేషన్స్ మాట్లాడుతూ జిల్లా ప్రగతి చాలా సంతృప్తి నిచ్చిందన్నారు. జిల్లాలో ఎన్జిఓ ఫామ్ ఏర్పాటు చాలా సంతృప్తి కలిగించిందని జిల్లాలో ఇటువంటి ఫామ్ ఏర్పాటుకు ప్రతిపాదించుచున్నట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో విద్యుత్, రహదారులు, టెలికం సర్వీసులు కీలకమని జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అభివృద్ధికి టెలికామ్ కీలకమన్నారు. జిల్లాలో విద్యా, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన మంచి ప్రగతిలో ఉందన్నారు. ప్రజలకు కమ్యూనికేషన్ చాలా అవసరం అన్నారు.అందరూ దృఢ సంకల్పంతో విధులు నిర్వహించి జిల్లా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించాలన్నారు. అదనపు సెక్రెటరీ డిపార్ట్మెంట్ అఫ్ టెలీకమ్యూనికేషన్స్, మినిస్టరీ అఫ్ కమ్యూనికేషన్స్ గుల్జార్ నటరాజన్ తన పర్యటనలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం లో పర్యటించారు. ముందుగా జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో సెల్ టవర్స్ పనితీరును పరిశీలించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యా, వైద్యం, టూరిజం, జన్మన్, పి.ఎం అవజ్ యోజనా, ఇళ్ల నిర్మాణాల ప్రగతి, వ్యవసాయ, బిజిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, డెష్ బోర్డు, డెల్టా రెంకింగ్ స్కోర్, నిధులు మంజూరు వ్యయం, నేటికీ పి ఎమ్ జన్మన్ లో 44 వేల గృహాలు నిర్మించడం జరిగిందని, బ్యాంక్ ఖాతా లేని వారిని గుర్తించి నేటికీ 8వేల బ్యాంక్ అకౌంట్స్ తెరవడం జరిగిందన్నారు. రూ.15 కోట్లు ఇన్సెంటివ్ మంజూరు అయిందన్నారు. అలాగే 2.50 వేల మంది రైతులలో 50 వేలమంది ఆర్గానిక్ పంటలు పండిస్తున్నారన్నారు. ట్రైబుల్ ప్రాంతాల్లో ఉన్న మోడల్ స్కూల్ అమలు తదితర అంశాలను వివరించారు. జిల్లాలో టెలి సర్వీసెస్ వివరించారు. జిల్లాలో 1591 టవర్స్ మంజూరు జరిగిందని, అందులో జిల్లా యంత్రాంగం 1584 మంజూరు చేయడం జరిగిందన్నారు. అరకు కాఫీ ఉత్పత్తులను వివరించారు. కార్యక్రమంలో గిరిజన ఉత్పత్తులపై ఏర్పాటుచేసిన స్టాల్ పరిశీలించగా జిల్లా కలెక్టర్ ఉత్పత్తులను వివరించారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌరమన్ పటేల్, సహాయ కలెక్టర్ చిరంజీవి నాగ వెంకట సాహిత్, బిఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.శేషాచలం, జియో డిజియం జి. సత్యప్రసాద్, ఎయిర్టెల్ డిప్యూటీ మేనేజర్ వై. మృణాల్, డిఆర్డిఎ పి.డి పి మురళీ, ఎపిఎపీడిసిఎల్ ఎస్ ఇ జి ఎన్ ప్రసాద్, ఐసిడిఎస్ పి డి జాన్సీరామ్, విద్యా పి. బ్రాహ్మజి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎల్ రజనీ, ఆరోగ్య శాఖ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం.. అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**పాడేరు,జూన్26, ప్రభాతవార్త**




పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జూన్ 26 సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా. టీ.ఎన్. రసూల్, జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. రాము, ఎక్సైజ్ సూపరింటెండెంట్ గౌరిశ్వరరావు మరియు కాలేజ్ ఎన్ఏబిఎ క్లబ్ సమన్వయకర్త డా. డి. గణేష్ ప్రసంగించారు. ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా. టీ.ఎన్. రసూల్ ప్రముఖులు మరియు విద్యార్థులకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా సంస్థలు ఒక బాధ్యతగల, మందు రహిత సమాజాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. ఆయన విద్యార్థులను నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ తీసుకోవాలని, తమ గ్రామాల్లో అవగాహన రాయబారులుగా మారాలని ఉత్సాహపరిచారు. జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ.రాము మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా పై చట్టపరమైన పరిణామాలు గురించి వివరించారు. ఆయన ఎన్ డి పీ ఎస్ చట్టం వివరించి, తగిన శిక్షలు గురించి తెలియజేశారు. ఆయన ప్రత్యక్షంగా జరిగిన కేసులని ప్రస్తావించి, విద్యార్థులను ప్రభుత్వ చర్యలకు సహకరించమని కోరారు. ఆంధ్రప్రదేశ్ను నషా ముక్త రాష్ట్రంగా మార్చడంలో సహకరించాలని అన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ గౌరిశ్వరరావు పాడేరు వంటి గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లోసమస్యలు మరియు భౌతిక వాస్తవాలు గురించి వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో సామాజిక భాగస్వామ్యం ఎంత అవసరమో వివరించారు. కాలేజ్ ఎన్ఏబిఎ క్లబ్ సమన్వయకర్త డా. డి. గణేష్ విద్యార్థులకు సమాజంలో మార్పు తీసుకురావడంలో ఎలాంటి పాత్ర పోషించాలో వివరించారు. విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందిస్తూ, పోస్టర్ ప్రదర్శనలు, అవగాహన ర్యాలీలు, సోషల్ మీడియా ప్రచారాల్లో పాల్గొనమని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అందరూ హృదయపూర్వకంగా పాల్గొని, ఈ ప్రయోజనాత్మక నషాముక్త భారత్ అభియాన్కు మద్దతు ప్రకటించారు.

## రేవళ్లులో ఉచిత వైద్య శిబిరం

**కొయ్యూరు జూన్ 26 ప్రభాతవార్త**



మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హేమంత్ ఆధ్వర్యంలో రేవళ్ల గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 62 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు గ్రామంలో ఎక్కువగా కీళ్ల నొప్పులు, వైరల్ ఫీవర్స్ ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. అందరికీ రక్త పోతలు తీసి, రక్త పరీక్ష చేసారు. అయితే గ్రామంలో ఎవరికీ మలేరియా లేదని తెలిపారు. వాతావరణ మార్పులు దృష్ట్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ ప్రశాంత్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ కళ్యాణం, హెల్త్ అసిస్టెంట్ అప్పారావు, ఏఎన్ఎం సత్యవతి, ఎంఎల్ హెచ్ పి సిరి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మర్రిపాలెంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం

**కొయ్యూరు జూన్ 26 ప్రభాతవార్త**




మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.సుధ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, యువత ఆరోగ్యం దెబ్బతీయడమే కాకుండా కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులకు గురై, సమాజమంతా నాశనం అవుతుందని హెచ్చరిస్తూ ఆమె విద్యార్థినులకు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు, అనంతరం విద్యార్థినులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అంతా కళాశాల నుండి మర్రిపాలెం గ్రామం వరకు ర్యాలీలో ప్లకారులతో పాల్గొన్నారు. కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగ వ్యతిరేకతకు సంబంధించి సంతకాల సేకరణ చేపట్టారు.

## చాపరాయి జలవిహారి అందాలను తిలకించిన అలహాబాద్ హైకోర్ట్ జడ్జి

**డుంబ్రిగుడరూరల్, జూన్26, ప్రభాతవార్త**



ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రమైన చాపరాయి జలవిహారి అందాలను తిలకించేందుకు అలహాబాద్ హైకోర్టు జడ్జి నీలన్ కుమార్ వాత్సవ్ గురువారం ఆయన సతీమణితో కలిసి చాపరాయి జలవిహారిలో సందర్శించారు. ఈ సందర్భంగా చాపరాయి జలవిహారి అందాలను తిలకించి చాపరాయి జలవిహారి అందాలు బాగున్నాయని పొగుడుతూ ఆనందంగా కాసేపు గడిపి వెనుతిరిగారు.

## పీవీటిజీ గ్రామసభలో సమస్యలు హోరు

**రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త**



మారేడుబాక పంచాయితీ ఊర్లకుపాడు గ్రామంలో గురువారం సర్పంచ్ తొంటా ఆదిరాజు అధ్యక్షతన పి. వి. టి. జీ గ్రామసభ జరిగింది. ప్రతీ ఒక్కరూ ఆధార్ కార్డు కలిగి ఆన్ లైన్ అప్డేట్ చేయించుకోవాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. గృహ నిర్మాణాలను. సకాలంలో. పూర్తి చేసుకోవాలని వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బిల్లులు ఇప్పించాలని లబ్ధిదారులు కోరారు. జి. శరభవరం నుండి మారేడుబాక రహదారి, ఊర్లకులపాడు.. కోసూరి వారి వీధి మధ్యలో కూలిన కల్వర్టు ను తిరిగి నిర్మించాలని గిరిజనులు కోరారు. ఊర్లకులపాడు గ్రామంలో ఐదు సి. సి రోడ్లు, ఇళ్లపై విద్యుత్ వై ర్లు వ్రేలాడుతున్నాయని అధికారులు దృష్టికి గిరిజనులు తెచ్చారు. గ్యాస్ లబ్ది పొందకుండా తమ పేర్లు గతంలో నమోదు వల్ల గ్యాస్ సౌకర్యాన్ని కోల్పోయామని గిరిజనులు వెల్లడించారు. వరి విత్తనాలు చెరుకుంపాలెం రైతుసేవా కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సర్పంచ్ ఆదిరాజు అన్నారు. ఊర్లకులపాడు గ్రామంలోఐదు ప్రాంతాల్లో 1,500 మీటర్లు సిసి రోడ్లు అవసరమని మాజీ సొసైటీ అధ్యక్షులు గణ జాల తాతారావు తెలిపారు. ఐ. సి. డి. ఎస్ సూపర్ వైజర్ వీరయ్యమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. రెవిన్యూ సేవలను ఆర్. ఐ. చెల్లయ్యమ్మ వివరించారు. 104 వై ద్య శిభిరం ద్వారా 50 మంది రోగులకు యం. ఎల్. హెచ్. పి సరస్వతి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, గణజాల తాతారావు, వెలుగు ఏ పి యం రామాంజనేయులు, పంచాయితీ కార్యదర్శి ఎల్. గంగాధర్ యాదవ్, వాసంశెట్టి గంగాధర్, ఉపాధి ఏ. పి. ఓ శ్రీనివాసరావు, ఆర్. ఐ చెల్లయ్యమ్మ, ఆర్. డబ్ల్యూ ఎస్ జే. ఇ సీతారాంనాయక్,, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, హెల్త్ అసిస్టెంట్ రాజబాబు,ఏ. ఎన్. యం రాజులమ్మ, అంగన్వాడీ వర్కర్స్, పద్మావతి, బుల్లమ్మ, ఆశ వర్కర్స్ శశికళ, రాజులమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు రాయితీ వరి విత్తనాలు పంపిణీ

**రాజవొమ్మంగి, జూన్ 26, ప్రభాతవార్త**



గిరిజన రైతులకి 90శాతంపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం రాజవమ్మంగి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన వ్యవసాయాధికారి చక్రధర్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఎంపిపి వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గణజాల తాతారావు, చీడిపల్లి అప్పారావు, పార్టీ నేతలు విత్తనాలను రైతులకు అందించారు అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ లోతా లక్ష్మణరావు మాట్లాడుతూ గిరిజన రైతులు విత్తనాలను సకాలంలో వినియోగించు కోవాలన్నారు. ఎంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ పంట నమోదులో ఇ. కె. వై. సి వెయ్యాలని అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్ది రాజు మాట్లాడుతూ పశువులను ఇంటి వద్దనే కట్టుకోవాలని పొలాల్లోకి వదలవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ఎంపిటిసి లు నల్లా సత్తిబాబు, సుంద్రు లోవలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, గణజాల తాతారావు, చీడిపల్లి అప్పారావు, జెట్టి మధు, వాసంశెట్టి గంగాధర్, కనిగిరి వీరబాబు వ్యవసాయ అధికారి, వ్యవసాయశాఖ ప్రదీప్,సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**ముంచంగిపుట్టు,జూన్ 26, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల పనసపుట్ పంచాయితీ పోతురాజు పుట్టు ఎంపీపీ ఎస్ పాఠశాలలో భాగ్యవతి సేవా సంఘం అధ్యక్షురాలు జర్రెలసర్పంచ్ బో ర్గం భాగ్యవతి ఆదేశాలతో సంఘ సభ్యులు విద్యార్థినీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. గురువారం ఎంపీపీ ఎస్ పాఠశాల పోతురాజు పుట్టులో ప్రధాన ఉపాధ్యాయులు లకే దాసు సమక్షంలో సభ్యులు పూర్ణ రావు పూర్ణమ్మ చేతులమీదుగా స్టడీ మీటర్స్ పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసు మాట్లాడుతూ భాగ్యవతి సేవా సంఘం ఆధ్వర్యంలో మండలంలో అనేక పాఠశాలలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు తమకు తోచినంత సొంత నిధులతో ఆర్థిక సాయం చేయడం శుభపరిమానమన్నారు. నేడు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించార న్నారు. ఒకపక్క సర్పంచ్ గా పంచాయతీ ప్రజలను సేవలందిస్తూ సేవ చేయాలనే సంకల్పంతో మారుమూల గిరిజన పాఠశాలలో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ తదితర సామాగ్రి పంపిణీ చేస్తూ మండలంలో మంచి పేరు ప్రఖ్యాతలు సర్పంచ్ భాగ్యవధికి దక్కుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటం కొంతమందికే దక్కుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు బొర్గం సింహాద్రి, కె రాజు, జె బలరం, రఘురాం, త్రినాథ్ జగబంధు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యలు పట్టించుకునే నాథుడే లేరు

**- పాడేరులో ఆల్ ఇండియా బీఎస్పీ పార్టీ గిరిజన సదస్సు**

**- ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ పరంజ్యోతి: మాజీ ఎమ్మెల్యేలకే రాజారావు**

**పాడేరు, జూన్ 26, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు నిమ్మకు నీరు ఎత్తినట్టు గిరిజన ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని బీఎస్పీరాష్ట్ర కోఆర్డినేటర్ డి. పరంజ్యోతి, మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు ఆన్నారు. అల్లూరి జిల్లా పాడేరు విఆర్ ఫంక్షన్ హాల్ లో బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు ఆధ్వర్యంలో జిల్లా లో అన్ని మండలాల నుంచి బీఎస్పి కార్యకర్తలు గిరిజన మేధావులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కోఆర్డినేటర్ డి. పరంజ్యోతి మరియు బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే లకే రాజారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొన్నాయని రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు నిమ్మకు నీరు ఎత్తినట్టు గిరిజన ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరని గిరిజన ప్రాంతంలో విద్య వైద్యం రోడ్లు మంచినీటి వసతులు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని గతంలో గిరిజనుల కోసం సబ్ ప్లాన్ నిధులు ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గిరిజన ప్రాంతంలో సమస్యలు తీర్చడంలో సఫలమయ్యారని నేటి ప్రభుత్వాలు పాలకులు గిరిజన సమస్యలు తీర్చడంలో విఫలమయ్యారని రానున్న రోజులలో ఆదివాసి గిరిజనలు కు బీఎస్పీ పార్టీ అండగా నిలబడి గిరిజన సమస్యలపై విస్తృత పోరాటాలు చేయడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నామని గిరిజన సమస్యలపై అధికారి పార్టీపై ఒత్తిడి తెచ్చి గిరిజన సమస్యలు తీర్చడంలో బీఎస్పీ పార్టీ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు నాడు జీవో నెంబర్ 3 తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో అనేకమంది నిరుద్యోగ లకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని కానీ నేటి పాలకులు గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసి జీవో నెంబర్ త్రీ ని ఎత్తివేసి గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే తానున్న రోజులలో బీఎస్పీ పార్టీ గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్యలపై అధికారులు ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకొచ్చి గిరిజన సమస్యలు తీర్చడంలో బీఎస్పీ పార్టీ తరఫున ముందుంతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి. పరంజ్యోతి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేలకే రాజారావు. ఎన్ ఎ డి రాష్ట్ర అధికార ప్రతినిధి. పి సత్యం రాష్ట్ర కార్యదర్శి. లక్ష్మి మహిళా విభాగం కన్వీనర్. స్వర్ణ అప్పారావు రాష్ట్ర కార్యదర్శి. శరణం దేవుళ్ళు జిల్లా అధ్యక్షులు. ఎం పండన్న జిల్లా ప్రధాన కార్యదర్శి అధిక సంఖ్యలో గిరిజన మేధావులు బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 6/27/2025 12:10 AM Page 1






# డ్రగ్ రహిత సమాజం కోసం నిరంతర కృషి చేద్దాం

- జిల్లా ఏఎస్పీ ఎల్. మోహన్ రావు
- జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం
- మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా పనిచేద్దాం



**పాయకరావుపేట జూన్ 26, ప్రభాతవార్త**

అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతున్న ఆధునిక యుగంలో డ్రగ్ రహిత సమాజం కోసం అంతా నిరంతర కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు పిలుపునిచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డిఆర్డిఏ ఇన్చార్జి పిడి డాక్టర్ సచి దేవి అధ్యక్షతన జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం,కూటమి పార్టీ నేతలు స్థానిక శ్రీ సాయి ఉత్సవ్ కళ్యాణ వేదికలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపనున్నట్లు తీవ్రంగా హెచ్చరించారు. మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా పనిచేద్దాం అని పిలుపునిచ్చారు.ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఏఎస్పి మోహన రావు పిలుపునిచ్చారు.జిల్లాలో మన పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా మత్తు పదార్థాల అక్రమ రవాణా ఆచూకీ తెలిస్తే ఉన్నపళంగా 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే అందుకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.దీనికి పూర్తిగా ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు.మాదకద్రవ్యాల నివారణకు పోలీస్ రెవెన్యూ తదితర ప్రభుత్వ విభాగాల అధికార యంత్రాంగంతో పాటు ప్రధానంగా యువత సహా అన్ని వర్గాల ప్రజలు కీలక భూమిక పోషించాలని ఏఎస్పీ మోహన్ రావు సూచించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన యువత తాను చేస్తున్న పని విడిచి పెడదారి పడుతుందని అంటూ ఆయన యువత సన్మార్గంలో నడవాలంటే డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దామని మోహన్ రావు పిలుపునిచ్చారు.అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారి,డిఆర్డిఏ ఇన్చార్జి పిడి డాక్టర్ సచి దేవి తమ సంప్రసంగంలో డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటుకు అంతా సమిష్టి కృషి చేయాలన్నారు.టిడిపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ నానాటికి పెచ్చు పెరుగుతున్న మాదకద్రవ్యాల నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాల నివారణ చర్యల ద్వారా ఆరోగ్యాన్ని మరింత పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన డ్రగ్ రహిత సమాజం సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు సహా అన్ని ర్గాల ప్రజలకు టిడిపి నేత కొప్పిశెట్టి వెంకటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి.అప్పన్న బాబు, కుమారస్వామి,లద్దు రామకృష్ణ సహా పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్ రాయవరం తహసిల్దార్లు ఆర్. నరసింహమూర్తి, ఎస్ఏ మహేశ్వరరావు, ఎంపీడీవోలు డి సీతారామరాజు, ఏ జయప్రకాశ రావు, పరిపాలన అధికారి సిహెచ్ రవికుమార్ వర్మ, మండల విద్యాశాఖ అధికారి కే ఎన్ గాంధీ తదితర అధికారులు సహా కూటమి పార్టీల నాయకులతో పాటు ఇందులో పాల్గొన్న పట్టణ వాసులతో కలిసి డ్రగ్ రహిత భారతావని కావాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట నగేష్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశి నాయుడు,మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు), పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు,టిడిపి తుని నియోజకవర్గ పరిశీలకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,ఆ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,గొర్లి రాజబాబు, పెద్దిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణరావు, నక్కపల్లి టిడిపి నాయకులు, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి బుజ్జి, గోసల చిన్న తాతారావు, నానేపల్లి రాఘవులు, జనసేన నాయకులు వెలగా సుధాకర్ రావు, జగ్గన్న దొర సహా కూటమి పార్టీల నాయకులు, పట్టణ వాసులు పలువురు పాల్గొన్నారు.

## వరి విత్తనములు పంపిణీ...

**ఎలమంచిలి, జూన్ 26, ప్రభాతవార్త**



పట్టణములోని వ్యవసాయ శాఖ రైతు సేవా కేంద్రంలో వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పెద్ద రకాల వరి విత్తనాలు అన్ని రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని రైతులు ప్రభుత్వం రైతుపై విత్తనాలను వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి పి మోహన్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, ఆడారి రమణబాబు, గొర్లె బాబురావు, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**అనకాపల్లి, జూన్ 26, ప్రభాతవార్త**



జిల్లాలోని సుందరయ్య పేట, వాడ్రాపల్లి గ్రామాల పాఠశాలల్లో బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు పీవీ చలపతిరావు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బిజెపి నాయకులు గంగుపాము నాగేశ్వరావు పదివేల రూపాయలు విలువచేసే సొంత నిధులతో నోట్ పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాకులు విరాట్ల నరసింహమూర్తి, పాఠశాల కమిటీ చైర్మన్ దుర్గారావు, కోలపర్తి శ్రీను, మల్ల మల్లయ్య నాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగపల్లిలో మూగజీవాలకు వైద్య పరీక్షలు

**కసింకోట, జూన్ 26, ప్రభాతవార్త**



మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామంలో మూగజీవాలకు నర్సింగ్ పల్లి పశువైద్య అధికారిని ఆల్బా జార్జ్ ఆధ్వర్యంలో మేకలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గురువులు మేకలు ఆరోగ్యంగా ఉండాలంటే నటల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**నర్సీపట్నం,జూన్ 26,ప్రభాతవార్త**




విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు కే.శివనారాయణరాజు అన్నారు. గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం కారుణ్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివనారాయణరాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థుల దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో శివసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా గబ్బాడ సచివాలయ వద్ద కూడా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు శివనారాయణరాజుతో పాటు గబ్బాడ ఉప సర్పంచ్ మాకిరెడ్డి రాజులనాయుడు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ అవుట్ సోర్సింగ్ కార్మికులు ర్యాలీ

**నర్సీపట్నం,జూన్ 26,ప్రభాతవార్త**



తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నర్సీపట్నం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలో గత 30 సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగంలో ఔట్ సోర్సింగ్ కార్మికులుగా వాటర్ సప్లై వీధి దీపాలు నిర్వహణ, పార్కులు, వర్క్ ఇన్స్పెక్టర్లు గాను, ఆఫీసు అటెండర్లు గాను, పంపు ఆపరేటర్లుగాను అనేక విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నామన్నారు. మాకు అరకొర రూ.13,087లతో మా కుటుంబ జీవనం గడవడం చాలా కష్టంగా ఉందని వాపోయారు. తమ న్యాయమైన ప్రధాన డిమాండ్లు అయిన అత్యవసర విభాగం అయినటువంటి నీటి సరఫరా, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల వారికి టెక్నికల్ రూ.29,200, నాన్ టెక్నికల్ రూ.24,500రూ. అమలు చేయాలని, 10 సంవత్సరాలు పై బడిన ఇంజనీరింగ్ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెచ్ఆర్పాలసీ అమలు, ఏపీసీఓఎస్ రద్దు చేస్తే కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికుల వలే మాకు కూడా పదవి విరమణ వయస్సును ఏపీసీఓఎస్ కార్మికులందరిని 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, ఇతర ఉద్యోగుల మాదిరిగా గ్రాడ్యూటితో పాటు కనీస ఫెంక్షన్ 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఈ ప్రాంతపు రైతులు స్టీల్ ప్లాంట్‌కు భూములు ఇచ్చేది లేదు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం,వేంపాడు గ్రామంలో ప్రభుత్వం ఆర్సిలార్ మిట్టల్,నిప్పన్ స్టీల్ ప్లాంట్ కు భూములు సేకరణ చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం వేంపాడు గ్రామంలో రైతులతో కలసి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎం.అప్పలరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.అప్పలరాజు మాట్లాడుతూ ఇప్పటికే నక్కపల్లి మండలం లో ఐదు వేల ఎకరాల సేకరించారని, ఆ భూములు ఇచ్చిన రైతులను, కూలీలను, మత్స్యకారులను పూర్తి స్థాయిలో ఆదుకోలేదని మరలా వేంపాడు, నెల్లి పూడి,తీనార్ల,సిహెచ్ పురం గ్రామాల్లో భూములు తీసుకుని ఈ మండలాన్ని ఏం చేయదలసికున్నా రని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే ఈ ప్రాంతాన్ని కాలుష్య కోరల్లో ముంచే బల్క్ డ్రగ్స్ కంపెనీలు, ప్రైవేటు స్టీల్ ప్లాంట్‌లు మాత్రమే కాదని, వ్యవసాయ రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలు,పారిశ్రామిక వేత్తలు లాభాలు కోసమే అభివృద్ధి పేరు చెప్పి భూములు సేకరించడం అత్యంత దారుణం అన్నారు.ఈ విధంగా భూములు మొత్తం సేకరిస్తే భవిష్యత్తులో వ్యవసాయ రంగం దెబ్బ తిని ఆహార ధాన్యాలు కొరత ఏర్పడి, తిండి గింజలు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ భూసేకరణ ప్రక్రియ వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, ఎం.శ్రీనివాస్,ఏ.అప్పలరాజు,ఏ.పాము,డి.నూకులు,పి.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన బలోపేతమే అందరి లక్ష్యం కావాలి

- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం(నాతవరం),జూన్ 26,ప్రభాతవార్త**

జనసేన పార్టీ బలోపేతమే అందరి లక్ష్యం కావాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. గురువారం నాతవరంలో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాలు, ఆశయాల మేరకే ప్రతీ ఒక్క జనసైనికులు నడుచుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుగుణంగా పని చేసిన వారికి తగిన స్థానం. గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే వ్యక్తి జనసేన అధ్యక్షులు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. భవిష్యత్ మరెన్ని కార్యక్రమాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. జనసైనికులు అందరూ కలిసిమెలిసి ఉండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, పంచాడ అసేన్ కుమార్, పోలుపర్తి శ్రీనివాస్, శేఖర్, మాకిరెడ్డి వెంకటరమణ, అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గన్నారు.

# నట్టల నివారణ ద్వారానే మూగజీవాల ఆరోగ్యం

- జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామ్మోహన్ రావు



**కసింకోట, జూన్ 26, ప్రభాతవార్త**

గొర్రెలు మేకలకు నటల నివారణ ద్వారానే ఆరోగ్యంగా ఉంటాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. రామ్మోహన్రావు తెలిపారు. కసింకోట మండలంలోని జమ్మాదులపాలెం గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణా కార్యక్రమాన్ని గురువారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.రామ్మోహన్ రావు ,అనకాపల్లి ఏరియా పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ బి. సౌజన్య ప్రారంభించారు.ఈ కార్యక్రమం వచ్చేనెల 10వ తారీఖు వరకు ఉంటుందని పేర్కొన్నారు.నట్టల నివారణ చేయడం ద్వారా జీవాలు ఆరోగ్యంగా చురుకుగా ఉంటాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంద తెలిపారు. జీవాల్లో మాంసం,ఉన్ని దిగుబడి నాణ్యత పెరుగుతుందని, పిల్లల్లో మరణాల సంఖ్య తగ్గుతుందని తెలిపారు.పొట్టేలు సగటున 2 కేజీల అధిక బరువు పెరిగి 10 శాతం ఎక్కువ లాభాన్ని పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఒకే ప్రదేశంలో మేపకుండా పచ్చిక బయలు తరచుగా నాలుగైదు రోజులకు ఒకసారి మార్చుతుండడం జీవాలను తేమగల ప్రాంతాల్లో మేపకుండా ఉంచడం వల్ల నట్టల్ని నివారించవచ్చు అని తెలిపారు.వాతావరణ పరిస్థితులు,మేత వనరులు, జీవుల ఉధృతి మొదలగు అంశాలను దృష్టిలో పెట్టుకొని సంవత్సరంలో మూడు నుండి నాలుగు సార్లు నివారణ మందులను త్రాగించాలన్నారు. వర్షాకాలం ముందు వర్షాకాలం తర్వాత డివార్మింగ్ చేయాలన్నారు. పేడ పరీక్ష ఫలితాలు అనుగుణంగా నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, ఎంపీటీసీ గూడెపు రాజు, ఒమ్మి శ్రీనివాస్, మురళి రమణ, కసింకోట పసు వైద్యాధికారిణి డా.సిహెచ్.చైతన్య మణి, పశుసంవర్ధక శాఖ సిబ్బంది గోపాలమిత్ర రైతులు పాల్గొన్నారు

# రెండు కేజీల గంజాయితో ఇద్దరు అరెస్టు

**గొలుగొండ జూన్ 26, ప్రభాతవార్త**



వాహన తనిఖీల్లో భాగంగా చిట్టెంపాడు జంక్షన్ వద్ద ఇద్దరు గంజాయి తరలిస్తూ పట్టుపడ్డారని గొలుగొండ ఎస్ ఐ పి రామారావు తెలిపారు. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం జోగంపేట కూడలికి సమీపంలో గల చిట్టెంపాడు వెళ్లే జంక్షన్ వద్ద స్కూటీపై వస్తున్న ఆడ, మగ ఇద్దరినీ తనిఖీ చేయగా గంజాయి గుర్తించామన్నారు. వీరు చింతపల్లి నుండి మర్రిపాలెం మీదుగా చిట్టెంపాడు జంక్షన్ వైపు వస్తుండగా స్కూటీ ఆపి తనిఖీ చేయగా డిక్కీలో గంజాయి బయటపడింది అన్నారు. పట్టుబడిన ఇద్దరు తాంబేలు యాకోబు, తాంబేలు లక్ష్మి కట్టబంద గ్రామం చింతపల్లి నివాసులుగా ఉంటున్నట్టు వివరాలు సేకరించామన్నారు. పట్టుబడిన స్కూటీ తో పాటు గంజాయి ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని అన్నారు. కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. ప్రజలు ఎవరైనా అక్రమ మత్తు పదార్థాలు రవాణా చేసినా నిల్వ, విక్రయాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తప్పవని ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజంలో కూడా చెడు అలవాట్లు పెరుగుతున్నాయని ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలు తమ పిల్లలను సరైన మార్గంలో నడిచేలా చూసుకోవాలన్నారు. నిరంతరం నిఘాతో పర్యవేక్షణ జరుగుతుందని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీజీ సెట్‌లో సత్తా చాటిన నర్సీపట్నం డిగ్రీ కళాశాల విద్యార్థులు

**నర్సీపట్నం,జూన్ 26,ప్రభాతవార్త**



పీజీ సెట్ ఫలితాల్లో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాజు తెలిపారు. ఎం.కామరాజు(హిస్టరీ)లో 24వ ర్యాంకు, జె. వరలక్ష్మీ(కామర్స్)లో 101వ ర్యాంకు, కె. చాందిని(బోటనీ)లో 127వ వార్డు, ఎల్.అశ్విని(బోటనీ)లో 241వ ర్యాంకు, సీహెచ్. మోనిక (పొలిటికల్ సైన్స్) లో 256వ ర్యాంకు, కె.నందిని (బోటనీ) 307వ ర్యాంకు, సిహెచ్.దుర్గాప్రసాద్ (కామర్స్) 347, కె. సంజన (బోటనీ) 379వ ర్యాంకు, ఎన్.రోహిణి(బోటనీ) 587వ ర్యాంకు, జీ.రమ్య రాజేశ్వరిదేవి (కెమికల్ సైన్స్) 610వ ర్యాంకులు సాధించారని చెప్పారు. కళాశాలలోని సౌకర్యాలను, ల్యాబ్ ను ఉపయోగించుకొని కష్టపడి చదవి భవిష్యత్లో మరిన్ని మంచి ర్యాంకులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పాయరావుపేట నూతన తహశీల్దార్‌గా మహేశ్వరరావు ఉద్యోగ బాధ్యతల స్వీకరణ

**పాయకరావుపేట జూన్ 26, ప్రభాతవార్త**



స్థానిక మండల తహసీల్దార్‌గా ఎస్ఏ మహేశ్వరరావు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అనకాపల్లి జిల్లా మునగపాక తహసిల్దార్‌గా బాధ్యతలు నిర్వహించిన ఈయన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాయకరావుపేట మండల తహశీల్దార్ గా బదిలీపై వచ్చారు. ఇటీవల వరకు ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన గంధి సత్యనారాయణ కసింకోట మండలానికి నెల రోజుల క్రితం బదిలీ అయిన విషయం తెలిసిందే.ఈ మేరకు ఆయన స్థానంలో తహశీల్దార్ గా మహేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెవెన్యూ విభాగానికి సంబంధించి మండల వ్యాప్తంగా గల ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అతిథి అధ్యాపకుల కోసం ఇంటర్వ్యూలు..


**ఎలమంచిలి, జూన్ 26, ప్రభాతవార్త**



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిజిక్స్, మ్యాథ్స్‌లో బోధించుటకు అతిథి అధ్యాపకులు కోసం ఈ నెల 30 తారీఖు లోపు సంప్రదించవలసిందిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ కోరారు. ఫిజిక్స్, మ్యాథ్స్, సంబంధిత పీజీ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత చెంది ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలసిందిగా కోరారు.

## రహదారి లేక విద్యార్థుల ఇక్కట్లు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్దదొడ్డి గళ్ళు శివారు సీతంపాలెం నుండి పెద్ద బోదుగల్లం హైస్కూల్ కు వెళ్లే విద్యార్థులు రహదారి లేకపోవుటచే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు అసలే కోతి ఆపై తేలుకుట్టెను అన్న చందముగా రోడ్లు అంతంత మాత్రము గానే ఉండడం, ఈ వర్షాలకు మరింత దారుణముగా రోడ్లు ఉండటం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు .దీనితోపాటు ప్రతిరోజు సీతంపాలెం నుంచి పెద్ద బోదుగల్లం మీదుగా నక్కపల్లి వెళ్లే వాహన దారులు ఎంతోమంది సరియైన రహదారు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రతిరోజు తల్లిదండ్రులు విద్యార్థులను బడికి పంపాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. కావున అధికారులు ఎలాగైనా సీతంపాలెం నుంచి పెద్ద బోదుగల్లం వెళ్లే రహదారిపై దృష్టి సారించి, వెంటనే రోడ్డు మార్గాన్ని బాగు చేయించి విద్యార్థులకు బాటసారులకు వాహనదారులకు గ్రామ ప్రజలకు అందరికీ తగు న్యాయం చేయవలసినదిగా కోరుతున్నారు.

## స్నేహితుడే కాలయముడు..!

**- స్నేహితుడిని హతమార్చి పరారైన నిందితుడు అరెస్టు - వివాదమే హత్యకు కారణం**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



స్నేహితుడే కాల యముడయ్యాడు.. చిన్నపాటి వివాదం కారణంగా స్నేహితుడిని హత్య చేసి పరారయ్యాడు.. న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదగంట్యాడ, ఆటోనగర్లో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు..ఈ నెల 22 తేదీన పెదగంట్యాడ దఱిటోనగర్ లో స్నేహితుడుని హత్యచేసి పరారైనా హంతకుడుని బుధవారం పెదగంట్యాడ ప్రాంతంలో న్యూ పోర్టు సీఐ కామేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ ఐ కె.శ్యాంసుందర్ బృందం కలసి పట్టుకొని అరెస్ట్ చేశారు. గురువారం న్యూ పోర్టు పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సౌత్ ఏసీపీ టి త్రినాథ్ వివరాలను వెల్లడించారు. ఛత్తీస్గడ్, జగదల్పూర్ ప్రాంతానికి చెందిన మహాదేవ్ (25) నరేష్ (28) జీవన ఉపాధి కోసం పెదగంట్యాడ పారిశ్రామిక ప్రాంతంలో స్టీల్ యార్డ్ లో కూలీలు గా చేరి, అక్కడే అద్దెకు ఇల్లు తీసుకొని నివాసం వుంటున్నారు. ఈ నెల 22 వతేదీ ఆదివారం సాయంత్రం నివాసంలో ఇద్దరు మద్యం మత్తులో ఇద్దరు మిత్రుల మధ్య చెలరేగిన వివాదం లో నరేష్ (28) మహాదేవ్ (25) తలపై కర్రతో బలంగా కొట్టడంతో మహాదేవ్ అక్కడికి అక్కడే ప్రాణాలు కోల్పోవడం తో అనంతరం మహాదేవ్ మృతదేహాన్ని, పక్కనే వున్నా పొదలల్లో పడేసి అక్కడి నుండి పరారయ్యాడని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఆదేశాలతో ఎస్సై శ్యాంసుందర్ రెండు బృందాలుగా ఏర్పడి ఛత్తీస్గడ్, పెదగంట్యా డపారిశ్రామిక ప్రాంతంలో హంతకుడుకై గాలింపు చర్యలు చేపట్టి బుధవారం సాయంత్రం నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.. అనంతరం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు..నిందితుడు నరేష్ పై ఛత్తీస్గడ్ ఉమ్మర్ పోలీస్ స్టేషన్లో హ త్యకేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తక్కువ సమయంలో హత్యా కేసును చేధించి నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు..

## నూకాంబికా దేవి ఆలయంలో వారాహి నవరాత్రులు

**అరిలోవ, జూన్ 26, ప్రభాతవార్త**



పాత డెయిరీ ఫారం వెటర్నరీ కాలనీల వెలసిన శ్రీ నూకాంబిక ఆలయంలో వారాహి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం విఘ్నేశ్వర పూజ మండపారాధన కలశస్థాపన తో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనట్లు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి సహస్రనామాలతో హోమం చేపట్టారు. తొమ్మిది రోజులు పాటు ఉదయం సాయంత్రం ఈ హోమం నిర్వహించనున్నట్లు అర్చకులు వివరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్న తరించాలని కోరారు.

## వైసిపి నాయకులకు కృతజ్ఞతలు

**విశాఖపట్నం, జూన్ 26 ప్రభాతవార్త**



వైయస్సార్సీపీ 49 వ వార్డ్ అధ్యక్షులుగా నియమకం చేసిన వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, పార్టీ పెద్దలకు 49 వ వార్డు అధ్యక్షులు అయినటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువైందని తనను గుర్తించి పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖ జిల్లా అధ్యక్షులు, కొత్త నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు కు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ 49 వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకర్రావు తనను బలపరిచారని వారికి కూడా కృతజ్ఞతలు తెలిపారు.

## మేఘాద్రిగడ్డ డ్యామ్‌లో దిగడం ప్రమాదకరం:పెందుర్తి సిఐ

**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**





మేఘాద్రిగడ్డ డ్యామ్ లో స్నానానికి లేదా ఈత కొట్టడానికి దిగడం అత్యంత ప్రమాదకరమని పెందుర్తి సీఐ సతీష్ కుమార్ సూచించారు.. గురువారం మేఘాద్రిగడ్డ డ్యామ్ వద్ద పర్యాటకులు ప్రమాదకరంగా నీటిలో ఈతా, స్నానాలు చేస్తున్నారని సమాచారం అందడంతో, ఆయన వెంటనే స్పందించి, పోలీస్ సిబ్బందిని అక్కడికి పంపించారు. పోలీసులు అక్కడికి చేరుకొని, నీటిలో ఉన్న పర్యాటకులను సురక్షితంగా బయటకు రప్పించారు. నీటిలో దిగడం ప్రాణాపాయమని కౌన్సిలింగ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు ప్రాణాలకే ముప్పుగా మారవచ్చని వారికి వివరించారు.మేఘాద్రిగడ్డ డ్యామ్ వద్ద నీటిలో దిగడం, ఈతా లేదా స్నానం చేయడం అత్యంత ప్రమాదకరం అన్నారు. ప్రజలందరికీ భద్రతపై అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా సిఐ సతీష్ కుమార్ అన్నారు.. ఇలాంటి ప్రవర్తనలపై నిఘా కొనసాగుతుందన్నారు.

## ప్రభుత్వ స్థలం కబ్జా జరగకుండా చూడాలని ఫిర్యాదు

**మాధవధార, జూన్ 26, ప్రభాతవార్త**



జీవీఎంసీ 51వ వార్డు గాంధీ నగర్ గెడ్డని ఆనుకొని ఉన్న ప్రభుత్వం స్థలం ఖాళీ ప్రదేశంలో కొంత మంది ఆక్రమణదారులు ఆక్రమించబోతున్నట్లు గాంధీనగర్ ప్రజలు 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ దృష్టికి తీసుకువచ్చారు.విషయంపై రెయ్యి వెంకటరమణ గోపాలపట్నం తాసిల్దార్ కు విషయం తెలియపరిచారు.తక్షణమే సర్వేర్లు,గ్రేడ్ 1 వీఆర్వో, 290 సచివాలయం వీఆర్వో తో స్థలాని పరిశీలించి సర్వే చేయాలనీ,ప్రభుత్వ స్థలం పరిరక్షణకు ఫెన్సింగ్ వేయాలని కోరారు.

## వైభవంగా వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**గాజువాక,జూన్ 26,ప్రభాతవార్త**



శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు గాజువాక సమీపం,87 వ వార్డు,వడ్లపూడి ఈసేవ మైదానంలో గురువారం ప్రారంభంయ్యాయి. పాంచరాత్ర ఆగమ పండితులు శ్రీమాన్ ఇరగవరపు వెంకట వాసు స్వామి పర్యవేక్షణలో అమ్మవారి భారీ ప్రతిమను ఏర్పాటు చేశారు. ఆగమ స్మార్త పండితులు వ్నేకట హరీష్ శర్మ నిర్వహణలో వారి బృందం వేడుకను నిర్వహించగా తొలిపూజలో వార్డు కార్పొరేటర్ బొండా జగన్,బీజేపీ సీనియర్ నేత కరణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు పాల్గొన్నారు. తొమ్మిది రోజుల పాటు రోజుకొక కార్యక్రమంతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో రాజేష్ శర్మ,నాయకులు సోంబాబు,విజయరామరాజు,రాజన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో డ్రగ్స్‌కు దూరంగా ఉండేటట్లు చేద్దాం - తాసిల్దార్, సిఐ పిలుపు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిగా డ్రగ్స్ లేని ప్రాంతంగా మార్పు తీసుకొచ్చే విషయంలో యువత విద్యార్థులు స్వచ్ఛంద సంస్థలు మేధావులు గ్రామ ప్రజలు సహకరించాలని అలా సహకరించినప్పుడే పూర్తిగా నిర్మూలన చేయగలుగుతామని తాసిల్దార్ ఆర్ నరసింహ మూర్తి, సీఐ కె, కుమార్ స్వామిలు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యాంటీ డ్రగ్ దినోత్సవం సందర్భంగా నక్కపల్లి పట్టణంలో



నిర్వహించిన డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం" అనే ప్రజా చైతన్య కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## ముంచంగిపుట్టులో రెచ్చిపోతున్న దొంగలు..

**మూడు దుకాణాల్లో చోరీ.....నగదు, పలు కిరాణా సామాన్ల చోరీ..**

**ముంచంగిపుట్టు, జూన్ 26, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో రాత్రి సమయాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. దుకాణ సముదాయాలే లక్ష్యంగా చేసుకొని పలుచోరీలకు పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలో గల ఉన్నా. ప్రభాకర్ రావుకు చెందిన శ్రీలక్ష్మి కిరాణా జనరల్ స్టోర్స్, రమణ కు చెందిన బార్బర్ షాప్, కె.వి.ఆర్ నాగరాజు కు చెందిన మెడికల్ షాపుల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఈ దుకాణాల్లో నగదు తో పాటు పలు కిరాణా సామాన్లు దొంగలు ఎత్తుకుపోయారు. రాత్రి ఒంటి గంట నుండి తెల్లవారుజాము మూడు గంటల మధ్య చోరీ జరిగినట్లు పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ లో రికార్డు అయి ఉంది. ఈ చోరీలకు పాల్పడుతున్నది ఒక మహిళగా సిసిటీవీలో కనబడుతోంది. గడిచిన మూడు నెలల క్రితం ఇదే మహిళ పలు దుకాణాల్లో చోరీకి పాల్పడినట్లు అప్పట్లో సిసి టీవీ ఫుటేజ్ లో నమోదయి ఉంది. మూడు నెలల అనంతరం మరల అదే మహిళ తాజాగా బుధవారం దుకాణాల్లో చోరీకి పాల్పడింది. బాధితులు ఇచ్చిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు చోరీకి గురైన దుకాణాలను సందర్శించి సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నారు. చోరీలకు పాల్పడుతున్న మహిళ ఇనుపరాడు సహాయంతో దుకాణాల తాళాలను గొల్లెలను విరగొట్టి చోరీలకు పాల్పడుతుంది. నిత్యం ఏదో ఒకచోట చోరీలు జరుగుతుండడంతో మండల వాసులు భయందోళనకు గురవుతున్నారు. పోలీసు ఉన్నతాధికారులు రాత్రి సమయాల్లో పోలీస్ గస్తీని ముమ్మరం చేసి చోరీలు జరగకుండా చూడాలని మండలవాసులు, వ్యాపారులు పోలీస్ అధికారులను కోరుతున్నారు.

## గృహ బిల్లులకు లబ్ధిదారులకు చెల్లింపులు ప్రారంభం

**- హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు వెల్లడి**

**పాడేరు,జూన్ 25, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామ రాజు జిల్లాలో జన్మన్ గృహ పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం 25 వేల మంది లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేసిందని గృహనిర్మాణ సంస్థ అల్లూరి జిల్లా ప్రాజెక్ అధికారి బి.బాబు పేర్కొన్నారు.గ తకొంత కాలంగా పెండింగ్లో ఉన్న బిల్లులక సంబంధించి రూ/.21.71 కోట్లు విడుదల చేసిందని పీడీ వెల్లడించారు. లబ్ధిదారులకు గురువారం నుండి బిల్లులు చెల్లింపులు. వారి వారి ఖాతాల్లో జమ కావడం ప్రారంభం అయ్యాయని పీడీ బాబు తెలిపారు. లబ్ధిదారులకు పెండింగ్ బిల్లులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకున్నామని లబ్ధిదారులు గమనించి సద్వినియోగం చేసుకోవాలని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ బాబు కోరారు.

## గంజాయి పట్టివేత, నిందితుడు అరెస్ట్

**కొయ్యూరు జూన్ 26 ప్రభాతవార్త**



రూ. 1,91,875 విలువగల 38.375 కిలోల గంజాయిని పోలీసులు గురువారం పట్టుకొని నిందితులను అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి మంప ఎస్సై, కొయ్యూరు ఇన్చార్జి ఎస్ఐ కె. శంకరరావు వారికి గంజాయి రవాణా గురించి వచ్చిన సమాచారంపై గురువారం మధ్యాహ్నం మండలంలోని చీడిపాలెం జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా జిల్లా లోని గూడెం కొత్త వీధి మండలం, రొంపుల గ్రామానికి చెందిన గొల్లోరి బొంజిబాబు అనే వ్యక్తి అన్నవరం నుండి 38.375 కేజీల గంజాయిని స్కూటీ మీద నర్సీపట్నంకు తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీనితో గంజాయి కలిగిన స్కూటీతో సహా నిందితున్ని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. ఈ గంజాయి విలువ రూ. 1,91,875 లు ఉంటుందని ఎస్ఐ శంకర్రావు తెలిపారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో నషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం

**చింతపల్లి జూన్ 26 ప్రభాతవార్త**



చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. విజయభారతి సూచన మేరకు నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగంపై కలిగే నష్టాలు గురించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. శ్రీనివాస్ పాత్రుడు వివరించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్. వి. రమణ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు సేవించిన, రవాణా చేసిన చట్టరీత్య శిక్షింపబడతారు అని వివరించారు. మాదకద్రవ్యాల వలన తీవ్ర మానసిక, శారీరక బడలికలు కలుగుతాయని కాబట్టి యువత వాటికి దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశాన్ని మాదకద్రవ్యాల నిర్మూలన దేశముగా తీర్చిదిద్దే బాధ్యత యువత చేతుల్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవీంద్ర నాయక్, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకురాలు కే .లీల పావని మరియు అధ్యాపక , సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వ్యతిరేకంపై ర్యాలీని నిర్వహించారు.

## గంజాయిపై అవగాహన ర్యాలీ

**చింతపల్లి జూన్ 26 ప్రభాతవార్త**



గంజాయి వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ చింతపల్లి పోలీస్ శాఖ అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. స్థానిక సీఐ ఎం వినోద్ బాబు నేతృత్వంలో ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమం పాత బస్టాండ్ నుండి హనుమాన్ జంక్షన్ వరకు సాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గంజాయి వంటి పంటలను పండించడం నేరమని, వాటిని సేవించడం వల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే అవకాశం ఉందన్నారు. యువత గంజాయి వంటి వాటి జోలికి వెళ్లకుండా ఉండాలన్నారు. గంజాయి పండించడం గాని, రవాణా చేయడం గాని లేదా వాటిని సేవించడం కానీ చేయకూడదన్నారు. గంజాయి వంటి మహమ్మారి బారిన పడకుండా ప్రతి ఒక్కరు కుటుంబాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మత్తు పదార్థాలను తీసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూష దేవి, ఎంపీడీవో యుఎస్. వి. శ్రీనివాసరావు, టిడిపి నాయకుడు రీమల ఆనందరావు, ఉపాధ్యాయులు, సిఆర్పిఎఫ్ సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజం కోసం చింతూరు ఐ.టీ.డి.ఏ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ

**చింతూరు జూన్ 26 ప్రభాతవార్త**



డ్రగ్స్ రహిత సమాజం కోసం అందరు కృషి చేయాలనీ కోరుతూ గురువారం చింతూరు ఐ టీ డి ఏ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, చింతూరు సబ్ డివిజన్ ఎస్డిపిఓ అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా ముఖ్య అతిథులుగా హాజరైనారు. చింతూరు ఐ టీ డి ఏ నుండి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పోలీస్,రెవెన్యూ, మెడికల్, ఎక్సైజ్, ఫారెస్ట్,విద్య శాఖ అధికారులు మరియు విద్యార్థులతో ర్యాలీ చేస్తూ, మాదకద్రవ్యాల వినియోగం నకు వ్యతిరేకంగా, డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు, డ్రగ్సును తరిమికొడదాం యువతను కాపాడుదాం, అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. చింతూరు మెయిన్ సెంటర్ లో మానవహారం గా ఏర్పడి, అధికారులు, చింతూరు ప్రజలు మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ నిర్ములనలో యువత పాత్రను వివరించారు. ఈ కార్యక్రమములో ఏ పి ఓ జనార్దనరావు, చింతూరు సి ఐ దుర్గాప్రసాద్, ఎస్ ఐ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**అరకు రూరల్ జూన్ 26 :ప్రభాతవార్త**




అరకులోయలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అరకులోయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహించిన రక్తదాన శిబిరానికి అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 70 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా దృక్పథంతో దేశవ్యాప్తంగా 70 వేల రక్తపు యూనిట్లను సేకరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి జిల్లాలో రక్తపు నిలువలు పెంచేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దోన్నుదొర మాట్లాడుతూ రక్తదాన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానాన్ని ఇవ్వడానికి ప్రజలుస్వచ్ఛందంగా ముందుకి రావడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. దాతలకు ప్రోత్సహిస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిరు బహుమతులు అందజేశారు. కాగా అరకులోయలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి 42 యూనిట్లు రక్తాన్ని సేకరించిన నిర్వాహకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి అందజేశారు. ఇదిలా ఉండగా జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డి ఐ ఓ డాక్టర్ కమల కుమారి, ఏ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రతాప్, డాక్టర్ రాఘవేంద్ర, విజయనగరం జోన్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దోన్నుదొర, పాడేరు స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఇన్చార్జి శ్రీనివాస్, అరకు బ్రాంచ్ ఇన్చార్జి అరుణ్ కుమార్, సిబ్బందితోపాటు రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు వైస్ చైర్మన్ గంగరాజు, కార్యదర్శి గౌరీ శంకర్రావు, స్టేట్ సభ్యులు బొర్రా నాగరాజు,కోశాధికారి సూర్యారావు సభ్యులు సంజీవరావు,రవి, సుబ్రహ్మణ్యం,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులు

**పాడేరు,జూన్26, ప్రభాతవార్త**



ఆషాడ మాసం ప్రారంభం అయిన సందర్భంగా మినుములూరు పంచాయితీ, సంగోడి గ్రామం లో స్పటిక శివలింగ మూర్తి గా కొలువై ఉన్న శ్రీ శ్రీ పార్వతీ సమేత సిద్ధి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో అత్యంత శక్తివంతమైన, సకల శుభాలని కలిగించే శ్రీ శ్రీ వారాహి అమ్మవారి గుప్త నవరాత్రులు ఈరోజు నుండి వైభవంగా ప్రారంభమైనవి. ఈ సందర్భంగా 9 రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. పూజానంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు వితరణ చేయబడును. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ నిర్వాహకులు అయినటువంటి బ్రహ్మకుమారీస్ విజయ, శారదా, శాంతి,సుమిత్ర, అంకిత అక్కయ్యలు వారి ప్రోత్సాహం మరియు గ్రామస్తుల సహాయ సహకారాలుతో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రారంభమైనవి. అంతేకాక ఆఖరిరోజున అమ్మవారికి లోక కల్యాణార్థం వారాహి హోమం నిర్వహించబడును.వారాహి హోమం చేయడం వలన శత్రువులను జయించవచ్చు, భయం తొలగిపోతుంది, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసం లభిస్తాయి, అలాగే సంపద, కీర్తి, హోదా లభిస్తాయని ఇది కాకుండా, గ్రహాల యొక్క ప్రతికూల ప్రభావాలను తొలగించి, అనుకూల శక్తులను పెంచడానికి కూడా వారాహి హోమం చేస్తారు అని ఆలయ అర్చకులు తెలియచేశారు.

## ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లాను కలిసిన సాలాపు

**గాజువాక,జూన్26,ప్రభాతవార్త**



ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ను సీనియర్ టీడీపీ నాయకులు,ప్రముఖ గుత్తెదారుడు సాలాపు రామారావు (చిన్నా ) బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం టీడీపీ క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టి కి తీసుకెళ్లారు. అలాగే పార్టీ కోసం పని చేసినవారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించారని,ప్రజా సమస్యలు తో పాటు,పార్టీ కోసం కష్టబడ్డవారికి తగిన గుర్తింపు లభించే విదంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ హామీ ఇచ్చినట్లు సాలాపు రామారావు తెలిపారు. పల్లా ను కలిసిన వారిలో విజయ్,శంకర్ తదితరులు ఉన్నారు.

## విశాఖ పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ కమిషనర్

**విశాఖపట్నం జూన్ 26 ప్రభాతవార్త**



విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి ను మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో గురువారం కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ జీవీఎంసీ అభివృద్ధిలో భాగంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ తదితర సమస్యలపై పరస్పరం చర్చించుకున్నారు.

## వేడుకగా శ్రీ జగన్నాథ స్వామివారి శాంతి కల్యాణం

**విశాఖపట్నం, జూన్ 26. ప్రభాతవార్త**



టౌన్ కొత్త రోడ్డులోని శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవాల సందర్భంగా లోక కళ్యాణార్థం బలబద్ర,సుభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారికి వైఖానస ఆగమ సంప్రదాయంలో గురువారం సాయంత్రం శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. మంగళవాయిద్యాలు, వేద మంత్రములతో ఆలయ అర్చకులు రంగనాథ ఆచార్యులు, జగన్నాథచార్యులు, వేడుకగా శ్రీ జగన్నాథ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో టి రాజగోపాలరెడ్డి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వీ రాజశేఖర్, ఆలయ సిబ్బంది ప్రసాద్, సిహెచ్ శ్రీరామ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**గాజువాక,జూన్ 26,ప్రభాతవార్త**



యువత మత్తు పదార్థాలకు,మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మీ అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం,ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....స్నేహితుల ఒత్తిడి వల్ల, మానసిక సమస్యల వల్ల, ప్రయోగాలు చేయాలనే స్వభావం వల్ల, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, దీనివల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వల్ల భవిష్యత్తు దెబ్బతింటోందని, ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, నేర ప్రవృత్తి పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల వచ్చే అనర్థాలను అంతా గమనించి, వాటికి దూరంగా ఉండాలన్నారు. సమావేశంలో కళాశాల ఆంగ్ల భాషా అధ్యాపకురాలు ఈగల్ క్లబ్ కార్యదర్శి ఎ. రోజా జాతీయ సేవా పథకం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినిలు, ఈగల్ క్లబ్ సభ్యులు , జాతీయ సేవా పథక వలంటీర్లు పాల్గొన్నారు.

## స్వార్థ ప్రయోజనాల కోసం పరిశ్రమలను అడ్డుకోవడం తగదు: డిసిఎమ్మెస్ చైర్మన్ కృష్ణ

శృంగవరపుకోట, జూన్ 26 ప్రభాతవార్త: కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం పరిశ్రమలు అడ్డుకుంటున్నారని అది వారికి తగదని డీసీఎంఎస్ చైర్మన్ గొంపకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని కిల్తపాలెం పంచాయతీ జిందాల్ సంస్థ కార్యాలయం వద్ద పరిశ్రమలు రావాలి అభివృద్ధి జరగాలి అంటూ జిందాల్ భూనిర్వాసితులు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం డీసీఎంఎస్ చైర్మన్ గొంప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చిన్న



పెద్ద తరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేస్తుందని ఇందులో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో జిందాల్ సంస్థ సహాయ సహకారాలతో పది పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. పరిశ్రమలు రావడం వలన భూనిర్వాసితులతో పాటు స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు ఉంటాయన్నారు. మరి పరిశ్రమలు వస్తున్నప్పుడు రాజకీయాలకతీతంగా అందరూ ససకరించాలే తప్పా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన తెలిపారు. భూనిర్వాసితుల సమస్యలు ఏమైనా ఉన్నా అవి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతేగానీ అభివృద్ధిని అడ్డుకోవడం లబ్ధి పొందడం కోసం భూనిర్వాసితులను అడ్డుపెట్టుకుని ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టడం మానుకోవాలని ఆయన తెలిపారు. ఈసందర్భంగా భూనిర్వాసితులు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భూనిర్వాసితులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు మరింత పెరగాలి

కొమరాడ, జూన్ 26 ప్రభాతవార్త : గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో చేరిన విద్యార్థులకు పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. కొమరాడ మండలం అంకుళ్ళవలస, రావి కర్రవలస గ్రామాల్లోని గిరిజన సంక్షేమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారితో కలిసి కలెక్టర్ గురువారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించిన ఆయన అక్కడి విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మరింత పెరగాలని ఆదేశించారు. అలాగే గురువారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, అందులో భాగంగా పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య మరింత పెరగాలని తెలిపారు.



ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఈ విషయాన్ని తల్లితండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులను చేర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది ప్రవేశాలు పెరగాలని కలెక్టర్ తేల్చిచెప్పారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని, కిచెన్ గార్డెన్ నిర్వహించాలన్నారు. చేరిన ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ఖచ్చితంగా కేటాయించాలని, తద్వారా ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఉపాధ్యాయులకు వివరించారు. ఈ ఆకస్మిక తనిఖీలో ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల రహిత సమాజంగా రూపొందించాలి: ఎమ్డీఒ




కురుపాం, జూన్ 26 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాల రహిత సమాజంగా రూపొం దించాలని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ఉమామహేశ్వరి అన్నారు. గురువారం కురుపాంలో నాసా ముక్త భారత్ అభినయ కార్యక్రమములో భాగంగా కురుపాం పోలీస్ ఎక్సైజ్ శాఖ ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది వెలుగు జూనియర్ కాలేజ్ పలు పాఠశాలలు సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులతో భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం రావాడ రోడ్ జంక్షన్లో మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ ఉపయోగించడం వలన జరిగే అనర్ధాలు కోసం ఎంపీడీఓ ఉమామహేశ్వరి, తహశీల్దార్ జయ, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణరావు ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పలు విషయాలపై అవగాహన కల్పించారు.

## గొర్రెల్లో నట్టల నివారణ మందుల పంపిణీ

లక్కవరపుకోట, జూన్ 26 ప్రభాతవార్త: మండలంలోని పలు గ్రామాలలో గల మేకలు గొర్రెలలో నట్టల వ్యాధి నివారణకు మందులు ఆయా గ్రామ సర్పంచ్ల ఆధ్వర్యంలో ఎల్ కోట పశు వైద్యశాల డాక్టర్ ఎస్ దేవరాజు పంపిణీ చేసారు రంగరాయపురంలో సర్పంచ్ కరెడ్ల రామలక్ష్మి భర్త అప్పన్న దొర అలాగే కిత్తన్నాపేట గ్రామంలో సర్పంచ్ దుక్క వెంకటరావు ఆధ్వర్యంలో పంపిణీ చేసారు. పశువుల్లో నట్టల వ్యాధి కారణంగా మేకలు గొర్రెలు నీరసం అయి ఆహారం సరిగ్గా తీసుకోకుండా వాటిని ఒక చోట నుంచి ఇంకో చోటకి తరలించే తప్పుడు వెనుకబడిపోతాయని ఈ లక్షణాలు కనిపిస్తే గొర్రెలు మేకల్లో నట్టలు (పురుగులు ) చేరినట్లు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గొర్రెల యజమానులు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ

పాచిపెంట, జూన్ 26 ప్రభాతవార్త: మండల కేంద్రమైన పాచిపెంటలో గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మండల పరిషత్ అధికారి బివిజె పాత్రో ఆధ్వర్యంలో వినియోగంపై వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో నినాదాలు చేస్తూ మద్యం మత్తుకు విద్యార్థులు దూరంగా ఉండాలని, విద్యార్థులు మత్తుకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ ర్యాలీ ఆది ఆంధ్ర పాఠశాల నుండి ప్రారంభించి పాత బస్టాండు బ్రాహ్మణ వీధి చిన బజార్ సెంటర్ మీదుగా ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మాదకద్రవ్యాలు వినియోగంపై నష్టాలను నినాదాలు రూపంలో వర్ణించారు. ఈ ర్యాలీలో ఐసిడిఎస్ పిఒ బి అనంతలక్ష్మి స్థాయికి ఎస్సై కె వెంకట సురేష్, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## చెట్టుకు ఉరివేసుకుని యువకుని ఆత్మహత్య

రామభద్రపురం, జూన్ 26, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని కొట్టక్కి బ్రిడ్జి సమీపంలో చెట్టుకు ఉరివేసుకొని ఒక యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. సాలూరు మండలం జిగిరాం గ్రామానికి చెందిన నులక ప్రశాంత్ కుమార్ (26) ఈ నెల 5వ తేదీన ఇంటి నుంచి బ్యాగుతో బయటకు వచ్చాడని, అప్పటి నుంచి కనబడక పోవడంతో తల్లిదండ్రులు సాలూరు పోలీసు స్టేషన్లో తప్పిపోయినట్లు ఫిర్యాదు చేశారు. అయితే మృతుడుకు ఒక కుమారుడు, కుమార్తె ఉండగా భార్యతో విడిపోయాడు. మృతుడు లారీ క్లీనర్ పనిచేస్తున్నాడు. రోజూ మద్యం సేవించి రావడంతో తల్లి వసంత మందలించడంతో ఇంటి నుంచి వెళ్లిపోయాడని, ఆ క్రమంలో చెట్టుకు షర్టుతో ఉరివేసుకొని మృతిచెందినట్లు అనుమా నిస్తున్నారు. అయితే మృతుడు పాలకొండలో ఉన్న తన ప్రియురాలితో ఆఖరిగా సంభాషించి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడని తెలిసింది. ఇతను చనిపోయి సుమారు 20 రోజులు కావడంతో మృతదేహం పూర్తిగా కుళ్లిపోయింది. సంఘటనా స్థలం వద్దే బాడంగి వైద్యాధికారి నాగేశ్వరరావు పోస్టుమార్టం నిర్వహించారు. కొట్టక్కి వీఆర్వో కిలపర్తి మహేష్ ఫిర్యాదు మేరకు బుధవారం ఈ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భార్యతోపాటు బాబు కూడా భార్యతో వెళ్లిపోవడంతో మనసు విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నట్టు భావిస్తున్నారు. సంఘటనా స్థలం వద్ద తల్లి వసంత, తండ్రి బాలరాజులు, బంధువులు బోరున విలపించారు. సంఘటనా స్థలాన్ని బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు పరిశీలించారు. ఎస్ఐ వెలమల ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

వేపాడ, జూన్ 26, ప్రభాతవార్త: వేపాడ మండలం కొత్త సింగరాయి గ్రామంలో అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు విరాళంగా అందిస్తానని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి హామీ ఇచ్చారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గురువారం కొత్త సింగరాయి గ్రామంలోని అయ్యప్ప స్వామిని కోళ్ల దంపతులు దర్శించుకుని అనంతరం గ్రామస్తులతో సమావేశమయ్యారు గ్రామ ప్రజలందరూ ప్రతి ఎన్నికల్లో మాకు అండగా ఉంటూ మాపై వారికున్న అభిమానాన్ని చాటుకుంటున్నారని అభినందించారు. అలాగే జగ్గయ్యపేట నుంచి కొత్త సింగరాయి గ్రామానికి త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతామని హామీఇచ్చారు.

## యువ ఇంజనీర్ గణేష్కు ఘనంగా నివాళులు

నెల్లిమర్ల, జూన్ 26 ప్రభాతవార్త: విజయవాడలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేట గ్రామానికి చెందిన యువ ఇంజనీర్ మద్దిల గణేష్ (32)కు స్వగ్రామం జరజాపుపేటలో ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం ఉదయానికి నెల్లిమర్ల చేరుకున్న గణేష్ మృతదేహాన్ని వందలాదిమంది యువకులు, గ్రామస్తులు బైక్ ర్యాలీతో నెల్లిమర్ల నుంచి జరజాపుపేట స్మశానానికి తీసుకువచ్చారు. గణేష్ మృతికి ఘనంగా నివాళులర్పిస్తూ సంతాప సూచికంగా సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు సూచన మేరకు స్మశాన ఆవరణలో గ్రామస్తులందరూ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు.

## శివాలయం 14వ వార్షికోత్సవ పూజలు



దత్తిరాజేరు, జూన్ 26 ప్రభాతవార్త: మండలంలోని పాచలవలసలో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 14వ వార్షికోత్సవ పూజలు భక్తులు ఘనంగా చేపట్టారు. పురోహితులు రాజేష్ భక్తులకు గోత్రనామాలు చదివి శివునికి అభిషేకాలు చేశారు. గ్రామ సర్పంచ్ దంపతులు ఎంపిటిసి దంపతులు పూజలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదం స్వీకరించారు.

## టిడిపికి ఓటేసినందుకు హింసిస్తున్నారు
### -డిసిసిబి చైర్మన్ నాగార్జునకు బాధితుల ఫిర్యాదు

చీపురుపల్లి, జూన్ 26 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశామనే కోపంతో తమ పొలాల్లో తూములును ధ్వంసం చేసి హింసలకు గురి చేస్తున్నారంటూ తమకు న్యాయం చెయ్యాలిని కోరుతూ బాపట్ల జిల్లా చినపరిమికి చెందిన మోవ్వా వెంకటేశ్వర రావు గురువారం నాడు డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జునకు ఫిర్యాదు చేశారు. అమరావతి తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన



ప్రజా దర్బార్ కార్యక్రమంలో పిర్యాదు అందజేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో బాధితులు నుండి ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, విజయనగరం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కిమిడి నాగార్జున పలువురు బాధితుల నుండి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామానికి చెందిన కలవంటి సురేష్, తమకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలంను కబ్జా చేశారని నాగార్జునకు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చిత్తూరు జిల్లాకు చెందిన సుభాషిణి తన స్థల వివాదం పై పిర్యాదు చేశారు. విఆర్ఓ, ఎమ్ఆర్ఓలు లంచాలు తీసుకొని తమ కు అన్యాయం చేస్తున్నారుని బాధితులు నాగార్జునకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలు నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలును తెలుసుకున్న అనంతరం ప్రజా దర్బార్ లో వచ్చిన వినతులను మంతెన రామరాజు, కిమిడి నాగార్జున ఆయా జిల్లాలు అధికారులుకు పంపించి, సమస్యలును పరిష్కారం చేయాలని అధికారులను కోరారు.

## 'పాడిరైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి'

చీపురుపల్లి, జూన్ 26 ప్రభాతవార్త: పాడి రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి జరుపుతుందని చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు రౌతు కామ నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి మండలంలో పశువైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రౌతు కామ నాయుడు అన్నారు. ఈనెల 26 నుండి జూలై 10వ తేదీ



వరకు గ్రామాల వారీగా శిబిరాలు నిర్వహించి గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఆకులపేట గ్రామంలో నిర్వహించిన శిబిరంలో ఆయన పాల్గొని 300 గొర్రెలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు గద్దె అనురాగ్, అంబల చిన్న , చీపురుపల్లి ప్రాంతీయ పశు వైద్య శాల ఏడీ డాక్టర్ సిహెచ్ సుబ్రమణ్యం, ఏ హెచ్ ఏ అనిల్, పశు వైద్యశాల సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మాదకద్రవ్య రహిత సమాజం కోసం పాటుపడాలి'

గరివిడి, జూన్ 26 ప్రభాతవార్త :మాదకద్రవ్య రహిత సమాజం కోసం ప్రతీఒక్కరు పాటుపడాలని బొండపల్లి పాఠశాల ఇంచార్జి ఆదినారాయణ, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ మల్లాజ్యోషుల జ్యోతి అన్నారు. నాషా ముక్తాభారత్ అభినయ కార్యక్రమంలో భాగంగా ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విమల



కుమారి ఆదేశాలు మేరకు గురువారం బొండపల్లి పాఠశాల ప్రాంగణంలో ఐసీ డీఎస్ సూపర్ వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజం అన్న అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఆదినారాయణ, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ జ్యోతి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్తు నాశనం చేసుకోకూడదని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువు పైనే దృష్టి పెట్టాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం, తల్లిదండ్రులు ఆశయాలు, ఆకాంక్షలు కోసం విద్యార్థి లోకం పురోగమించాలని వారు ఉద్బోధించారు. అనంతరం మాదక ద్రవ్య రహిత సమాజం నిర్మిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎం ఎస్ కె షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## పాచిపెంట వెలుగు ఏపీఎంగా శ్రీరాములు

పాచిపెంట, జూన్ 26 ప్రభాతవార్త: పాచిపెంట వెలుగు కార్యాలయంలో పనిచేసిన ఏపిఎం బదిలీ కావడంతో ఆ స్థానంలో ఎట్టకేలకు స్థానంలో భర్తీ చేయడం ఆనందదాయకమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు మండల కేంద్రమైన పాచిపెంట వెలుగు ప్రాజెక్ట్ ఏపిఎంగా సాధారణ బదిలీల్లో భాగంగా సీతానగరం వెలుగు ప్రాజెక్ట్ ఏపీఎంగా పనిచేసిన రెడ్ శ్రీరాములు నీ పాచిపెంట వెలుగు ప్రాజెక్ట్ ఏపిఎంగా బదిలీ చేయడంతో ఆయన గురువారం తన పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రాజెక్టు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ ఆశయాలు అనుగుణంగా తమ సిబ్బంది పొదుపు సంఘాలకు సహాయ సహకారాలు అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.



## జగనన్న కాలనీ నెలిపర్తి లేఔట్ 2కు దారేది?!

సాలూరు, జూన్ 26 ప్రభాతవార్త : గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కాలనీలు కాదు ఊర్లు నిర్మిస్తున్నాం అని చెప్పి నమ్మించి నట్టేట ముంచిందని జగనన్న కాలనీ నెలిపర్తి లేఔట్ 2 వద్ద 30 ఇల్లులు నిర్మించి నివాసం ఉంటున్న ప్రజలు మాకు దారిచూపెట్టి పుణ్యం కట్టుకొండని




వేడుకుంటున్నారు. కనీసం కాలనీలోకి వెళ్లడానికి అడుగు పెట్టలేని పరిస్థితి అని వాపోతున్నారు. చిన్నపాటి వర్షం పడిన రహదారి బురద అవ్వడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కాలవలు అలాగే మంచినీటి సదుపాయం లేదని మండిపడుతున్నారు. ఇదిలా ఉంచితే ఇల్లు పట్టాలు పొందిన కొంతమంది ఇక్కడ కొత్తగా ఇల్లు నిర్మించడం కోసం ప్రయత్నం చేసిన సిమెంట్, ఇసుక అలాగే ఇటుక అక్కడకు తేడానికి వీలులేకుండా రోడ్డు అద్వానంగా ఉండడంతో వెనుకంజ వేస్తున్నారు. దీనితో ప్రజాసంఘం నాయకులు అనేక మార్లు సార్లు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని ఆవేదన చెందుతున్నారు. అధికార టీడీపీ నేతలైన మాకు ఒకదారి చూపెడతారని కాలనీ ప్రజలు రిక్వెస్ట్ చేస్తున్నారు.

## 'విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'

నెల్లిమర్ల, జూన్ 26 ప్రభాతవార్త: విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగానికి దూరంగా ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ త్రినాధ అన్నారు. మాదకద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లిమర్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి శారద, చైల్డ్ లైన్ సంస్థ ప్రతినిధి అనిల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ పటిష్టతకు కృషి: మండల టిడిపి అధ్యక్షుడు రామారావు


కంచిలి, జూన్ 26 ప్రభాతవార్త: కంచిలి మండలంలో తెలుగుదేశం పార్టీ పటిష్టం చేస్తానని నూతనంగా ఎన్నుకోబడిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాదిన రామారావు అన్నారు. గురువారం కంచిలి మార్కెట్ యార్డులో మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా




ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా కాళ్ళ కవి, కార్యదర్శిగా పైల రామారావు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీలో మూడు పర్యాయాలు మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న బంగారు కురయ్య ను దుస్సాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ బంగారు కురయ్యా గతంలో జరిగిన ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ఎంతో కష్టపడ్డారని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ద్విచక్ర వాహనాలపై కంచిలిలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ మఠం కంచిలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## తహసీల్దార్గా బాధ్యతల స్వీకారం

మక్కువ, జూన్ 26 ప్రభాతవార్త: మక్కువ నూతన తహసీల్దార్గా పి.పైడితల్లి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో పాచిపెంట సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్గా బాధ్యతలు నిర్వహించారు. ఇప్పటివరకు మక్కువ తహసిల్దార్గా పనిచేసిన షేక్ ఇబ్రహీం కలెక్టరేట్కు బదిలీపై వెళ్లారు.



## డ్రగ్స్ భూతాన్ని తరిమికొడదాం: సిఐ రమణ



గజపతినగరం, జూన్ 26 ప్రభాతవార్త: మన రాష్ట్రం నుంచి డ్రగ్స్ భూతాన్ని తరిమి తరిమి కొట్టాలని, అందుకు యువత సమిష్టిగా చేయి చేయి కలపాలని స్థానిక సీఐ సి.ఏ.వి రమణ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక శ్రీ భవిష్య కళాశాల నుంచి జాతీయ రహదారి మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఈ ర్యాలీ సాగింది. ర్యాలీ ఆద్యంతం డ్రగ్స్ వ్యతిరేక నినాదాలతో దద్దరిల్లింది తహసిల్దార్ బి. రత్నకుమార్, ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు, ఎక్సైజ్ ఎస్సై పి.నరేంద్ర కుమార్, పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, , ఐసిడిఎస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త

## జిల్లా కలెక్టర్ను కలిసిన బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు

బొబ్బిలి, జూన్ 26 ప్రభాతవార్త: బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్వీఎస్కేకే రంగారావు జిల్లా కలెక్టర్ను ఆయన ఛాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గొర్ల సీతారాంపురం నుంచి పాత బొబ్బిలి వరకు రోడ్డు పాడైనందున 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని గతంలో కలెక్టర్ అన్న మాటకు నేడు ఆయన కలిసి ఆ నిధులు



వెంటనే మంజూరు చేయాలని విన్నవించారు. నిధులతో పట్టణంలో పలు రోడ్లు పాడైపోయిన వాటిని మరమ్మత్తులు చేయుటకు మరో ఐదు లక్షలు మంజూరు చేయాలని బుడ చైర్మన్ లక్ష్మినాయుడు కోరారు. దీనికి బదులుగా కలెక్టర్ సంబంధిత అధికారులు తెలిపించి వీటికి సంబంధించిన నిధులను మంజూరు చేయుటకు పరిశీలన చేయాలని ఆదేశించారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే నాగమాధవి

నెల్లిమర్ల, జూన్ 26, ప్రభాతవార్త: నెల్లిమర్ల సామాజిక ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎం.ఎల్.ఎ లోకం నాగ మాధవి సూచించారు. నెల్లిమర్ల సామాజిక ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం కమిటీ చైర్మన్ నాగ మాధవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. 24 గంటలు రోగులకు సేవలు అందించి తద్వారా వారికి మెరుగైన ఆరోగ్యం చేకూరేలా చేయాలన్నారు. ఆసుపత్రి నూతన భవనం నిర్మాణం పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానన్నారు. ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే నాగ మాధురి అన్నారు. కమిటీ సభ్యులుగా కొత్తగా నియమితులైన మజ్జి రాంబాబు, దుర్గాసి శేఖర్లను ఉద్దేశించి సభ్యులు ఎప్పటికప్పుడు ఆసుపత్రిను సందర్శించాలని, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వైద్యులతో మాట్లాడి తన దృష్టికి తీసుకురావాలని



అన్నారు. ఆసుపత్రి మంచి వాతావరణంలో ఉంచాలని వైద్యులను సిబ్బందిని సూచించారు. ఆగస్టు నాటికి ఆసుపత్రి నూతన భవనం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. 2019లో ఈ ఆసుపత్రి భవనానికి శ్రీకారం చుట్టిన వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా భవన నిర్మాణం ఎప్పటికీ పూర్తి కాలేదని ఆమె అసహనం వ్యక్తం చేశారు. నగర పంచాయతీ అభివృద్ధి పనులకు ఇటీవల రెండు కోట్ల రూపాయలను మంజూరు చేయించినట్లు చెప్పారు. అలాగే 49 కోట్ల రూపాయలతో రక్షిత నీటి పథకాన్ని మంజూరు చేయించాను అన్నారు. నెల్లిమర్ల ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. ఆసుపత్రి లో జరుగుతున్న సేవలను సూపరింటెండెంట్ డాక్టర్ గీతా భవాని వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని, లోకం ప్రసాద్, డాక్టర్ గీత భవానితో పాటు కమిటీ సభ్యులు మజ్జి రాంబాబు, దుర్గాసి శేఖర్, నగర పంచాయతీ కమిషనర్ ఏ తారకనాథ్, జనసేన నాయకులు కరుమజ్జి గోవిందరావు, ఎం ఎం నాయుడు, గంటా సతీష్, ఎడ్ల గోవిందరావు, రవ్వ నాని, అప్పికొండ రవికుమార్, వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయిని కూకటివేళ్లతో సహా పెకిలించాలి: ఎమ్మెల్యే లలితకుమారి

లక్కవరపుకోట, జూన్ 26 ప్రభాతవార్త: ప్రపంచ ఏంటి డ్రగ్స్ దినోత్సవం గురువారం ఎల్ కోట మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ నవీన్ పడాల్ సిబ్బంది



నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అలాగే ఎస్ కోట నియోజవర్గంలో గంజాయి మహమ్మారిని కూకటి వేళ్ళతో సహ పెకలించి వేయాలని, మాదకద్రవ్యాల వినియోగంను కట్టడి చేయాలని అన్నారు. గడిచిన 5 ఏళ్ళలోవైసీపీ ప్రభుత్వం గంజాయిపై నిఘా పెట్టే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని మన శృంగవరపుకోట నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతానికి దగ్గర కావటం వలన వివిధ ప్రాంతాల వారు దీనిని అడ్డాగా చేసుకొని గంజాయి మరియు మాదక ద్రవ్యాల సరఫరాతో పాటు యువతకు విక్రయించే అవకాశం ఉందని పోలీస్ సిబ్బంది వాటిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకి సూచించారు. మాజీ ఎంపీపీ కొల్లి రమణమూర్తి, సీఐ అప్పలనాయుడు, ఎస్సై నవీన్ పాటిల్ మరియు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఉద్యమాన్ని అడ్డుకోవడం అన్యాయం'

శృంగవరపుకోట, జూన్ 26 ప్రభాతవార్త: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా నిరసన కార్యక్రమం చేపడితే పోలీసు బలగాలను పెట్టి మా ఉద్యమాన్ని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని జిందాల్లో ముషిడిపల్లి, అమ్మపాలెం, బొడ్డవర తదితర గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు ఆవేదన వ్యక్తంచేశారు. మేము అభివృద్ధిని అడ్డుకోలేదని ముందు మాసమస్యలు పరిష్కారించాలని మొదటి నుంచి కోరుతున్నామని ఆతరువాత పరిశ్రమలకు మాసహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. మేము శాంతి యుతంగా అడ్డతీగ జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం చేపడితుంటే రాత్రి పోలీసు బలగాలతో మేము ఏర్పాటు చేసుకున్న టెంట్లును తీసి వేయడం అన్యాయమన్నారు. అక్కడ నిర్వహిస్తున్న కార్యక్రమానికి పోలీసులు అడ్డుకోవడం లేదని మేము నిర్వహిస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో అడ్డుకోవడం తగదన్నారు.

## కొనసాగుతున్న ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

సాలూరు జూన్ 26, ప్రభాతవార్త :రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ యూనియన్ పిలుపు మేరకు 72 మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మెబాట పట్టారు. అందులో భాగంగా సాలూరు పట్టణ పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ (వాటర్ వర్క్ స్ట్రీట్ లైట్) కార్మికులు గురువారం రెండవ రోజు సమ్మె కొనసాగించారు. తమ డిమాండ్లు తెలియజేస్తూ నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఆప్కాస్ రద్దు చేస్తే పర్మినెంట్ చేయాలని అలాగే స్కిల్డ్ 29 వేల 2 వదలు ఇంకా సెమీ స్కిల్డ్ 24 వేల 4 వందల వేతనం చెల్లించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని 15 సంవత్సరాల దాటిన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్లు తెలియజేశారు. వర్కర్స్ ప్రెసిడెంట్ రాంచంద్, వైస్ ప్రెసిడెంట్ పోలారావు ఇంజనీరింగ్ వర్కర్స్ పాల్గొన్నారు.



## 'పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి'

గుర్ల జూన్ 26 ప్రభాతవార్త: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల కార్యదర్శులు అంతా ఎంపీడీవో శేషుబాబుకు గురువారం వినతిపత్రం అందజేశారు. వినతి



పత్రంలో మేరకు సచివాలయం డి డి ఓ బాధ్యతలునుండి తక్షణమే తప్పించాలని, పంచాయతీ కార్యదర్శి విధులకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ సర్వేలు సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరు చేసేటట్టు సంబంధిత హెచ్ఓడీ లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల గ్రేడ్లను మూడు గ్రేడ్లు విభజించి తక్షణమే అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న మాకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండలం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెవిటి, మూగ విద్యార్థులకు రూ.50వేలు వితరణ
### -మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు ఉదారత

నెల్లిమర్ల, జూన్ 26 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు విజయనగరంలోని చెవిటి, మూగ విద్యార్థుల సొసైటీకి



50వేల రూపాయలను వితరణగా అందజేశారు. ఈ చెక్కును కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా సంస్థ ప్రతినిధులకు అందజేశారు. అంతకుముందు అశోక్ గజపతిరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవి శేఖర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ నాయకులు కడగల ఆనంద్ కుమార్, పతివాడ తమ్మి నాయుడు, పతివాడ అప్పలనారాయణ, గేదెల రాజారావు, లంక అప్పలనాయుడు, ఆకిరి ప్రసాదరావు, కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

27-6P□g7exHMNWJQE.qxd:27-6P□g7exHMNWJQE.qxd 1/1/02 6:44 AM Page 1



## ఉద్యోగులు, పెన్షనర్ల వైద్య బిల్లుల బకాయిలు రూ.180 కోట్లు మంజూరు

### 26,519 మందికి ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జూన్ 26:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెండేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న వైద్య చికిత్సల ఖర్చుల బిల్లులను ప్రభుత్వం ఎట్టకేలకు క్లియర్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు చెందిన మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు 2023 మార్చి 4 నుంచి పెండింగులో ఉన్నాయి. పెండింగ్ బిల్లులు చెల్లించాలని కొంత కాలంగా ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగుల మెడికల్ బిల్లుల చెల్లింపు కోసం రూ.180.38 కోట్లు విడుదల చేసినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం ఉన్నప్పటికీ ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులకు ప్రాధాన్యతనిస్తూ బిల్లులు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేరుకుపోయిన బకాయిలతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న వైద్య బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయడం గమనార్హం. ఈ పెండింగ్ బకాయిలను విడుదల చేయడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వారు స్వాగతించారు. ఈ చర్య ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని వారు అభిప్రాయపడ్డారు.

## ప్రైవేటు ఎలక్ట్రిక్ బస్సుల కన్సల్టెన్సీల కార్మిక దోపిడీని అరికట్టాలి

### ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రవేటు ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీ అయిన జెబిఎం చేస్తున్న కార్మిక దోపిడీని అరికట్టాలని ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. జెబిఎం ఎలక్ట్రికల్ బస్సుల కన్సల్టెన్సీలైన శ్రీ బాలాజీ సిల్‌కాన్‌కు చెందిన వారు జెబిఎం బస్సులపై పనిచేస్తున్న కార్మికుల జీతాల నుండి పిఎఫ్ డబ్బులు రికవరీ చేసుకొని 5 నెలలుగా ఆ డబ్బును పిఎఫ్‌లో జమ చేయకుండా స్వంతానికి వాడుకోవడం అన్యాయమని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న అన్నారు. వెంటనే ఆ డబ్బును వారి పిఎఫ్ ట్రస్ట్‌లో జమ చేయాలనీ డిమాండ్ చేశారు. గత 5 నెలల నుండి జెబిఎం బస్సులపై పనిచేసే సిబ్బంది జీతాల నుండి పిఎఫ్ పేరుతో నెలకు రూ. 3000 రూపాయలు కట్ చేసుకొని అట్టి డబ్బులను కార్మికుల పిఎఫ్ ఖాతాలో జమచేయక పోవడాన్ని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దీనిపై జెబిఎం యాజమాన్యం, ఆర్‌టిసి యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికుల పిఎఫ్ డబ్బులను కాజేసిన వారిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి వెంకన్న డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల డబ్బులను వెంటనే పిఎఫ్ ఖాతాలో జమ చేయించాలని.. లేకపోతే జెబిఎం బస్సులపై పనిచేసే సిబ్బందికి యూనియన్ అండగా నిలిచి వారి సమస్యల కోసం పోరాటం చేస్తామని ఈదురు వెంకన్న హెచ్చరించారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడుగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 26, ప్రభాతవార్త :** బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు, ప్రస్తుత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డిని మరోసారి సారస్వత పరిషత్తు అధ్యక్షుడుగా సర్వ సభ్యమండలి ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈమేరకు పరిషత్తు నియమావళిని అనుసరించి గురువారం విలేకరుల సమావేశంలో కార్యవర్గాన్ని ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి డా. కె.వి.రమణాచారి, ప్రముఖ రచయిత్రి ముదిగంటి సుజాతారెడ్డిలు ఉపాధ్యక్షులుగా, డా. జుర్రు చెన్నయ్య ప్రధాన కార్యదర్శిగా, మంత్రి రామారావు కోశాధికారి కొనసాగుతారని తెలిపారు. డా. మసన చెన్నప్ప, డా. సి.వసుంధర, ఆచార్య ఎస్వీ రామారావు, ఆచార్య ఎస్.ఆర్.వెంకటేశం, మోతుకూరి నరహరి, డా. డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, రింగు రామమూర్తి, డా. కసిరెడ్డి వెంకటరెడ్డి, గిరిజా మనోహర్‌బాబు, డా. టి.గౌరీశంకర్, డా. అమ్మంగి వేణుగోపాల్. డా. సిల్మానాయక్‌లను కార్యవర్గ సభ్యులుగా నియమిస్తున్నట్లు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రకటించారు. ఈ కార్యవర్గం 2030వరకు కొనసాగుతుందన్నారు.



ఆచార్య ఎల్లూరి శివారెడ్డి

## రాష్ట్రంలో జరిగిన కుంభకోణాలపై సిబిఐ విచారణ జరపాలి

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగిన కుంభకోణాలు సిబిఐతో దర్యాప్తు జరపాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసులను సిబిఐతో దర్యాప్తు జరపాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని అందుకే తెలంగాణ ప్రభుత్వ దర్యాప్తు తేలడం లేదన్నారు. కెసిఆర్ హయంలో జరిగిన కుంభకోణాలపై అసెంబ్లీకి రావాలని చర్చలకు రావాలని రేవంత్ పిలుస్తున్నారే తప్ప కెసిఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత 10 యేళ్ల కృష్ణ, గోదావరిపై ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్ల తెలంగాణకు నష్టం జరిగిందన్నారు. కృష్ణ, గోదావరి నీరు, నీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతికత కెసిఆర్, హరీశ్‌రావుకు లేదన్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసు విచారణ పరిధిని తెలంగాణ ప్రభుత్వం తక్కువ చేసి చూపుతున్నట్లు కనిపిస్తుందన్నారు. కేంద్రం కాళేశ్వరం అవినీతిపై సిబిఐ దర్యాప్తుకు ఆదే శిస్తుందని భావిస్తున్నానని అన్నారు. అవినీతి అంశాలపై నేరుగా సుమోటోగా సిబిఐ దర్యాప్తు చేసే పరిస్థితి లేదని, సిబిఐతో దర్యాప్తు చేయా లని రాహుల్‌గాంధీ, రేవంత్ డిమాండ్ చేశారు, కానీ ఇప్పుడు కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యారు కాబట్టే అవినీతి విచారణలు తేలడం లేదన్నారు. ఇందుకు విద్యుత్ కొనుగోళ్ల అవినీతి కేసు విచారణ నిదర్శనం అన్నారు.

# తెలంగాణ సంస్కృతి, ఐక్యతకు బోనాలు ప్రతీక

### జగదాంబ మహంకాళి అమ్మవారికి తొలిబోనాన్ని పట్టువస్త్రాలను సమర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

### వైభవంగా ప్రారంభమైన గోల్కొండ బోనాలు



**హైదరాబాద్ (మెహదీపట్నం), జూన్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ బోనాలు సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశాడమాస బోనాల ఉత్సవాలు గోల్కొండ కోట నుంచి ప్రారంభంవుతుండడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనల ఉత్సవాలు గురువారం ప్రారంభం కావడంతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

లాల్ దర్వాజా ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన బంగారు బోనానికి మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి జోగిని నిషాక్రాంతికి ఎత్తారు.

లంగర్‌హౌస్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బారీ తొట్టెలకు మంత్రులతో పాటు రాజ్యసభ సభ్యులు అనీల్‌కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంత్‌రావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎంపీ మధు యాష్కీగౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...గోల్కొండ జగదాంభిక అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలని, కొన్ని వందల సంవత్సరాల నుండి జంట నగరాల్లో బోనాల ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గోల్కొండ జగదాంభిక మహంకాళి అమ్మవారు చాలా మహిమగల తల్లి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ.20 కోట్ల నిధులను ముందుగానే అందజేశారని తెలిపారు. జగదాంభిక అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత చరిత్ర ఉందన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపై ఉన్నాయని భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, భక్తులు పోలీసులకు, అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో సంప్రదారీతిలో గోల్కొండ జగదాంభిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ప్రభుత్వం ఈబోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అమ్మవారికి సమర్పించే బోనాలలో భక్తులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో గోల్కొండ బోనాల ఉత్సవాలలో ఈటెల పాల్గొని బోనం సమర్పించారు అదేవిధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోనం సమర్పించారు.

# హైదరాబాద్ అభివృద్ధిలో హెచ్‌సిటీ గేమ్‌ఛేంజర్

### నగరాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించాం

### ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాభివృద్ధిలో హెచ్‌సిటి (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటీవ్, ట్రాన్స్‌ఫరమేటీవ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్ట్ గేమ్ చేంజర్ అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. దేశంలోని ఇతర నగరాలకు రోల్ మోడల్‌గా నగరాన్ని అభివృద్ధి చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పానికి ఇది దిక్సూచిగా మారుతుందన్నారు. 'హెచ్ సిటీ' ప్రాజెక్ట్‌లో భాగంగా రూ.45 కోట్లతో ఎన్ హెచ్ 65 నుంచి అమీన్‌పూర్ వరకు చేపట్టబోయే రోడ్డు విస్తరణ పనులకు గురువారం ఆయన చందానగర్‌లో శంకుస్థాపన చేశారు. హైదరాబాద్ నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. బడ్జెట్‌లో రూ.10వేల కోట్లకు పైగా నిధులు కేటాయించాం అని అన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు, నగరాభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు రూ.7032 కోట్లతో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, రోడ్డు విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకే హెచ్‌సిటీ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం అని మంత్రి వివరించారు. "ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, రహదారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడం, పర్యావరణ హితంగా నగరాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యాలు అన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న జనాభాతో నగరంపై పడుతున్న ఒత్తిడి చాలా వరకు తగ్గుతుందన్నారు. నగరవాసులకు సౌకర్యమంతమైన నాణ్యమైన జీవన శైలి అందుతుంది అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. "ఇప్పటికే నగరంలో ఆర్టీసీ ఆధ్వర్యంలో వేయి ఎలక్ట్రిక్ బస్సులను నడిపించేందుకు ప్రణాళికలు రూపొందించాం. వాటికి అదనంగా మరో 800 బస్సులను తీసుకురావాలని సిఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. ఇందుకు కేంద్రం సైతం సహకరించేందుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియో గాన్ని పెంచేందుకు కీలక ప్రాంతాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నామని అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాదచారుల భద్రతకు పెద్ద పీట వేస్తున్నాం అని ఆయన చెప్పారు. "హైదరాబాద్ అభివృద్ధిని ఒక్క ప్రాంతానికే పరిమితం చేయకుండా నలువైపులకు విస్తరిస్తాం. మాపై కొందరూ పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారు. మంచి చేయాలని సంకల్పిస్తే హెచ్‌సియు భూములు విషయంలో వారేం చేశారో మీరంతా గమనించారని అన్నారు. మా లక్ష్యం, ధ్యేయం ఒక్కటే అభివృద్ధి అని అన్నారు. మీకోసం పనిచేసే ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, సహకరించండి అని మంత్రి శ్రీధర్ బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు మంజుల, రాగం నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం బిసి రిజర్వేషన్లతో 'స్థానిక'ఎన్నికలు నిర్వహించాలి

### బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బిజెపి ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హైకోర్టు తీర్పు ప్రకారం, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి నట్లుగా 42 శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలన్నారు. బిసి రిజర్వేషన్లకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి మద్దతు ప్రకటించారని, ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా స్పష్టం చేశారని అన్నారు. బిసి రిజర్వేషన్లను ఇవ్వాల్సిన అధికారం, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు.

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో 42 శాతం రిజర్వేషన్ల హామీని ప్రకటించిందని, మేనిఫెస్టోలో కూడా అదే హామీ ఇచ్చారని, ఇప్పుడు దానిప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నిలిపివేయడం వల్ల విద్యార్థులు కళాశాలల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాదాపు రూ. 6,000 నుంచి రూ.8,000 కోట్ల వరకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఫీజు బకాయిలు చెల్లించకపోవడం వల్ల చాలా కాలేజీలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. ఫీజుల రీయింబర్స్‌మెంట్ పకడ్బందీగా అమలవ్వాలన్నారు.

# టీచర్లతో స్కూళ్ల తనిఖీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

### పాఠశాల విద్య డైరెక్టర్‌కు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల తనిఖీకి ఉపాధ్యాయులను నియమించాలనే ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) సంఘం నేతలతో కలిసి పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్‌కి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంత రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్‌తో కలిసి ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డైరక్టర్‌కి పలు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. టీచర్లతో స్కూళ్ల తనిఖీకి సంబంధించి ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులు నిబంధనలకు విరుద్ధమైనవని.. పైగా టీచర్లను తీవ్రమైన ఒత్తిడికి, మానసిక సంఘర్షణకు గురి చేసేలా ఉన్నాయని.. కాబట్టి ఈ ఉత్తర్వులను పునసమీక్షించి రద్దు చేయాలని ఎమ్మెల్సీ డిమాండ్ చేశారు.

మోడల్ స్కూల్ సమస్యలతోపాటు.. కేజీబీవీల్లో ఏమైనా పొరపాట్లు జరిగితే టీచర్లను వెంటనే తొలగించ కుండా.. నోటీసు ఇచ్చి విచారణ జరిపేలా చూడాలని కోరారు. టీచర్లను తనిఖీలకు ఉపయోగించుకునే ఉత్తర్వుల మూలంగా విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇటువంటి ఆదేశాలు అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తాయని.. విద్యా రంగంలో ప్రతికూల అభిప్రాయాన్ని సృష్టిస్తాయని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 21న జారీ చేసిన ఉత్తర్వులను పునఃపరిశీలించి, ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను ( ప్రోత్సహించడానికి బలమైన పర్యవేక్షణ యంత్రాంగాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.





సమావేశంలో పాల్గొన్న అనిల్‌కుమార్, గౌతమ్‌రెడ్డి, కె.రాజభాను, నిఖిల్, రాజగోపాలరావు తదితర ప్రముఖులు

# ఫైర్ సర్వీసుల్లోకి త్వరలో మహిళలు

### ఫార్మా లైఫ్‌సైన్సెస్ పరిశ్రమల్లో వార్షిక అగ్నిభద్రతా తనిఖీలు తప్పనిసరి చేయాలి : అగ్నిమాపక సంస్థ సూచన

### ఫార్మా కెమికల్ రంగాల్లో పారిశ్రామిక భద్రతపై పిల్లర్స్ ఆఫ్ ప్రొటెక్షన్‌పై సమావేశం : కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సిఐఐ

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 26, ప్రభాతవార్త :** వివిధరంగాల పారిశ్రామిక భద్రతపై అవగాహన పెంచడం కోసం కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సిఐఐ తెలంగాణ తన మొదటి సమావేశాన్ని పిల్లర్స్ ఆఫ్ ప్రొటెక్షన్-ఫోర్జింగ్ సఫర్ ఫ్యూచర్ ఫర్ ఫార్మా అండ్ కెమికల్ మాన్యుఫ్యాక్చరింగ్ పేరుతో నిర్వహించింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ జనరల్ తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్టుమెంట్ వై.నాగిరెడ్డి మాట్లాడుతూ భద్రత అనేది ప్రణాళిక, నిర్మాణ సమయంలో అమలు, ఆపరేషన్ల నిర్వహణ ఈ మూడింటిలోనూ అంతర్భాగంగ భావించాలన్నారు.

భవన డిజైన్ లోపాలు, భద్రతా వ్యవస్థలు పనిచేయక పోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. ఇండస్ట్రీ అయినా, సామాన్యుడైనా భద్రతా నియమాలకు తు.చ తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. ఫార్మా పరిశ్రమల్లో వార్షికంగా అన్నిభద్రత తనిఖీలు తప్పనిసరి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఇండస్ట్రీలు కూడా స్వచ్ఛందంగా అగ్నిభద్రతా తనిఖీలు జరిపించి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. గత దశాబ్దంలో ఫార్మపరిశ్రమల్లో 102 పెద్ద అగ్నిప్రమాదాలు సంభవించి వందకోట్లకుపైగా ఆస్తినష్టం, ఆరుగురు మృతిచెందారని తెలిపారు. డిపార్టుమెంటు 2024లో 4035 కోట్ల ఆస్తిని రక్షించినా 1223కోట్ల నష్టమూ జరిగిందన్నారు. రాష్ట్రంలో 147 ఫైర్‌స్టేషన్లు ఉండగా వాటిలో 38 హైదరాబాద్‌లో ఉన్నాయని చెప్పారు. త్వరలో మహిళలను ఫైర్‌సర్వీసుల్లో తీసుకోవాలని, డ్రోన్ల వినియోగాన్ని పరిశీలి స్తున్నామని నాగిరెడ్డి వెల్లడించారు. అగ్నిప్రమాద భద్రత వ్యక్తిగతం కాదు సంస్థ సంస్కృతిగా మారాలని నొక్కివక్కాణించారు.

ఇండస్ట్రీస్ కమిషనరేట్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి ఐఎఎస్ మాట్లాడుతూ భద్రత విషయంలో హెచ్ఏజెడ్ఓపి, ఫెయిల్యూర్ మోడ్ అనాలిసిస్ వంటి ఆధునిక పద్ధతులను అనుసరించాలని, కృత్రిమ మేథా, ఐఓటీ, డిజిటల్ ట్విన్ వంటి సాంకేతికను వినియోగించి ముందుగానే ప్రమాదాలు గుర్తించాలన్నారు.డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాలరావు భద్రత అనేది సంస్థల బలమైన మూలస్తంభమని, ఉత్పత్తి, నాణ్యత, వినియోగదారుల సంతృప్తికి సమాన ప్రాముఖ్యత ఉందన్నారు.

ఈ సందర్భంగా సమావేశ లక్ష్యాలను వివరించి ఈ కార్యక్రమం తెలంగాణ లైఫ్‌సైన్సెస్ రంగాన్ని రెండింతలు పెంచే లక్ష్యాన్ని, హైదరాబాద్‌ను ఆసియా ఫార్మాహబ్‌గా తీర్చిదిద్దే దృష్టితో ముందుకు తీసుకువెళ్తుందని అభిప్రాయపడ్డారు. సమావేశంలో డా. వినయ్‌కుమార్ గుప్తా, కె.రాజభాను, ఆర్వీపిఎస్,చక్రవర్తి, సిఐఐ తెలంగాణ వైస్‌ఛైర్మన్ గౌతమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ తర్వాత సిఎం కావడానికి ప్రజలకు దరఖాస్తు చేసుకొంటా!

### కాంగ్రెస్ రాష్ట్ర నేత జగ్గారెడ్డి

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రేవంత్‌రెడ్డి సిఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి అభ్యర్థన దరఖాస్తును ప్రజల దగ్గర పెడతానని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ మూడేళ్లు రేవంత్‌రెడ్డే సిఎంగా ఉంటారని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయ త్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బిఆర్ఎస్‌లో ఉంటే ఏంటి? బయటకు వస్తే ఏంటని ఆయన ప్రశ్నించారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని, ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని జగ్గారెడ్డి చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదని జగ్గారెడ్డి అన్నారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా వారు పరస్పరం విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. రైతు భరోసా ఆలస్యం అయినా ఫరవాలేదు కానీ మొదలు పెట్టడం మాత్రం రైతులు సంతృప్తిచెందేలా తొందరగా ఒకే సారి డబ్బులు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన చెప్పారు. అందరికీ డబ్బులు ఒకేసారి వేయాలని రేవంత్ డిప్యూటీ సిఎం భట్టి ముందుచూపు ఆలోచన సక్సెస్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీ, ఖర్గే, సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం సర్కారు రైతు భరోసా వేసిందన్నారు.





అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న సిపిఐ కార్యకర్తలు, చిత్రంలో ఇ.టి.నర్సింహ, వి.ఎస్.బోస్, ఎస్.ఛాయాదేవి తదితరులు

## మావోయిస్టు పార్టీ నిర్మూలన సాధ్యం కాదు

### ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

### సిపిఐ నేత ఇ.టి.నర్సింహా

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 26, ప్రభాతవార్త:** మావోయిస్టుల నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అనేకమంది సిపిఐ కార్యకర్తలు నల్ల దుస్తులు ధరి ంచి గురువారం ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనలో కార్యకర్తలు ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ లిబర్టి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఇ.టి.నర్సింహ మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం అడవిలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుతూ ఆదివాసీలకు కనీస మౌలిక సదుపాయాల కోసం పోరాటాలు నిర్వహిస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న మావోయిస్టు పార్టీతో చర్చలు జరపకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. నిరసన ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి.ఎస్.బోస్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శులు స్టాలిన్, నాయకులు చందునాయక్, చంద్రమోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలి

### 2023 జూలై 1 నుంచే అమలు చేయాలి

### పెండింగ్ డిఎలను మంజూరు చేయాలి

### లక్ష మందితో 80 యేళ్ల ఆవిర్భావ సభ

### టిఎన్‌జిఒ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జూన్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించాలని, జూలై 1, 2023 నుంచే అమలు చేయాలని టిఎన్‌జివో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. పెండింగ్‌లో ఉన్న డిఏలను మంజూరు చేయాలని.. బకాయిలను నగదు రూపంలో చెల్లించాలని రాష్ట్ర కార్యవర్గం తీర్మానించిందని సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు. తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి ఎస్ఎం హుస్సేనీ ముజీబ్ నేతృత్వంలో నాంపల్లిలోని కేంద్ర సంఘం భవనంలో జరిగింది. సమావేశానికి 33 జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కేంద్ర కార్యవర్గ సభ్యులతోపాటు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు. సమావేశంలో అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో, క్యాబినెట్ సబ్ కమిటీతో, ఆఫీసర్స్ కమిటీలతో సుదీర్ఘంగా చర్చించామని.. ప్రధానంగా పంచాయితీ కార్య దర్శులను గ్రేడులుగా విభజించడం, సచివాలయంలో 12.5 శాతం కోట అమలు, పెండింగ్ బిల్లులకు సంబంధించిన మెడికల్ బిల్లుల మంజూరు, డిఏ ఉత్తర్వులు ఇవ్వడం, కొన్ని శాఖలకు అదనపు పోస్టులను మంజూరు చేయించడం వంటి 16 సమస్యలను పరిష్కరించినప్పటికి.. ప్రధానంగా కేంద్రం సంఘం ఇది వరకే ప్రభుత్వం ముందు ఉంచిన పెండింగ్ డిమాండ్లలో జులై 1, 2023 నుండి 51 శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని.. అలాగే పెండింగ్ బిల్లుల చెల్లింపులు, సిపిఎస్ రద్దు, గచ్చిబౌలి ఇండ్ల స్థలాలను బిటిఎన్‌జీవోస్ సొసైటీకి కేటాయించ డానికి అడ్డుగా ఉన్న ప్రభుత్వ మెమోను రద్దుచేసి.. వెంటనే బిటిఎన్‌జీవోస్ స్థలానికి కేటాయించాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. గచ్చిబౌలి టిఎన్‌జీవోస్ రెండో ఫేస్ భూమిని టిఎన్‌జీవో సొసైటీకు బదలాయిం చడం, హెల్త్ కార్డు విషయంలో స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలనే పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్క రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అలాగే త్వరలో లక్ష మంది ఉద్యోగులతో హైదరాబాద్లో టిఎన్‌జీవో 80 సంవత్సరాల ఆవిర్భావన సభను నిర్వహిస్తామని తెలిపారు. సంఘం ఎల్లప్పుడూ ప్రభుత్వంతో సఖ్యతగా ఉంటూనే.. పెండింగ్ సమస్యలు సాధన కోసం పోరాటాలకు వెనకడుగు వేయదని తెలియజేస్తూ .. త్వరలోనే ఉద్యోగుల అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యవర్గంలో 9 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్టు మారం జగదీశ్వర్ తెలిపారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి. సిపిస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. వివిధ కారణాలతో ప్రభుత్వ శాఖల్లో సస్పెండ్ అయిన ఉద్యోగులను నిబంధనల మేరకు విధుల్లోకి తీసుకోవాలి. అన్ని శాఖల్లో పాత జిల్లాల ప్రతిపాదికన అదనపు పోస్టులను(క్యాడర్‌స్ట్రెంత్‌లు) మంజూరు చేయాలి.

27- 6pg 9 Cheli.qxd:27- 6pg 9 Cheli.qxd 1/1/02 6:07 AM Page 1



# ఫుడ్ కోమాలోకి వెళ్తున్నామా..!

**మధ్యాహ్న భోజనం చేసి వస్తామా.. ఏదో అలసట, అసౌకర్యం, కాసేపు అలా ఉండీ ఉండగానే నిద్రమత్తు ఆవహించేస్తుంది. ఇలా మీకెప్పుడైనా జరిగిందా? అయితే, మీరు 'ఫుడ్ కోమా'లోకి వెళ్తున్నట్లే. ఇందుకు కారణమేంటో తెలుసా?**

సాధారణంగా మనం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, మళ్లీ రాత్రికి చపాతీ లేదా రైస్ లాంటివి తింటుంటాం కదా! అందులో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు లాంటివి అధికంగా ఉండడమే ఈ ఫుడ్‌కోమా కండిషన్‌కి కారణమట. ఆ సమయంలో మన శరీరమేమో తిన్న ఆహారాన్ని జీర్ణంచేసే పనిలో పడుతుంది. తద్వారా రక్తప్రవాహం జీర్ణవ్యవస్థవైపు మళ్లి.. మెదడుకేమో రక్తప్రసరణ తగ్గుతుందట. అంతేకాదు, తిన్న వెంటనే బ్లడ్ షుగర్ స్థాయులను మేనేజ్ చేయడానికి శరీరం ఇన్సులిన్‌ను విడుదలచేస్తుంది కదా! ఈ ఇన్సులిన్ మెదడులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లాన్ని ఉత్పత్తిచేస్తుంది. ఇది సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోనులను ఎక్కువ మెతాదులో విడుదల చేసి, మనకు నిద్రపట్టేలా చేస్తుంది. అందుకే, ఇంకొంచెం తిందాం అనిపించినప్పుడే ఆపేయడం మంచిది. దాంతోపాటు సమతులాహారం తీసుకోవడం మరీ ముఖ్యం. అప్పుడే మనం మెలకువతోనూ, యాక్టివ్‌గానూ ఉండగలుగుతాం.

**తిన్న తర్వాతే ఎందుకు?** ...... ప్రధానంగా ఈ పరిస్థితి తిన్నతర్వాత అందులోనూ మధ్యాహ్న సమయంలో ఎక్కువగా వస్తుంటుంది. అందుకు కారణం.. మన సంప్రదాయ ఆహారంలో ప్రధానంగా ఉండేది కార్బోహైడ్రేట్లే కాబట్టి. దీన్ని తగ్గించుకోవడానికి నిపుణులు ఇచ్చే సలహాలు ఇవే.

- కొంచెం కొంచెం ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలి. దాని వల్ల శరీరంలో ఒక్క సారిగా ఇన్సులిన్ స్థాయులు పెరగకుండా ఉంటాయి.
- ఏదో ఒకటి వేళకు కొంచెం తింటే సరిపోతుందిగా.. అన్న ఉద్దేశంతో చాలా మంది అమ్మాయిలు పోషకాహారం తీసు కోరు. అలాకాకుండా ప్రొటీన్లు, ఆరోగ్యకర మైన కొవ్వులూ, సంక్లిష్ట కార్బొహైడ్రేట్లూ లాంటి అన్ని పోషకాలూ ఆహారంలో ఉండేలా చూసుకుంటే అవి శరీరంలో గ్లూకోజు స్థాయులను స్థిరంగా ఉంచుతాయి. దాంతోపాటు ఎక్కువసేపు శక్తి కోల్పోకుండా ఉండాలంటే శరీరానికి తగినంత నీరు అందించడమూ అవసరమే.
- కొంతమంది అమ్మాయిలు సమయం లేదంటూ తిన్న వెంటనే పనిలో పడిపోతారు. కానీ లంచ్ తర్వాత కాస్త దూరం నడిస్తే ఆ బద్ధకం దూరమవుతుందట.
- ఫుడ్‌కోమా నుంచి తప్పించుకోవాలంటే



సాధారణ రొటీన్ పాటించడంతోపాటు భోజనానికీ, భోజనానికీ మధ్యలో గ్యాప్ ఉండేలా చూసుకోవడమూ ముఖ్యమే.

**ఇవీ చూసుకోండి..** 1. అసలే అమ్మాయిలు చాక్లెట్స్, కేక్స్ లాంటివి ఇష్టపడుతుంటారు. కానీ, వాటివల్ల చక్కెర స్థాయులు వేగంగా పెరుగుతాయట. అందుకే సింపుల్ షుగర్స్, పిండిపదార్థాలు అధికంగా ఉండే వైట్ బ్రెడ్, పేస్ట్రీస్ లాంటివి ఎంత పరిమాణంలో తీసుకుంటున్నారో గమనించుకోండి.

- కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటున్నారేమో పరిశీలించుకోండి. తక్కువ మొత్తం ఎక్కువసార్లు తినండి. ఎందుకంటే అప్పుడప్పుడూ ఈ సమస్య కనిపిస్తే పర్వాలేదు కానీ, తరచూ వేధిస్తోంటే దీర్ఘకాలంలో అధికబరువు, టైప్2 డయాబెటిస్, హృద్రోగాలూ వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

# అమ్మాయిల్లో ఇంత కర్కశత్వం ఉందా?



**ఉత్తరాదిన రాజా రఘువంశీ ఘోర హత్య గురించి మర్చిపోకముందే తెలుగు నేలపైన అదే తరహాలో జరిగిన తేజేశ్వర్ ఘటన నివ్వెరపోయేలా చేసింది. సోనమ్, ఐశ్వర్య, శివానీ, ముస్కాన్, రాధిక.. ఈ మధ్య కాలంలో భర్త చావుకు కారణమైన నవ వధువులు వీళ్లంతా. ఇంకోవైపు టీనేజ్ అమ్మాయిలూ ప్రేమ మాయలో పడి కన్నవాళ్లనే చంపించడం.. వీటిని చూశాక అసలు ఆడవాళ్లకు ఏమైందన్న చర్చ, ఆందోళనే అన్నిచోట్లా! సున్నితత్వానికి మారుపేరైన అమ్మాయిల్లో ఈ కర్కశత్వం వెనుక కారణాల గరించి నిపుణులు ఏం చెబుతున్నారంటే..**

**అమ్మా నాన్నలూ కారణమే !**

పోస్ట్ ట్రామా, వ్యక్తిత్వం, వివాహేతర సంబంధాలు.. చంపాలి అన్న ఆలోచనకు ఇలా ఎన్నో కారణాలు, ఇటీవల అమ్మాయిలు భర్తలను చంపిన వృత్తాంతాల్లో ఇవే ప్రధాన సమస్యలు కూడా. వేరే వ్యక్తిని ప్రేమించడం, అయిష్టంగా చేసుకున్న పెళ్లి ఇవి రెండూ వాళ్లని విపరీతమైన నిర్ణయాలు తీసుకునేలా చేశాయి. దీనికి ఇంపల్సివ్‌నెస్, ఇర్రేషనల్ థింకింగ్ వంటి మానసిక సమస్యలన్నీ కారణాలుగా చెప్పొచ్చు. ఎలాగైనా ప్రేమించిన వ్యక్తిని దక్కించుకోవాలి అని అనుకున్నారే. కానీ... దానివల్ల వచ్చే పర్యవసానాల్ని ఊహించలేకపోయారు. ఒకరిని చంపడం తప్పు జైలుకి వెళ్లాలి, అప్పుడు ప్రేమించిన వ్యక్తితో కలిసి జీవించడం అసాధ్యమని ఆలోచించలేక పోయారు. ఇందుకు తల్లిదండ్రులూ కారణమే ఎవరినైనా ప్రేమించాం అనగానే తాము చెప్పిన పెళ్లి చేసుకో. లేదంటే చచ్చిపోతామంటారు. పరువు, సమాజం అంటూ బలవంతంగా పెళ్లికి ఒప్పిస్తారు. వాళ్ల మాటలకు తలొగ్గి తాళి కట్టించుకున్నా ప్రేమించినవాడే కావాలనిపిస్తుంది. పారిపోయినా తిరిగి తీసుకొచ్చి బలవంతంగా సంసారం చేస్తారు. అసలు కట్టుకున్నవాడే. లేకపోతే సమస్య ఉండదని. అన్ ఐడెంటిఫైడ్ మెంటల్ ఇల్నెస్ ఉన్నవారిలో ఇలా ఉంటుంది. ట్రామా, సప్రెషన్, అనుకున్నది సాధించాలంటే తత్వం ఉన్నవారు ఇలాంటి వాటికి పూనుకుంటారు. అందుకే పెళ్లిళ్లు చేసేటప్పుడు, చేసుకునేవాళ్ల అవతలివారి ఇష్టాయిష్టాలను కనుక్కోవాలి. ఆసక్తి లేదంటే చేసుకోకపోవడమే మేలు. చంపేవారిలో సహానుభూతి ఉండదు. వాళ్ల గురించే ఆలోచించుకుంటారు. ఇలాంటి ప్రవర్తన వాళ్లలో మొదట్నుంచీ ఉంటుంది. లేదు అంటే వాళ్లు తీవ్రమైన అణచివేతతో భావోద్వేగానికి గురయ్యారని అర్థం. అని అర్చన నందూరి, కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ తెలిపారు.

**సానుభూతి కోరొద్దు...** నెవర్ బ్లీడ్ ఇన్ ఫ్రంట్ ఆఫ్ ఏ షార్క్' అని సామెత. కుటుంబం, ఆర్థిక లేదా మరో రకమైన సమస్యని బయటవారితో తొందరగా పంచుకోవద్దు. వాళ్లు సానుభూతి నటిస్తూ దగ్గరై ఆలోచనల్ని ప్రభావితం చేస్తారు. ముఖ్యంగా టీనేజర్లు ఇలాంటి వారికి ప్రభావితం అవుతారు. వీళ్ల మాటలు వింటే సమస్య మరింత జటిలమవుతుంది. ఏ అంశాన్నైనా కుటుంబ సభ్యులతోనే పంచుకోవాలి. లేదా నిపుణుల సాయం తీసుకోవాలి. అలానే సినిమా, సామాజిక మాధ్యమాల నుంచీ ప్రభావితమవుతారు. సెల్‌ఫోన్ అవసరమని కొంటాం. తర్వాత వినోదమే ప్రధానంగా మారిపోతారు. సమయానికి మించి



వాడొద్దని స్నేహపూర్వకంగా చెప్పాలి. స్కూల్, కాలేజీలకు వెళ్లే పిల్లల్ని ఆరోజు జరిగిన విషయాల గురించి తల్లిదండ్రులు అడగాలి. ఏదీ దాచకుండా చెప్పే స్వేచ్ఛ ఇవ్వాలి. సమస్య ఉంటే తల్లిదండ్రులు అప్రమత్తమవ్వాలి. పిల్లలు చేజారకముందే జాగ్రత్తపడాలి.. వివాహేతర సంబంధాల విషయంలో సమాజం ఏమనుకుంటుందోనన్న భయం ఒకవైపు, నచ్చినట్టు ఉండలేకపోతున్నాననే ఆలోచనలు మరోవైపు ఉంటాయి. ఆ క్రమంలో మరొకరి ప్రభావమూ తోడైతే విచక్షణ మరచి ఏదైనా చేయడానికి సిద్ధమవుతారు. అని లావణ్య నాయక్, డీసీపీ, మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ తెలిపారు.

**ఎదుటి వారిని అంచనా వేయాలంటే.. ..**

పెళ్లికి ముందు ప్రేమ వ్యవహాలు తప్పు కాదు కానీ.. వాటిని వదులుకోవడం, అనైతిక బంధాల్ని కొనసాగించడానికి భాగస్వామి ప్రాణాల్ని తీయడం. వంటి పోకడలు కలవర పెడుతున్నాయి. ఇంతటి రాక్షస ప్రవృత్తికి ఇంటర్నెట్‌లో చూస్తున్న దృశ్యాలు, పెంపకంలో లోపాలు, పెరిగిన వాతావరణం. ఇవన్నీ కారణాలే. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే తల్లితండ్రులు పిల్లల పెంపకంపై శ్రద్ధ వహించడం, కాలేజీలో విలువల బోధన అవసరం. నిజానికి వివాహమనేది జీవితంలో అతి ముఖ్యమైన ఘట్టం. ప్రేమ వివాహమైనా, తల్లితండ్రులు కుదిర్చినదైనా ఒకరితో ఒకరు ఎలా ఉంటారో ఊహించడం కష్టం. అస్తులు, జాతకాలు, గోత్రాలు మాత్రమే చూస్తారు. పెళ్లి చేసుకోబోయే వారి ఇష్టాయిష్టాలు మనస్తత్వాలు, అలవాట్లు కలవాలని ఆలోచించరు. తీరా తరవాత తమ అంచనాలు తారుమారు అయ్యాయని కొందరు విడాకులకు వెళ్తుంటే.. మరికొందరు అవతలి వారిని వదిలించుకోవడానికి కర్కశ నిర్ణయాలు తీసుకుంటున్నారు అలా కాకుండా ఉండాలంటే ప్రీ మారిటల్ కౌన్సెలింగ్ అవసరం అది కాబోయే దంపతులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి మాత్రమే కాదు టీనేజీ, కాలేజీ పిల్లలు పక్కదారి పట్టకుండా కూడా సహాయ పడతాయి. ఆకర్షణకు వాస్తవ జీవితానికి మధ్య తేడా అర్థమవుతుంది. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు అంచనా వేసేందుకు ఆకాశాన్ని ఇస్తుంది.అని జి.వరలక్ష్మి ృ, న్యాయవాది అంటున్నారు.

**చెలి చిట్కా**

వాము, మిరియాలు, ఉప్పు సమభాగాలుగా తీసుకొని చూర్ణంచేసి ప్రతి దినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును.

# పెద్దవారికి ప్రేమను ఇవ్వండి..



ఇంట్లో కాస్త పెద్దవాళ్లు ఉంటే ఉండే వాతావరణమే వేరు. ఏదైనా మర్చిపోతామేమోనని పదే పదే గుర్తు చేస్తుంటారు. తోచిన సాయమేదో చేయాలనుకుంటారు. మనం పనిలో అడ్డుపడుతున్నారని అనుకుంటాం. కానీ.. మనతో మాట కలపడానికీ, ప్రేమను చూపడానికీ వాళ్లు చేసే ప్రయత్న మిది. కాబట్టి.. మనమేదో హడావుడిలో ఉంటాం. వీళ్లేమో ఈ సలహాలు ఇస్తుంటారు. ఈ లోపు ఇంకొకటేదో ఎక్కడ మర్చిపోతామో అని మన భయం. ఆ కోపంలో అరిచేస్తాం. వాళ్లేమో చిన్నబుచ్చుకుంటారు. పాపం వాళ్ల కోణంలో ఆలోచించండి. పనులు, మొబైల్ అంటూ మనకు బోలెడు వ్యాపకాలు. మరి వారికో? జ్ఞాపకాలు నెమరేసు కోవడమే ఈ వయసులో వారికి నచ్చిన పని. కాబట్టి, వాళ్లతో రోజూ కొద్దిసేపు మాట కలపండి. చెప్పేవన్నీ వినండి. సాయం చేయాలనుకుంటే చిన్నచిన్నవి అప్పజెప్పండి సంతోషంగా చేస్తారు. మీకూ బోలెడు విషయాలు తెలుస్తాయి.

- సమయానికి బోజనం. దుస్తులు.. ఇవికాదు వీళ్లు కోరుకునేది. ఓ చిరునవ్వు, ఆత్మీయ స్పర్శ మాట్లాడేప్పుడు వాళ్ల చేతుల్ని చేతులోకి తీసుకోవడం, ఆత్మీయ ఆలింగనం.. తెలియని భరోసానిస్తాయి.

ఆసలే కాస్త వయసు పైబడ్డాక ముసలి వయసులో ఒంటరి భావన వచ్చేస్తుంది. ఇలా చేస్తూ ఉండండి. అంతకు మించిన ఆనందం కోరుకోరు.

- ఎన్నిసార్లు చెప్పినా మర్చిపోతారు. పదే పదే గుర్తు చేయడం మనికీ చిరాకే కానీ వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సర్వసాధారణం. చిన్నచిన్న ఆటలు వాళ్లతో కలిపి ఆడండి. నిర్ణీత వేళలు పెట్టి, అదే సమయానికి భోజనం,మందులు అంది వ్వండి. వాళ్లకీఅలవాటు అవుతుంది. మతిమరపూ దరి చేరదు. చిన్న చిన్నవే కదూ.. పెద్ద సమయమూ తీసుకోదు. ప్రయత్నిద్దామా మరి.. ఈ కొద్దిప్రేమకే పసివాళ్లలా ఎంత సంబరపడతారో !

# రవ్వ పూరీలు

మనలో చాలామందికి చపాతీల కంటే పూరీలు మరీ మరీ ఇష్టం కదూ. ఎప్పుడూ చేసే గోధుమపిండి పూరీలకు భిన్నంగా రవ్వపూరీలు చేద్దాం. అందుకోసం ఉప్మారవ్వ పావుకిలో, కొన్ని నీళ్లు, నాలుగు బంగాళదుంపలు, అల్లం పేస్టు, పచ్చిమిర్చి ముద్ద ముప్పావు. చెంచా చొప్పున, కొత్తిమీర తరుగు పావు కప్పు, ఉప్పు రుచికి సరి పోతుంది, వాము అర చెంచా, జీలకర్ర, నల్ల జీలకర్ర కారం చెంచా చొప్పున, గోధుపిండి కప్పు, నూనె వేయించేందుకు సరిపడా తీసుకోవాలి. బంగాళదుంపలను ఉడికించి పొట్టు తీయాలి.



ఉప్మారవ్వ మునిగేదాకా నీళ్లు పోసి పావుగంట పక్క మరిగించాలి. ఒక వెడల్పాటి పాత్రలో బంగాళ దుంపలను మెత్తగా చిదమాలి. అందులో ఒక చెంచా నూనె ఉప్పు, అల్లం పేస్టు, పచ్చిమిర్చి ముద్ద, వాము, జీలకర్ర, నల్ల జీలకర్ర, కారం, గోధుమపిండి వేసి కలపాలి. ఓ అరగంట పండిని నానబెట్టి, తర్వాత పూరీలు చేసుకోవాలి. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చేవరకూ వేయించాలి. వీటికి బంగాళ దుంప లేదా టొమాటో కూడా సూపర్ కాంబినేషన్ అల్లం మిర్చి వేయడం వల్ల కూర లేకున్నా టేస్టీగా ఉంటాయంటే అతిశయం కాదు నచ్చితే మీరూ చేసి చూడండి.

# ఉప్పు మితిమీరితే..



ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జిహ్వాకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి డోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకు నేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా..

- జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలా మందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలకు ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయోగించు కోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించు కోవచ్చు.
- కూరలు వండుకునేటప్పుడు చాలా మంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసేస్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

**సాస్‌లు, నిల్వ పచ్చళ్లు..** మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

**పెరుగు, సలాడ్స్, పండ్లు..** వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్లమవుతాం.

- ఉప్పు ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గంచుకోవాలి.
- చాలామందికి డైనింగ్ టేబుల్పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు.

# అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు- మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్-స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జట్టురాలిపోవడం.. ఇలా కొత్తగా తల్లైన వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయులు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

- గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయులు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/ తగ్గుదాల వల్ల జుట్టు రాలడం అధికమవుతుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6-12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటున్నారు.
- ప్రసమం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతూయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడుతుంటాయి.
- . ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించచ్చు.
- ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్లు ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం.. వంటి సమస్యలకు దారితీస్తాయి.

**.. ఈ చిట్కాలతో తిరిగి అందంగా...**



ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెడుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు నిపుణులు. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

- పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. అలాగే పసుపు నిమ్మరసం, కలబంద గుజ్జు, బంగాళాదుపం, కమలాఫలం తొక్కలపొడి.. వంటివి మీరువాడే ఫేస్‌ప్యాక్స్‌లో చేర్చుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.
- ఇక కంటి అలసటను, కళ్ల కింద నల్లటి వలయాలను దూరం చేసుకోవడానికి సమయం దొరికినప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలో పాపాయి పడుకున్నప్పుడే మీరూ నిద్రకు ఉపక్రమించేలా చూసుకోండి. అలాగే నిపుణుల సలహా మేరకు ఐ క్రీమ్‌ని కూడా వాడచ్చు.
- క్రీమ్స్/ ఆయిల్స్‌తో పాటు చక్కటి పోషకాహారం, బ్రిస్క్, వాక్-యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు. ఈ మార్క్స్‌ని తొలగించడంలో కొంతవరకు సహాయపడచ్చని చెబుతున్నారు.
- ఇక ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్‌తో వారానికోసారి చర్మాన్ని మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కూడా ప్రసవానంతర సౌందర్యాన్ని తిరిగి పొందచ్చు. ఇలా చేయడం వల్ల పొలుసులుగా మారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. మొటిమలు-మచ్చలు.. వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి.

# వారాహిదేవి

**ఆధ్యాత్మికం**

వారాహిదేవి హిందూ మత నమ్మకాల ప్రకారం అమ్మవారి శక్తి రూపాలలో ఒకటి. ఈమెను సప్త మాతృకలలో ఒకామెగా, దశమహావిద్యలలో ఒకామెగా కొలుస్తారు. ఈమె వరాహ(పంది) ముఖం కలిగి ఉంటుంది. ఈమెను లక్ష్మీదేవిస్వరూపంగా కూడా కొందరు కొలు స్తారు. లక్ష్మీదేవి రూపంగా కొలిచేప్పుడు ఈమెను మనిషి రూపంలో పూజిస్తారు. ఈమె వరాహ స్వామి నేపాల్లో ఈమెను బారాహి అంటారు. వారాహిదేవిని శైవులు, వైష్ణవులు, శాక్తేయులు పూజిస్తారు. ఈమెను సమాచారం పాటించే భక్తులు రాత్రిపూటల తాంత్రిక పద్ధతులలో పూజిస్తారు. బౌద్ధ మతం వారు కొలిచే వజ్ర వారాహి, మరీచి ఈమె ప్రతిరూపలే అని ఒక నమ్మిక ఉంది. మార్కండేయ పురాణంలోని దేవీ మహాత్మ్యంలో శుంభ నిశుంభ వధ కథ ప్రకారం దేవుళ్ళ శరీరాల నుండి వారి స్త్రీ రూప శక్తులు ఉద్భవిస్తాయి. శివుడి నుండి శివాని, విష్ణువు నుండి వైష్ణవి, బ్రహ్మ నుండి బ్రహ్మాణి ఇలా వరాహ స్వామి నుండి వారాహి ఉద్భవిస్తుంది. వారాహి వరాహ (పంది) రూపంలో చేతిలో చక్రం, ఖడ్గంతో వర్ణించబడి ఉంది. దేవీ మహాత్మ్యంలోని తరువాత జరిగిన కథ ప్రకారం రక్తభీజుడనే రాక్షసుడి సంహారం కోసం దుర్గాదేవి తన దేహం నుండి మాతృకలను సృష్టిస్తుంది. అలా పుట్టుకొచ్చిన మాతృకలతో రాక్షశుడిని, అతని సేనను సంహరిస్తుంది. శుంబుడు దుర్గాదేవిని ద్వంద్వ యుద్ధం కోసం రమ్మని సవాలు చేస్తే, ఆమె తిరిగి మాతృకలను తనలో ఇముడ్చుకుని రాక్షసుడ్ని సంహరిస్తుంది. వామన పురాణాల ప్రకారం మాతృకలు అమ్మవారి రూపమైన చండిక నుండి ఉద్భవిస్తారు. వీపు భాగం నుండి వారాహి పుడుతుంది. మార్కండేయ పురాణం ప్రకారం వారాహి వరాలనిచ్చే తల్లి, వివిధ దిక్కులను మాతృకలు కాస్తారు అని చెప్పే స్తోత్రంలో ఈమె కాచేది ఉత్తర దిక్కును, ఇదే పురాణంలో ఈమె గేదెను వాహనంగా చేసుకుందని తెలపబడి ఉంది. దేవీ భాగవత పురాణం ప్రకారం వారాహిని, ఇతర మాతృకలతో పాటుగా, అమ్మవారు సృష్టించారు. అమ్మవారు దేవతలను రక్షించేందుకు ఈ మాతృకలున్నారని తెలుపుతుంది. రక్తబీజుడి కథలో ఈమె వరాహ రూపంలో శవంపై కూర్చొని ఉండి తన దంతాలతో రాక్షస సంహారం కావిస్తుంది.

# మీట నొక్కితే చాలు !

**బియ్యం, పప్పులు లాంటివి ఎంత జాగ్రత్తగా పదిలపరచినా పురుగు చేరుతుంది.** కొన్నిసార్లు బూజుపడుతుంది కూడా. అందుకు ముఖ్య కారణం. తడి చేత్తో కొలత డబ్బాను పట్టుకోవడం. చెయ్యి తుడుచుకున్నాం కదా అనుకుంటాం కానీ.. మిగిలి ఉన్న అతి కొద్ది చెమ్మ వల్ల కూడా పదార్థాలు పడైపోతాయి. మనకు అందుబాటులోకి వచ్చిన 'రొటేటింగ్ రైస్ డిస్పెన్సర్' అలాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో కింది భాగంలోని పెద్ద అరలో బియ్యం, పైనున్న చిన్న



అరల్లో కందిపప్పు, మినపప్పు, రవ్వ లాంటివి నిలువచేయవచ్చు. మీట తిప్పితే చాలు. కావాలనుకున్నది పంపులోంచి నీళ్లలా వచ్చేస్తుంది. చుట్టూ తిరిగే వీలు ఉండటానికి అవసరమైన అర ఎదురుగా వచ్చేట్లు తిప్పి, కావలసినంత పట్టుకుని మీట ఆపితే సరిపోతుంది. గాలి చొరబడక పోవడమే కాదు, వాటర్ ప్రైఫ్, డస్ట్ ప్రూఫ్ ఉండంతో పదార్థాలు తాజాగా ఉంటాయి. నాణ్యమైన ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో తయారయ్యింది కనుక ఆరోగ్య సమస్యలు రావు, పర్యావరణానికీ నష్టం లేదు.

20-6-25 TERA PAGE 8 Final.qxd:20-6-25 TERA PAGE 8 Final.qxd 1/1/02 6:02 AM Page 1



# జులై 25న 'మహావతార్ నరసింహా'

భారతీయ సినిమా రంగాన్ని పాన్ ఇండియా స్థాయిలో అదరగొడుతున్న హోంబలే ఫిల్మ్స్, భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించే ఈ సంస్థ, ఇప్పుడు క్లీమ్ ప్రొడక్షన్స్‌తో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ అనే గొప్ప ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. ఇది భారతీయ పురాణాలను ఆధారంగా చేసుకుని లార్డ్ విష్ణు దశావతారాలను కట్టింగ్ ఎడ్జ్ యానిమేషన్, గొప్ప స్టోరీ టెల్లింగ్, సినిమాటిక్ స్కేల్‌లో రీఇమాజిన్ చేయనుంది. మహావతార్ యూనివర్స్ 12 సంవత్సరాల ప్లానింగ్‌తో ప్రారంభమవుతుంది. ఈ పయనం మొదటి అడుగు మహావతార్ నరసింహా రూపం



లో, జూలై 25, 2025న 3డి ఫార్మాట్‌లో, భారతదేశంలోని ఐదు ప్రధాన భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కుమార్, నిర్మాతలు శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ వైరల్‌గా మారి మేకర్స్ విజన్‌పై అంచనాలను పెంచింది. ఈ యూనివర్స్ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లోనరసింహా, 2027లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులానంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. తాజాగా 'మహావతార్ నరసింహా' నుంచి ఫస్ట్ సింగిల్ 'రోర్ అఫ్ నరసింహా' ను విడుదల చేశారు. స్టార్ కంపోజర్ సామ్ సి.ఎస్ ఈ పాటను డివైన్ వైబ్స్‌తో పవర్ ఫుల్‌గా కంపోజ్ చేశారు. సామ్ సి.ఎస్, రాకేందు మౌళి పవర్‌ఫుల్ సాహిత్యాన్ని అందించడమే కాక, అంతే ఎనర్జిటిక్‌గా కూడా పాడారు. ఈ సాంగ్ ప్రస్తుతం అన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫామ్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. దర్శకుడు అశ్విన్ కుమార్ మాట్లాడుతూ, "భారతీయ వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే ప్రయత్నంలో, మా క్లీమ్ ప్రొడక్షన్స్, హోంబలే ఫిల్మ్స్ కలిసి పని చేయడం గర్వంగా ఉంది. ఇది కేవలం సినిమా కాదు, ఒక ఆధ్యాత్మిక అనుభూతి అన్నారు. నిర్మాత శిల్పా ధవాన్ మాట్లడుతూ, ఇప్పుడు మన కథలు తెరపై అలరించబోతున్నాయి.

# నా రీఎంట్రీకి సరైన మూవీ 'తమ్ముడు' : నటి లయ

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో టాలీవుడ్ లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారు నటి లయ. తమ్ముడు సినిమా జూలై 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ తో పాటు ఝాన్సీ కిరణ్మయి క్యారెక్టర్ లో నటించిన తన ఎక్స్‌పీరియన్స్ తెలిపారు నటి లయ. నేను 2023 ఫిబ్రవరిలో ఇండియాకు వచ్చాను. ఇక్కడ కొన్ని యూట్యూబ్ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూస్ ఇచ్చాను. ఆ ఇంటర్వ్యూస్ చూసి జూన్‌లో తమ్ముడు మూవీ టీమ్ నుంచి కాల్ వచ్చింది. నేను తీసుకున్న కొన్ని ఫొటోస్ పంపిస్తే, వాటిలో ఈ క్యారెక్టర్‌కు సెట్ అయ్యేలా కనిపించలేదు. దాంతో మళ్లీ ఫొటోషూట్ చేసి పంపమన్నారు. ఆ ఫొటోస్ చూసి నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. అప్పటికి లైన్‌గా తమ్ముడు కథ తెలుసు. నా రీ ఎంట్రీకి ఇది సరైన సినిమా అనిపించింది. క్యారెక్టర్ కోసం కొంచెం లావు కావాలని చెప్పారు. స్వీట్స్ తిని బరువు



పెరిగాను. ఈ మూవీ కోసం కొన్ని నెలల పాటు ఇక్కడే ఉన్నాను. తమ్ముడు మూవీలో ఝాన్సీ కిరణ్మయి అనే క్యారెక్టర్‌లో నటించాను. తనొక ఆఫీసర్. స్ట్రిక్ట్‌గా ఉంటుంది. కుటుంబాన్ని చూసుకుంటూనే, ఆఫీసర్‌గా నా బాధ్యతలు నిర్వర్తిస్తుంటాను. హీరో నితిన్‌కు సోదరి పాత్ర నాది. ఈ చిత్రం కోసం అడవిలో షూటింగ్ చేశాం. రోజూ యూనిట్‌లో ఎవరో ఒకరికి గాయాలు అయ్యేవి. షూటింగ్ పిక్నిక్ లా చేశామని చెబుతుంటారు. కానీ మేము పిక్నిక్ లా చేయలేదు. కష్టపడాల్సి వచ్చింది. మూవీ బాగా వస్తుందనే సంతోషంలో అంతా యూనిటీగా పనిచేశాం. ఈ సినిమా షూటింగ్ కాదని ఎవరూ ఎక్కడికీ వెళ్లలేదు. చాలా డెడికేటెడ్‌గా వర్క్ చేశాం. నితిన్‌తో వర్క్ చేయడం చాలా హ్యాపీగా అనిపించింది. తను స్టార్ హీరో అయినా చిన్న పిల్లాడిలా మా అందరితో కలిసిపోయారు. పర్ఫార్మెన్స్ పరంగా చూస్తే ఈ సినిమాలో నితిన్ చాలా మెచ్యూర్డ్‌గా కనిపిస్తాడు. చాలా కష్టమైన సీన్స్ కూడా ఈజీగా చేశాడు. సీన్స్ కోసం చేసిన ప్రిపరేషన్ వల్లే అంత సులువుగా నటించగలిగారు. తమ్ముడు అనే టైటిల్ ఈ సినిమాకు యాప్ట్. మీరు సినిమా చూశాక చెబుతారు. పవన్ కల్యాణ్ తమ్ముడు మూవీకి ఈ చిత్రానికి పోలిక లేదు.


# జులై 25న 'ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్'



మార్వెల్ అభిమానులకు పండగే! ఫెంటాస్టిక్ ఫోర్: ఫస్ట్ స్టెప్స్ సినిమా జూలై 25, 2025న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ ఇప్పుడు విడుదలైంది, ఇది మార్వెల్ మొదటి సూపర్ హీరో కుటుంబానికి, గ్రహాలను మింగేసే గెలాక్టస్‌కి మధ్య జరగబోయే భీకర పోరాటాన్ని చూపిస్తుంది. 1960ల నాటి రెట్రోఫ్యూచరిస్టిక్ సెట్టింగ్‌లో ఈ సినిమా ఉంటుంది. కొత్త వెనెస్సా కిర్బీ (సూ స్ట్రోమ్/ ఇన్విజిబుల్ ఉమెన్), జోసెఫ్ క్విన్ (జానీ స్ట్రోమ్/హ్యూమన్ టార్చ్), మరియు ఎబోన్ మోస్‌బచ్‌రాక్ (బెన్ గ్రిమ్/ది థింగ్) ఉన్నారు. వీరు భూమిని కాపాడాలి, గెలాక్టస్ (రాల్ఫ్ ఇనెసన్) మరియు అతని దూత సిల్వర్ సర్ఫర్ (జూలియా గార్నర్) నుండి రక్షించాలి. గ్రహాన్ని కాపాడటమే కాకుండా, వారి కుటుంబ బంధాన్ని నిలబెట్టుకోవడం కూడా వారికి ఒక పెద్ద సవాలు. ఈ యాక్షన్ అడ్వెంచర్‌లో పాల్ వాల్టర్ హౌసర్, జాన్ మల్కోవిచ్, నటాషా లియోన్ మరియు సారా నైల్స్ కూడా నటిస్తున్నారు. మాట్ షాక్‌మాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను కెవిన్ ఫీజ్ నిర్మించగా, లూయిస్ డిఖిఎపోసిటో, గ్రాంట్ కర్టిస్ మరియు టిమ్ లూయిస్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌లుగా వ్యవహరించారు.

# 27న 'చంద్రేశ్వర' విడుదల

జూన్ 27న మరో శివుని చిత్రం విడుదల కాబోతోంది. 'కన్నప్ప'తో పాటు మహాశివుడి బ్యాక్‌డ్రాప్‌లో రూపుదిద్దుకున్న చిత్రం 'చంద్రేశ్వర'. 'అదృశ్య ఖడ్గం' అనేది ట్యాగ్‌లైన్. శివ బాలాజీ ఫిలింస్ పతాకంపై బేబీ అఖిల సమర్పణలో.. సురేష్ రవి, ఆశా వెంకటేష్ హీరో హీరోయిన్లుగా జీవి పెరుమాళ్ వర్ధన్ దర్శకత్వంలో డాక్టర్ రవీంద్ర చారి నిర్మించిన ఆర్కియాలజీ సస్పెన్స్ అండ్ హారర్ థ్రిల్లర్ చిత్రం 'చంద్రేశ్వర'. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, టీజర్, ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ట్రెమండస్ రెస్పాన్స్‌ను రాబట్టుకుని సినిమాపై భారీగా అంచనాలను పెంచేయగా, జూన్ 27న ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా నిర్మాత రవీంద్ర చారి మాట్లాడుతూ.. "శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్లు 'చంద్రేశ్వర' మూవీతో నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్నాను. ఆర్కియాలజీ నేపథ్యంలో ఎమోషన్స్‌తో కూడిన సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. ఏ టెక్నాలజీ లేని ఆ కాలంలో మన పూర్వీకులు గొప్ప దేవాలయాలు నిర్మించారు. అప్పటి వారి జీనవ విధానం ఎలా ఉండేది? అనే అంశాలు ఆకట్టుకుంటాయి. ఆర్కియాలజీ బ్యాక్‌డ్రాప్‌లో ఇంత వరకు ఇలాంటి సినిమా రాలేదని గర్వంగా చెప్పగలం. ఈ సినిమాకు సంగీతం ప్రధాన హైలెట్‌గా ఉంటుంది. ఇందులో సాంగ్స్ అన్నీ అత్యద్భుతంగా వచ్చాయి. 'ఈశ్వరా.. నా పరమేశ్వరా', 'అఖిల అఖిల' డ్యూయెట్ సాంగ్, 'నమస్తే చిదంబరం' అనే సాంగ్.. ఇలా సాంగ్స్ అన్నీ వండర్‌ఫుల్‌గా వచ్చాయి. ప్రస్తుతం ఈ పాటలు ట్రెండ్ అవుతున్నాయి. సినిమా కూడా సస్పెన్స్, హారర్ అంశాలతో అత్యద్భుతంగా వచ్చింది. ఈ సినిమాను జూన్ 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాము. ఈ వారంలో రెండు భక్తి సినిమాలు ఒకటి 'కన్నప్ప', రెండు 'చంద్రేశ్వర' పోటాపోటీగా విడుదలవుతున్నాయి. ఈ రెండు సినిమాలు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించాలని కోరుకుటున్నాము. దర్శకుడు అద్భుతంగా ఈ సినిమాను రూపొందించారు. చివరినిమిషం వరకు ఈ సినిమా అత్యంత ఉత్కంఠ భరితంగా ప్రేక్షకులను సినిమాలో లీనమయ్యేలా చేస్తుంది. ఎటువంటి అశ్లీలత ఇందులో ఉండదు. సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చింది. ప్రేక్షకులు ఈ సినిమాను చూసేందుకు థియేటర్లకు తరలి వచ్చి బ్రహ్మాండమైన సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నాము. ఈ జర్నీలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు" అని తెలిపారు. సురేష్ రవి, ఆశ వెంకటేష్, నిలగల్ రవి, బోసే వెంకట్, అడుకులం మురుగదాస్ గజరాజ్, జె ఎస్ కే గోపి, తదితరులు నటించిన ఈ చిత్రానికి సంగీతం: జెరాడ్ ఫిలిక్స్, డిఓపి: ఆర్వి సీయోన్ ముత్తు, సింగర్స్: సాయి చరణ్, లిరిక్స్: వెంకట్, జ్యోతి, డిటిఎస్: శ్యామ్, ఎడిటర్: నందమూరి హరి, పిఆర్వో: బి. వీరబాబు.







# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నయన్ సారిక

2024లో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకోవటమే కాదు.. బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అయిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అందించిన గద్దర్ అవార్డ్స్‌లో జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డుతో పాటు చిత్ర దర్శకుడు యదు వంశీకి ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా కూడా అవార్డ్ వచ్చిన విషయం తెలిసిందే. తొలి ప్రయత్నం లోనే అందరినీ మెప్పించిన ఈ సక్సెస్‌ఫుల్ బ్యానర్‌లో ఇప్పుడు రెండో సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పింక్ ఎలి ఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందనున్న రెండో సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథా నాయ కుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. ఇది వరకే నిహారిక రూపొం దించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. ఈ చిత్రంలో సంగీత్ శోభన్ సరసన హీరోయిన్‌గా నయన్ సారిక నటిస్తుంది. ఆయ్, క వంటి సూప ర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఈమె పింక్ ఎలిఫెంట్‌పిక్చర్స్ నిర్మించిన జీ5 వారి హలో వరల్డ్, సోనీ లివ్ వారి బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌ల్లోద్వారా తెలుగుకి పరిచయం అయ్యారు.



# 'కన్నప్ప' కల్పితం కాదు.. అది మన చరిత్ర..

## మీడియా మీట్‌లో విష్ణు మంచు..

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్‌చేసిన టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో గురువారం నాడు విష్ణు మంచు, కన్నప్ప టీం మీడియాతో ముచ్చటించింది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ.. .. 'కన్నప్ప'కు ఇప్పటి వరకు లక్షకు పైగా టికెట్లు తెగాయి. ఇంతటి రెస్పాన్స్ చూసి నాకు ఆనందమేస్తోంది. ఇదంతా శివ లీల అనిపిస్తుంది. 'కన్నప్ప' మీద ఇంత పాజిటివిటీ వస్తుందని ప్రారంభంలో ఎవ్వరూ నమ్మలేదు. అది వారితప్పుకాదు. ఇప్పుడు 'కన్నప్ప' మీద ఫుల్ పాజిటివిటీ వచ్చింది. 'కన్నప్ప' చిత్రాన్ని ఫ్యామిలీ అంతా కలిసి హాయిగా చూడాలని కోరుకుంటున్నాను. అందుకే నేను టికెట్ రేట్లు పెంచడం లేదు. ఎపిలో కొన్ని చోట్ల మాత్రమే పెంచాం.



కన్నప్ప కోసం మా టీం పడినంత కష్టాన్ని నేను అయితే పడలేదు. నా నలుగురుపిల్లలు ఈచిత్రంలో నటించారు. అసలు 'కన్నప్ప' ఈ రేంజ్ పాజిటివిటీతో వస్తుందని ఒకప్పుడు ఎవ్వరూ ఊహించలేదు. నా చిత్రం పది వారాల వరకు ఒటిటిలో రాదు. ఈచిత్రంలో ఎవ్వరినీ ఎక్కడా కూడా అగౌరవపర్చలేదు. దేవుడు, భక్తుడికి మధ్యలోఎవ్వరూ ఉండాల్సిన పని లేదు, మూఢ నమ్మకాలు అవ సరం లేదు అని చెప్పడమే ఈ చిత్రం ఉద్దేశం. దేవుడి మీద మనసారా భక్తి ఉంటే చాలు అని చెప్పాలని అనుకున్నాం. ఈ చిత్రంలో మోహన్‌లాల్ గారి పాత్ర చాలా సర్‌ప్రైజింగ్‌గా, షాకింగ్‌గా అనిపిస్తుంది. 'కన్నప్ప' కథ కల్పితం కాదు. కన్నప్ప ఉన్నారు.. ఇప్పటికీ ఆయన్ను ఆరాధిస్తుంటారు. మళ్లీ చెబుతున్నాను 'కన్నప్ప' కల్పితం కాదు.. చరిత్ర.. మన చరిత్ర. మన మధ్యలో జీవించినవాడు అని అన్నారు.ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ నేను ఇంత వరకు కన్నప్ప గురించి ఎంతో చెప్పాను. మేం కన్నప్ప చిత్రాన్ని గొప్పగా తెరకెక్కించాం. ఇక ఇప్పుడు మేం మా పనికి తగ్గ ప్రతిఫలం వస్తుందా? అని ఎదురుచూస్తున్నాం. మేం ఆడియెన్స్ ఇచ్చే ఫలితం కోసం వెయిట్ చేస్తున్నాం. కన్నప్ప గురించి ఇప్పటి తరానికి ఎక్కువగా తెలియదు. భక్తి, దేవుడు అనే వాటి మీద నమ్మకం లేని వ్యక్తి.. చివరకు గొప్ప శివ భక్తుడిలా ఎలా మారాడు? అన్నది ప్రపంచానికి తెలియజేయాలని ఈ కన్నప్ప సినిమాను తీశాం. ఇందులో ప్రతీ పాత్రకు అందరూ ప్రాణం పెట్టి నటించారు. పూర్తి నిర్మలమైన మనసుతో సినిమాను చూడండిఅన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ.. భూమ్మీద అతిసుందరమైన ప్రదేశంలో షూటింగ్‌చేశాం. ప్రస్తుతం సినిమా మీద పూర్తిగా పాజిటివిటీ ఏర్పడింది. ఇలాంటి చిత్రాలు చాలా అరుదుగా వస్తుంటాయి. నేను కన్నప్ప చిత్రాన్ని ఆల్రెడీ చూశాను. సినిమా అద్భుతంగా ఉంటుంది అని అన్నారు.

# 'కానిస్టేబుల్ కనకం' ట్రైలర్ రిలీజ్

కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రాజెక్ట్. భారీ బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో నిర్మిస్తున్నాం. ఒక ఓటీటీ సంస్థ ఇదే కథని కాపీ కొట్టి ట్రైలర్ రిలీజ్‌చేసింది. దీనిపై మేము న్యాయ పోరాటం చేస్తున్నాం: ప్రెస్‌మీట్‌లో దర్శకుడు ప్రశాంత్: ఈటీవీ విన్ టీం. వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్‌లో నటించిన వెబ్ సిరీస్ కానిస్టేబుల్ కనకం. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేటూరి హేమంత్ కుమార్ నిర్మించారు. రాజీవ్ కనకాల, మేఘ లేఖ, రమణ భార్గవ్ కీలక పాత్రలు పోషించారు. తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి సంబధించి ఒక ముఖ్యమైన ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో దర్శకుడు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కానిస్టేబుల్ కనకం వెబ్ సిరీస్‌ని అందరం చాలా కష్టపడి చేశాం. ఈ ప్రాజెక్టు కు సంబంధించి ఒక మంచి సందర్భంలో మిమ్మల్ని అందరిని కలవాలి అనుకున్నాం. కానీ ఇలాంటి సిచువేషన్ వస్తుందని మేము ఊహించలేదు. ఈ మధ్య కాలంలో ఇదే కథతో వేరే ఓటీటీ సంస్థ నిర్మించిన ఒక ట్రైలర్ బయటకు వచ్చింది. అది చూసి మేము షాక్ అయ్యాము. న్యాయస్థానాన్ని ఆశ్రయించాము. కోర్టులో కేసు నడుస్తోంది. నిజానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని మేము ఊహించ లేదు. చాలా బాధగా ఉంది. ఒక దర్శక, రచయితగా కథని ఎంతో మందికి చెప్తాను. ఈ క్రమంలో ఒక సంస్థకి కథ చెప్ప దం జరిగింది. అన్ని మెయిల్స్ రూపంలో వాళ్లకి పంపడం జరి గింది. కొంత వర్క్ అయిన తర్వాత వాళ్లు వద్దనుకున్నారు. తర్వాత నేను మరో ప్రయత్నం చేసుకున్నాను. అలా ఈటీవీ విన్‌లోకి వచ్చాను. ఇక్కడ ప్రాజెక్టు సెట్స్ పైకి తీసుకెళ్ళాం. ఇలా ఇప్పుడు అదే కథతో ఆ సంస్థ నుంచి సిరిస్ ట్రైలర్ కనిపిస్తుంది. మా దగ్గర అన్ని ఆధారాలు వున్నాయి. ఈ విషయంలో మేము న్యాయ పోరాటం చేస్తున్నాం అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ సిరీస్. మేము దేని నుంచి కాపీ కొట్టలేదు. సినిమా వచ్చిన తర్వాత చేసేది పైరసీ అంటారు. అసలు రాకముందే ఇలా చేసేవారిని ఏమనాలో అర్థం కావడం లేదు. అదే స్టోరీ స్క్రీన్ ప్లే క్యారెక్టర్స్ కాపీ కొట్టి తీస్తే ఏమనాలో మీరే చెప్పాలి.



# 'నేను రెడీ' టైటిల్, గ్లింప్స్ లాంచ్

నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెంటెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ నేను రెడీ. ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డిఫరెంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న నేను రెడీ మూవీ టైటిల్, గ్లింప్స్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఆర్టిస్ట్ రోహన్ రాయ్ మాట్లాడుతూ ఈ రోజు బర్త్ డే జరుపుకుంటున్న మా హీరో హవీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మా డైరెక్టర్ త్రినాథరావు, హవీష్ సూపర్ హిట్ కొట్టేందుకు నేను రెడీ అంటున్నారు. ఇది స్టాటర్స్ మాత్రమే ఫుల్ మీల్స్ రెడీగా ఉంది. ఎంటైర్ మూవీ టీమ్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు.నటుడు బలగం సత్యనారాయణ మాట్లాడుతూ, నేను రెడీ మూవీలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ చిత్రంలో మంచి ఫన్ ఉంటుంది. సినిమా ఆద్యంతం మీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ త్రినాథరావుకి థ్యాంక్స్ అన్నారు. నటి జయవాణి మాట్లాడుతూ, నేను రెడీ సినిమాలో ఇంపార్టెంట్ రోల్ చేశాను. చాలా రోజుల తర్వాత నాకు ఇలాంటి ప్రాధాన్యత ఉన్న క్యారెక్టర్ దక్కింది. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ త్రినాథరావు గారికి కృతజ్ఞతలు. మా హీరో హవీష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అన్నారు. నటుడు మాణిక్ రెడ్డి మాట్లా డుతూ, హవీష్ ఈ సినిమా గురించి చాలా రోజుల కిందట నాతో చెప్పారు. మంచి ఎంటర్ టైనింగ్ మూవీ చేస్తున్నాను త్రినాథ రావుతో అన్నారు. ఈ సినిమాలో ప్రతి క్యారెక్టర్ కు ఇంపార్టెన్స్ ఉంటుంది. ప్రతి క్యారెక్టర్ ఎంటర్ టైన్ చేస్తుంది. నాకు కూడా మంచి రోల్ ఇచ్చారు. ఎంతోమంది దర్శకులు టాలీవుడ్‌లో ఎంటర్‌టైనింగ్ మూవీస్ చేస్తున్నారు. వారి లిస్టులో త్రినాథరావు కూడా ఉంటారు. ఈ కథలో ఎక్కడ అవకాశం దొరికినా ఆయన నవ్వించే సీన్స్ చేయించారు. కథ బాగున్న ప్రతి సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. నేను రెడీ సినిమా కూడా ఘన విజయం సాధిస్తుందని నమ్మకంతో చెబుతున్నా అన్నారు. నటి రూప లక్ష్మి మాట్లాడుతూ, మంచి క్యారెక్టర్స్ చేసినప్పుడు ఆర్టిస్టులకు ఎంతో సంతృప్తి దక్కుతుంది. అలాంటి అవకాశం నేను రెడీ చిత్రంతో నాకు దక్కింది. ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు మేమంతా హ్యాపీగా ఫీలయ్యాం. ఇదే సంతోషం థియేటర్స్‌లో ప్రేక్షకులకూ అందించబోతున్నాం అన్నారు. నటి మహతి మాట్లాడుతూ నేను రెడీ మూవీలో నటించే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. డైరెక్టర్ త్రినాథరావు మూవీస్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ధమాకా చిత్రంలో అవకాశం వస్తుందని ఆశించాను. ఈ చిత్రంలో ప్రేక్షకులకు కావాల్సినంత ఫన్ ఉంటుంది. నేను ఎన్నో సీరియల్స్‌లో నటించాను. ఇప్పుడు మూవీస్ ద్వారా ప్రేక్షకుల అభిమానం పొందాలని ప్రయత్నిస్తున్నా అన్నారు. నటి హరితేజ మాట్లాడుతూ, హవీష్‌కి ఈ బర్త్ డే ఎంతో స్పెషల్ కావాలని కోరుకుంటున్నా. నేను రెడీ సినిమా నుంచి ఆయనతో పాటు మా అందరికీ సక్సెస్ దక్కాలి. ఈ సినిమాకు 3 రోజులు షూటింగ్ చేశాను. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ,నేను రెడీ సినిమాలో నేనొక మంచి రోల్ చేశాను. ఈ చిత్రంలో ఎంటర్ టైన్ మెంట్, ఎమోషన్ ఆకట్టుకుంటాయి. మధ్య తరగతి లైఫ్‌లో ఉండే అన్ని ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని త్రినాథరావు రూపొందించారు.



# సెమీస్‌కు భాంబ్రీ-రాబర్ట్ జోడీ

## బ్రెజిలియన్‌పై వరుస సెట్లలో విజయం



**న్యూఢిల్లీ:** స్పెయిన్‌లోని మల్లోర్కాలో జరిగిన ఛాంపియన్‌షిప్స్-2025, ఎటిపి 250 ఈవెంట్‌లో భారత్‌కు చెందిన యుకీ భాంబ్రీ మరియు అతని అమెరికన్ భాగస్వామి రాబర్ట్ గాల్లోవే దూసుకుపోయారు. స్పెయిన్‌లోని మల్లోర్కాలో 69 నిమిషాల పాటు జరిగిన క్వార్టర్ ఫైనల్ పోరులో భాంబ్రి మరియు గాల్లోవే 6-2, 6-3 తేడాతో బ్రెజిలియన్ జంట రాఫెల్ మాటోస్ మరియు మార్సెలో మెలోపై వరుస సెట్లలో విజయం సాధించారు. నాల్గవ సీడ్ ఇండో అమెరికన్ జంట ప్రారంభం నుండే జోన్‌లో ఉన్నారు. అలాగే నాల్గవ గేమ్‌లో సర్వీస్‌ను బ్రేక్ చేసి మొదటి సెట్‌లో 3-1 ఆధిక్యాన్ని తెరిచారు. ఎనిమిదో గేమ్‌లో మరోసారి బ్రేక్ వేసి 32 నిమిషాల్లో 6-2 తేడాతో మొదటి సెట్‌ను చేజిక్కించుకున్న భాంబ్రీ-గాలోవే అడిగిన ప్రశ్నలకు మాటోస్ మరియు మెలో వద్ద సమాధానాలు లేవు. రెండవ సెట్‌లో బ్రెజిలియన్ జంట మెరుగైన పోరాటాన్ని ప్రదర్శించింది కానీ ఎనిమిదో గేమ్‌లో భాంబ్రీగాలోవే గోల్ చేసి, బ్రేక్ పాయింట్‌ను గెలుచుకుని 5-3 ఆధిక్యాన్ని తెరిచింది. ఆ తర్వాత తొమ్మిదవ గేమ్‌లో ఇండో-అమెరికన్ ద్వయం తమ సొంత సర్వీస్‌ను నిలబెట్టుకుని మ్యాచ్‌ను ముగించి సెమీఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకుంది. అంతకుముందు, భాంబ్రి-గాలోవే జంట గ్రెగోయిర్ జాక్ మరియు అలెగ్జాండ్రే ముల్లర్‌పై జరిగిన తొలి రౌండ్‌లో 6-3, 6-3 తేడాతో విజయం సాధించి పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది.

# షూటింగ్ ట్రయల్స్‌లో

# సమ్రా అనీష్ భన్వాలా గెలుపు



**న్యూఢిల్లీ:** త్రిశూల్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పురుషుల మరియు 50 మీటర్ల 3 పొజిషన్ల ఈవెంట్లలో ఒలింపియన్లు అనిష్ భన్వాలా మరియు సిఫ్ట్ కౌర్ సమ్రా నేషనల్ సెలక్షన్ ట్రయల్స్ (టి3)ను గెలుచుకున్నారు. డెహ్రాడూన్‌లోని మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీలో జరిగిన ఫైనల్స్‌లో అనిష్ 33 పాయింట్లు సాధించాడు, తన రాష్ట్ర సహచరుడు ఆదర్శ్ సింగ్ కంటే నాలుగు మెరుగ్గా ఉండి రెండవ స్థానంలో నిలిచాడు. నేవీకి చెందిన ప్రదీప్ సింగ్ షెకావత్ 23 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు, అనిష్ స్టేజ్ 1లో 293 పాయింట్లు సాధించి మొత్తం 582-21నతో మొదటి స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత, క్వాలిఫికేషన్ స్టేజ్ 2లో 289 పాయింట్లు జోడించాడు. ప్రదీప్ 581-17న (290,291) స్కోరుతో రెండవ స్థానంలో నిలిచాడు, గుర్మీత్ సింగ్ 579-15న (289,290) స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. హర్సిమార్ సింగ్ రత్తా (577-21న), నీరజ్ కుమార్ (576-16న), మరియు ఆదర్శ్ సింగ్ (574-23న) టాప్ సిక్స్‌ను పూర్తి చేశారు. కాగా సిఫ్ట్ కౌర్ సమ్రా, 50 మీటర్ల 3 పొజిషన్స్ మహిళల ఫైనల్స్‌లో 467.3 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచి తన క్లాస్‌ను ప్రదర్శించింది, ఇది 456.9 స్కోరుతో రెండవ స్థానంలో నిలిచిన ఆకృతి దహియా కంటే 10.4 పాయింట్లు మెరుగ్గా ఉంది. క్వాలిఫికేషన్‌లో 592 స్కోరుతో అగ్రస్థానంలో నిలిచిన ఆషి చౌక్సీ 443.9 స్కోరుతో మూడో స్థానంలో నిలిచింది, ముందు వరుసలో సిఫ్ట్ 591 స్కోరుతో నిలిచింది. ఆకృతి 588 స్కోరుతో మూడో స్థానంలో నిలవగా, మెహులీ ఘోష్ (588), ఆయుషి పొద్దర్ (587), విదర్శ కె. వినోద్ (586), వంశిక షా (585), నిశ్చల్ సింగ్ (585) టాప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు.

## ఇంగ్లండ్ రెండో టెస్టుకు టీమిండియాలో

# కీలక మార్పులు

### మరో ఇద్దరు ప్లేయర్లకు ఛాన్స్.. ఇప్పటికే స్టార్ రాణా ఔట్





**న్యూఢిల్లీ:** ఐదు టెస్టు మ్యాచ్‌లు సుదీర్ఘ సిరీస్ ఆడేందుకు ఇంగ్లాండ్ వెళ్లిన యంగ్ టీమిండియాకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని షాక్ తగిలింది. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించినప్పటికీ తొలి టెస్టులో గిల్ సేన ఓటమి పాలైంది. తొలి టెస్టులో జట్టు కూర్పుసరిగా లేదని, అందుకే భారత్ జట్టు ఓడిపోయిందని పలువురు మాజీ క్రికెటర్లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో జులై 2 నుంచి ఇంగ్లాండ్‌తో జరిగే రెండో టెస్టుకోసం భారత్ జట్టులో కీలక మార్పులు చేసేందుకు టీమిండియా మేనేజ్‌మెంట్ కసరత్తు మొదలు పెట్టింది. తొలి మ్యాచ్‌లో ఫెయిలైన శార్దూల్ ఠాకూర్ స్థానంలో చైనామాన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలనే ఆలోచన చేస్తోంది. తొలి టెస్టులో శార్దూల్‌ను ఆడించాలన్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నిర్ణయాన్ని చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్ సమర్థించినా, రెండో టెస్టు జట్టు ఎంపికపై పెద్దగా స్పందించలేదు. మరోవైపు తొలి టెస్టులో నలుగురు పేసర్లతో ఆడటంపై విమర్శలొస్తున్నాయి. అయితే రెండో టెస్టు జరిగే బర్మింగ్ హోమ్ పిచ్ స్పిన్నర్లకు బాగా సహకరిస్తుంది. దీంతో జడేజాతో పాటు కుల్దీప్ కూడా ఉంచే అవకాశం ఉంది. తొలి టెస్టులో కుల్దీప్ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని భారత్ క్రికెట్ బోర్డులో అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెండో టెస్టులో కుల్దీప్‌ను ఆడించాలని, అవసరమైతే నితీశ్‌ను కూడా తీసుకునే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియాలో నితీశ్ బాగా ఆడాడు. తొలి టెస్టులోనే ఆడిస్తే బాగుండేది. ఇంగ్లాండ్ లో ఆడేటప్పుడు నాణ్యమైన బౌలర్లే ఉండాలని, అందులో ఇద్దరు స్పిన్నర్లు ముఖ్యంగా నితీశ్ తప్పనిసరిగా ఉండాలని బోర్డు మెజార్టీ సభ్యుల్లో వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆ దిశగా చర్యలు చేపట్టనుంది. ఇంగ్లండ్‌తో ఓటమి తర్వాత ఇప్పటికే ఓ స్టార్ పేసర్‌ను ఇంగ్లాండ్ నుంచి ఇండియాకు రిటన్ పంపించింది. తొలి టెస్ట్‌లో ఓడిపోయిన మరుసటి రోజు పేసర్ హర్షిత్ రాణాను జట్టు నుంచి విడుదల చేసినట్లు సమాచారం. మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు పడగొట్టి మంచి ప్రదర్శన ఇచ్చాడు, కానీ రెండవ ఇన్నింగ్స్‌లో, తరువాతి టెస్ట్‌లో అదే స్థాయి ప్రదర్శన చేయలేకపోయాడు.



## తొలి టెస్టులో ఆస్ట్రేలియా

# 123 రన్స్ ఆధిక్యం

### స్పష్టమైన క్యాచ్ అయినా నాటౌట్.. అంపైర్ నిర్ణయం వివాదాస్పదం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా, వెస్టిండీస్ మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున ఒక వివాదాస్పద నిర్ణయం జరిగింది. బార్బడోస్‌లో గురువారం జరిగిన మ్యాచ్‌లో థర్డ్ అంపైర్ ఆడ్రియన్ హోల్డ్‌స్టాక్ తీసుకున్న నిర్ణయం వల్ల షమర్ జోసెఫ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. వెస్టిండీస్ ఫీల్డర్లు కూడా చాలా క్యాచ్‌లు వదులుకున్నారు. జోసెఫ్ ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్‌ను కుదిపేశాడు. ట్రావిస్ హెడ్‌పై అప్పీల్‌పై, అంపైర్ నితిన్ మీనన్ అతన్ని అవుట్ ఇవ్వలేదు, కానీ థర్డ్ అంపైర్ కూడా బ్యాట్స్‌మన్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చాడు. తరువాత, జోసెఫ్ సహచరుడు జేడెన్ సీల్స్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, గురువారం రోజు ఆట ముగిసే సమయానికి వెస్టిండీస్ 57 పరుగులకు 4 వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి రోజున షమర్ జోసెఫ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. అతను ట్రావిస్ హెడ్‌కు బంతిని వేశాడు. బంతి బ్యాట్‌కు తగిలిందా లేదా అనే దానిపై వివాదం నెలకొంది. అంపైర్ నితిన్ మీనన్ హెడ్ బంతిని తాకినట్లు భావించాడు. కాబట్టి అతను థర్డ్ అంపైర్ సహాయం కోరాడు. అల్ట్రాఎడ్జ్ టెక్నాలజీ బంతి హెడ్ బ్యాట్‌ను తాకినట్లు చూపించింది. కానీ బంతి నేరుగా వికెట్ కీపర్ షాయ్ హోప్ చేతుల్లోకి వెళ్లిందా లేదా అనేది స్పష్టంగా లేదు. ఒక రీప్లేలో బంతి నేలను తాకినట్లు చూపించింది. రెండవ రీప్లే స్పష్టంగా లేదు. థర్డ్ అంపైర్ అడ్రియన్ హోల్డ్‌స్టాక్ చాలా సమయం తీసుకున్నాడు. తర్వాత అతను హెడ్‌ను అవుట్ ఇవ్వలేదు. బంతి నేరుగా హోప్ చేతుల్లోకి వెళ్లిందని నిరూపించడానికి తన వద్ద తగినంత ఆధారాలు లేవని ప్రకటించాడు.

## ఆసియా ఛాంపియన్‌షిప్‌లో..

# భారత్ చేతిలో పాక్ ఓటమి

### స్వర్ణం గెలుచుకున్న అభయ్ జోడీ

### మరో రెండు ఈవెంట్స్‌లోనూ స్వర్ణాలు

**న్యూఢిల్లీ:** ఆసియా స్క్వాష్ డబుల్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ చారిత్రాత్మక ప్రదర్శన ఇచ్చింది, పురుషులు, మహిళలు మరియు మిక్స్‌డ్ డబుల్స్ విభాగాలలో మూడు టైటిళ్లను గెలుచుకుంది. ఈ డబుల్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ మట్టికరిచింది. ఉత్కంఠ భరితంగా జరిగిన డబుల్స్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో భారత్‌కు చెందిన అభయ్‌సింగ్, వేలవన్ సేధిల్‌కుమార్ పురుషుల డబుల్స్ ఫైనల్లో పాకిస్థాన్‌కు చెందిన నూర్ జమాన్, నాసిర్ ఇక్బాల్ జోడీపై విజయం సాధించి ప్రతిష్టాత్మక స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నారు. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఇక్బాల్‌ను మూడు గ్రిప్పింగ్ గేమ్‌లలో ఓడించారు. అభయ్, సేధిల్ హై వోల్టేజ్ ఘర్షణలో పురుషుల డబుల్స్ ఫైనల్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకున్నారు. తొలి సెట్‌ను 9-11 తేడాతో కోల్పోయిన తర్వాత, భారత జట్టు తిరిగి పుంజుకుని తదుపరి రెండు గేమ్‌లలో 11-5, 11-5 తేడాతో ఆధిపత్యం చెలాయించి కైవసం చేసుకుంది. మహిళల జట్టులో, టీనేజర్ అనహత్ సింగ్ మరియు అనుభవజ్ఞురాలు జోష్నా చినప్ప కలిసి మలేషియాకు చెందిన ఐనా అమానీ మరియు యీ జిన్ యింగ్‌పై నాటకీయ పునరాగమన విజయాన్ని సాధించారు. మొదటి గేమ్‌ను 8-11తో కోల్పోయిన తర్వాత, భారత జంట 11-9తో గెలిచి, 11-10తో నిర్ణయాత్మక స్థానాన్ని కైవసం చేసుకుంది. 16 ఏళ్ల అనాహత్‌కు ఈ విజయం ఒక మైలురాయిగా నిలిచింది. అయితే జోష్న భారతదేశపు అత్యుత్తమ స్క్వాష్ క్రీడాకారిణులలో ఒకరిగా తన చారిత్రాత్మక వారసత్వాన్ని మరింతగా పెంచుకుంటూనే ఉంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో భారతదేశం యొక్క స్వర్ణ పరుగు కొనసాగింది, అక్కడ అనహత్ సింగ్ మరియు అభయ్ సింగ్ జతకట్టి తమ మలేషియా ప్రత్యర్థులను వరుస గేమ్‌లలో 2-0 తేడాతో ఓడించారు.

# వాణిజ్యం

# భారత్‌కు చైనా ఎరువుల ఎగుమతులు నిలిపివేత

**న్యూఢిల్లీ, జూన్ 26:** వ్యవసాయ ఉత్పత్తులను సరఫరా చేసే దేశాల్లో కీలకంగా ఉన్న చైనా, భారత్‌కు ఎగుమతులు నిలిపివేసి.. ఇతర దేశాలకు సరఫరా చేస్తూనే ఉండటం గమనార్హం. భారత్ తన అవసరాల కోసం దాదాపు 80 శాతం ఎరువులను చైనా నుంచి దిగుమతి చేసుకుంటోంది. గత నాలుగు నుంచి ఐదు సంవత్సరాలుగా చైనా ప్రత్యేక ఎరువుల సరఫరాను భారత్‌కు తగ్గిస్తూ వస్తోంది. ఈసారి మాత్రం పూర్తిగా నిలిపివేసింది. అని సోల్యూబుల్ ఫెర్టిలైజర్ ఇండస్ట్రీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజీబ్ చక్రబర్తి తెలిపారు. ఇదిలా ఉండగా, చైనా,భారత్ మధ్య సరిహద్దు వివాదాలు, పాకిస్థాన్‌కు మద్దతు వంటి కారణాల వల్ల డ్రాగన్ ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనివల్ల భారత దేశంలో పంట దిగుబడిపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే చైనా ప్రభుత్వం భారత్‌కు ఎగుమతులను నిలిపివేయడానికి వివిధ విధానాలను ఉపయోగిస్తోంది. ఫ్యాక్టరీల నుంచి బయటకు వెళ్లే ప్రతి వస్తువును చైనా తనిఖీ చేస్తుంది. భారత్‌కు పంపాల్సిన సరుకులను తనిఖీ చేయడం లేదు. ఎటువంటి బహిరంగ నిషేధం విధించకుండానే ఎగుమతులను నిరోధించడానికి వివిధ విధానా లను ఉపయోగిస్తున్నారు అని ఈ విషయం గురించి తెలిసిన వ్యక్తులు తెలిపారు. భారత్‌తో సరిహద్దు పంచుకుం టున్న దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు అనుమతి తప్పనిసరి చేసింది కేంద్ర ప్రభుత్వం. దీనికి ప్రతిస్పందనగా చైనా ఈచర్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఇరు దేశాల మధ్య గత ఐదేళ్లలోసరిహద్దు వివాదాలుపెరిగాయి. పాకిస్థాన్‌కు డ్రాగన్ మద్దతు ఇవ్వడం కూడా ఉద్రిక్తతలను పెంచింది. అధిక నాణ్యతగల పంటల పెరుగుదల దశల్లో వాటి ప్రత్యేక అవసరాలను తీర్చడం,దిగుబడిని పెంచేందుకు ఉపయోగ పడతాయి. అంతేకాకుండా నేల ఆరోగ్యాన్ని మెరుగు పరచడం. కంట్రోల్డ్ లిలీజ్ మెకానిజంల ద్వారా పోషకాల వినియోగసామర్థ్యాన్ని పెంచుతాయి. పర్యావరణ సంబంధిత ఆందోళనలకు కూడా పరిష్కారంగా ఉంటాయి.



# టూవీలర్లపై టోల్‌ట్యాక్స్ లేదు: కేంద్ర మంత్రి గడ్కరీ



**న్యూఢిల్లీ,జూన్ 26:** జాతీయ రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాలవద్ద ఇకపై టూవీలర్లకు టోల్‌టాక్స్ ఉంటుందన్న వార్తలపై కేంద్ర రవాణా హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. ప్రస్తుతం కార్లనుంచి భారీ వాహనాలవరకూ మాత్రమే టోల్‌ఫీజులు చెల్లిస్తున్నారు. ద్విచక్రవాహనాలకు, ఆటోలకు మాత్రం టోల్‌ఫీజులేదు. ఇకపై హైవేలపై వచ్చే టూవీలర్లు టోల్‌ఫీజు కట్టేవిధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, జులై 15వ తేదీనుంచే ఈనిబంధన అమలుకు తెస్తున్నారంటూ వార్తలు వెలువడటంతో ఆందోళన మొదలయింది. ఈ ప్రచారంపై కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ స్పందించారు. ఈవార్తల్లో నిజంలేదని, ప్రస్తుతం టూవీలర్లకు టోల్‌టాక్స్ వసూలు అన్న వార్తల ప్రతిపాదన ఏదీ కూడా ఇప్పటివరకూ లేదని, అవి పుకార్లు మాత్రమేనని స్పష్టంచేసారు. టూవీలర్లకు ట్యాక్స్ మినహాయింపు ఎప్పటిలాగే కొనసాగుతుందని గడ్కరీ స్పష్టంచేసారు. ద్విచక్ర వాహనం కొన్నప్పుడు, ఆ సమ యంలో టోల్ పన్నువసూలు చేయబడుతుంది. అంటే దీని అర్థం ద్విచక్ర వాహనాలు జాతీయ రహదారిపై టోల్ ప్లాజానుండి వెళ్ళినప్పుడు వారి నుండి టోల్ పన్ను వసూలు చేయదు. జాతీయ రహదారిపై నాలుగు చక్రాల వాహనాలు లేదా అంతకంటే ఎక్కువ వాహనాల నుండి మాత్రమే టోల్ పన్ను వసూలు చేయబడుతుంది. దేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మొత్తం 1057 ఎన్‌హెచ్‌ఎఐ టోల్‌లు ఉన్నాయి. వీటిలో దాదాపు 78 టోల్‌లు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. బీహార్‌లో 33 జాతీయ రహదారి టోల్‌లు ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో 123 టోల్ ప్లాజాలు ఉన్నాయి. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల టోల్ కు సంబంధించి కొత్త పథకాన్ని ప్రకటించారు. దీంతో ఫాస్ట్ ట్యాగ్ ఆధారిత అన్యువల్ టోల్ పాస్ స్కిం ప్రవేశపెట్టారు. ఈ పథకం ఆగస్టు 15 నుండి ప్రారంభ మవుతుంది. ఈ పాస్ ధర రూ. 3000 ఇంకా 200 ప్రయాణాలు చేయవచ్చు. ఎన్‌హెచ్‌ఎఐ అలాగే ఎన్ఇ టోల్ ప్లాజాల లో మాత్రమే చెల్లుతుంది. అయితే ప్రచారంలోకి వచ్చిన టూవీలర్లకు టోల్‌ఫీజు అన్న అంశాన్ని మాత్రం కేంద్ర మంత్రి గడ్కరీ కొట్టివేసారు.

# రూ.20లక్షల కోట్లు మార్కెట్ క్యాప్ దాటేసిన రిలయన్స్!

**ముంబయి, జూన్ 26:** రియలన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ విలువలు ఒక్కసారిగా రెండుశాతం పెరిగాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక్కసారిగా ఇంట్రాడేలో 1496.8 రూపాయలకు షేరు ధర పలికింది. దీనితో ఒక్కసారిగా 20 లక్షలకోట్లు మూలధన విలువు దాటేసినట్లు కంపెనీ ప్రకటించింది. గతేడాది సెప్టెంబరు 27వ తేదీ తర్వాత మళ్లీ 20 లక్షల కోట్ల రూపాయలు దాటడం ఇదే మొదటిసారి. మధ్యాహ్నం సమయానికి మార్కెట్ టర్నోవర్‌ను చూస్తే 20,25,540.5 కోట్లుగా ఉంది. రిల్‌షేర్ల ధరలు 2.01 శాతం పెరిగి 1496.8 రూపాయలకు చేరింది. బిఎస్ఇ సెన్సెక్స్ కూడా 1.03 శాతంపెరిగి 83,708.71 పాయింట్లను నమోదుచేసింది. 52 వారాల గరిష్టం ధరలు రిల్‌పరంగా చూస్తే 1608.95 రూపాయలుగా ఉంది. అలాగే 52 వారాల కనిష్టం చూస్తే 1115.55 రూపాయలుగా ఉంది. ఏడాదికాలంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లధరలు నాలుగుశాతం నష్టపోయాయి. అయితే ఏడాదికాలంలో సెన్సెక్స్ మాత్రం ఐదుశాతం పెరిగింది. కంపెనీ ఛైర్మన్ ముకేష్ అంబాని ముందురోజు మాట్లాడుతూ కొత్త వృద్ధిదశలోకి వస్తోందని, కృత్రిమమేధ, డీప్ టెక్నాలజీలు ఆధారిత వృద్ధి నమోదవుతోందని చెప్పారు. ఇకపై టెలికాం, ఇంధన రంగాల్లో కూడా విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసారు. అంతేకాకుండా కంపెనీ ఇప్పటికే 5జి ఇన్‌ఫ్రా వ్యవస్థను ఇన్‌హౌస్‌గానే ఏర్పాటుచేసుకుందన్నారు. రిలయన్స్ హైరిస్క్ కేపిటల్‌ప్రాంతాలకు దూరంగా ఉంటామని, జిపియులు వంటి వాటిపై ఫోకస్ లేదని చెపుతూనే దేశ అవసరాలకు తగినట్లుగా ఈ వృద్ధి ప్రణాళికలు అమలుచేస్తామని చెప్పడం కంపెనీ షేర్ల వృద్ధికి కలిసొచ్చింది. రిల్‌కు అనుబంధంగా ఉన్న బ్లాస్ట్ ఎస్పోర్ట్స్, రైస్ వ్యవస్థలు కూడా జాయింట్ వెంచర్‌కు వస్తున్నట్లు తెలిపారు. జియో బ్లాస్ట్ ఇందుకోసం బ్లాస్ట్ ఎస్పోర్ట్స్‌కు 50 లక్షల ఈక్విటీ వాటాలను కేటాయించింది. పదిరూపాయలు ముఖవిలువతో ఐదుకోట్లకు మించకుండా కేటాయింపులకు అనుమతించింది. దీనితో రైజ్ వాటాలు జియోబ్లాస్టలో 50శాతం మేరకు ఉంటాయి. జియోబ్లాస్ట్ రిల్ అనుబంధం కాకుండా ఒక జాయింట్ వెంచర్ కంపెనీగా నిలుస్తుంది.




# రూ.860 కోట్లకు క్రిజాక్ ఐపిఒ!




**న్యూఢిల్లీ,జూన్ 26:** స్టూడెంట్ రిక్రూట్‌మెంట్ సొల్యూషన్ ప్రొవైడర్ 'క్రిజాక్' రూ.860 కోట్ల విలువైన ఐపిఒకు వసునతన్నట్లుప్రకటించింది. వచ్చేనెల రెండోతేదీ మార్కెట్లకు విడుదలయ్యే ఐపిఒ జులై 4వ తేదీను ఇష్యూ ముగు స్తుంది. అలాగే ఒకటవ తేదీ యాంకర్ ఇన్వెస్టర్లకోసం ఇష్యూ ప్రారంభిస్తారు. అయితే కంపెనీ తన ఇష్యూధరను మాత్రం వెల్లడించలేదు. ఐపిఒ పూర్తిగా ఆఫర్‌ఫర్‌సేల్‌గా ఉంటుంది. 860 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు పింకీ అగర్వాల్ మనిష్ అగర్వాల్‌లు లిష్టింగ్‌చేసారు. ఇదే మొదటిసారి తాజా ఇష్యూ అని వెల్లడించారు. ముందు రోజే వారు డిఆర్‌హెచ్‌పిని దాఖలు చేసారు. మొత్తం 723 కోట్ల విలువైన ఈక్విటీ వాటాలను పింకీ అగర్వాల్, 137 కోట్లు మనీష్ అగర్వాల్‌లు ఐపిఒకు తెస్తున్నారు. ఆఫర్ ఫర్‌సేల్ కావడంతో క్రిజాక్ ఈ ఐపిఒనుంచి భారీ మొత్తం ఆశించలేదు. గత ఏడాది నవంబరులోనే కంపెనీ 1000 కోట్ల నిధులు సమీకరించాలని ప్రతిపాదించింది. అయితే ఐపిఒ సైజును 860 కోట్లకు కుదించింది. ఆఫర్‌సైజ్ తగ్గించడానికి గల కారణాలు మానరతం వెల్లడికాలేదు. ముందు ఐపిఒ పత్రాలను గత ఏడాది మార్చి లో సెబీకి దాఖలుచేసింది. జులైలో సెబీ దాక్యుమెంట్లు తిప్పివేసింది. తర్వాత కంపెనీ మళ్లీ నవంబరు






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.